RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in




24.04.2024 బుధవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:19 | సంచిక:276

# కెసిఆర్ చేతిలో రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారు

**రూ.3900 కోట్ల లోటుతో రాష్ట్రాన్ని కెసిఆర్ తనకు అప్పగించారు**

**కెసిఆర్ చేసిన అప్పులకు నాలుగు నెలల్లో రూ.26 వేల కోట్లు మిత్తీ కట్టాం**

**మహిళల ఉచిత ప్రయాణానికి రూ.1300 కోట్లు ఆర్‌టిసి చెల్లించాము**

**కొడంగల్ సెగ్మెంట్ మద్దూరులో కార్యకర్తలతో రేవంత్ రెడ్డి**



మహబూబ్‌నగర్ ఏప్రిల్ 23 మారుమూల కొడంగల్‌కు కాంగ్రెస్ ముఖ్యమంత్రి పదవి ఇచ్చిందని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కొడంగల్ నుంచే సిఎం వరకు తన ప్రస్థానం ఇక్కడే ప్రారంభమైందని, ఎవరికైనా ఇచ్చే స్థాయికి కొడంగల్‌ను కాంగ్రెస్ చేర్చిందన్నారు. కొడంగల్ సెగ్మెంట్ మద్దూరులో కార్యకర్తలతో సిఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. పాలమూరు నుంచి బిఆర్‌ఎస్ అధినేత కెసిఆర్‌ను ఎంపిగా గెలిపిస్తే ఫాంహౌస్‌లో పడుకున్నాడని, కెసిఆర్‌లా ఫాంహౌస్‌లో పడుకోకుండా ప్రజల్లోకి తాను పోతున్నానని స్పష్టం చేశారు.చెపినా ఒక్క మాటలను కెసిఆర్ నిలబెట్టుకోలేదని, రూ.3900 కోట్ల లోటుతో రాష్ట్రాన్ని కెసిఆర్ తనకు అప్పగించారని, కెసిఆర్ చేసిన అప్పులకు నాలుగు నెలల్లో రూ.26 వేల కోట్లు మిత్తీ కట్టామని, మహిళల ఉచిత ప్రయాణానికి రూ.1300 కోట్లు ఆర్‌టిసి చెల్లించామని, తాగుబోతు కెసిఆర్ చేతిలో రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని రేవంత్ ధ్వజమెత్తారు. పంద్రాగస్టు లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని, తాను రుణమాఫీ చేస్తే కెసిఆర్, హరీష్ రావు బిఆర్‌ఎస్ పార్టీని రద్దు చేసుకుంటారా? అని సవాల్ విసిరారు. రైతులతో బ్యాంకు అధికారులు జాగ్రత్తగా ఉండాలని, రైతులను బ్యాంకర్లు ఇబ్బంది పెడితే తాము ఊరుకోమని హెచ్చరించారు. కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని బిఆర్‌ఎస్, బిజెపి వాళ్లు కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.మక్తల్ ఎత్తిపోతలకు ఆనాడు బిజెపి నేత డికె అరుణ అడ్డుకోవడంతో పాటు కృష్ణా జలాలు, రైల్వే లైన్ రాకుండా చేశారని విమర్శలు గుప్పించారు. మంత్రిగా ఉండి డికె అరుణ ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదని, శత్రువు చేతిలో కత్తివై పాలమూరు కంట్లో పొడుస్తున్నావని అరుణకు చురకలంటించారు. పాలమూరు అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు కుట్రలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేవుడు గుడిలో ఉండాలి, భక్తి గుండెల్లో ఉండాలి, గోడల మీద రాస్తే వీధుల్లోకి వస్తే అది భక్తి కాదని బిజెపి ఉద్దేశించి ఘాటు విమర్శలు చేశారు.

## కవితకు జ్యూడిషియల్ కస్టడీ పొడిగింపు




హైదరాబాద్, ఏప్రిల్ 23 ఢిల్లీ లిక్కర్ కేసులో ఎమ్మెల్సీ కవితకు మరోసారి షాక్ తగిలింది. ఆమె జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు మరో 14 రోజులు పొడిగించింది. మంగళవారంతో ఆమె కస్టడీ ముగియగా.. ఈడీ, సీబీఐ అధికారులు ఆమెను వర్చువల్ గా కోర్టు ముందు హాజరు పరిచారు. కస్టడీ పొడిగించాలని దర్యాప్తు సంస్థలు కోరడంతో న్యాయస్థానం అందుకు అంగీకరించింది. మే 7 వరకూ కవితకు కస్టడీ పొడిగిస్తూ న్యాయమూర్తి జస్టిస్ కావేరీ బవేజా తీర్పు వెలువరించారు. అటు, ఇదే కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు సైతం మే 7 వరకూ న్యాయస్థానం కస్టడీ పొడిగించింది. దీంతో అప్పటివరకూ వీరిద్దరూ తీహార్ జైలులోనే ఉండనున్నారు.కవిత బయటకు వస్తే సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని.. కేసు విచారణ పురోగతిపైనా ప్రభావం ఉంటుందని ఈడీ తరఫు న్యాయవాది జోయబ్ హుస్సేన్ వాదనలు వినిపించారు. ఆమె అరెస్ట్ చట్టబద్ధంగానే జరిగిందని కోర్టుకు వివరించారు. మరోవైపు, కవితకు కస్టడీ పొడిగింపు అవసరం లేదని, ఈడీ కొత్తగా ఏ అంశాలను జత చేయలేదని ఆమె తరఫు న్యాయవాది రాణా తెలిపారు. సాక్ష్యాలను తారుమారు చేస్తారని అరెస్ట్ చేసిన రోజు నుంచి ఆరోపిస్తున్నారని.. కొత్తగా ఏమీ చెప్పడం లేదని అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే, కేసు దర్యాప్తునకు సంబంధించి వివరాలను ఈడీ కోర్టుకు అందజేసింది. 60 రోజుల్లో కవిత అరెస్ట్ పై చార్జ్ షీట్ సమర్పిస్తామని కోర్టుకు తెలిపింది.లిక్కర్ స్కాం కేసులో కవితను మార్చి 15న ఈడీ అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైలులో కవిత ఉన్నారు. మళ్లీ ఏప్రిల్ 11న సీబీఐ కూడా అదే కేసులో ఆమెను అరెస్టు చేసింది. ప్రశ్నించిన అనంతరం కోర్టులో హాజరు పరచగా కస్టడీ విధించింది. ఈడీ, సీబీఐ కేసుల్లో కవిత ప్రస్తుతం జ్యుడీషియల్ రిమాండ్‌లో ఉన్నారు. మంగళవారంతో జ్యుడీషియల్ కస్టడీ ముగియగా ఆమెను వర్చువల్ గా కోర్టు ముందు హాజరుపరిచారు. ఇరువర్గాల వాదనలు విన్న న్యాయస్థానం దర్యాప్తు సంస్థల విజ్ఞప్తి మేరకు ఆమెకు కస్టడీ పొడిగిస్తూ తీర్పు ఇచ్చింది. మరోవైపు, ఈ కేసుకు సంబంధించి కవితను సీబీఐ ఏప్రిల్ 11న అరెస్ట్ చేసింది. దీనిపై ఆమె బెయిల్ పిటిషన్ దాఖలు చేయగా మే 2న తీర్పు వెల్లడి కానుంది.

## మంగళవారం నాడు బీ.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్



రాజేంద్రనగర్ ప్రజా బలం ప్రతినిధి 23 ఏప్రిల్ 2024: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు కే.టీ.ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొన్న బీ.ఆర్.ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ ర్యాలి రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుండి మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి, ఇతర శాసన సభ్యులు కాలే యాదయ్య, మాగంటి గోపినాథ్, అరికేపూడి గాంధీ, ఏం ఎల్ సి లు మాజీ శాసన సభ్యులు, బీ.ఆర్.ఎస్ పార్టీ ముఖ్య ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు తది తరులు పాల్గొనగా భారీ సంఖ్యలో కార్యకర్తలు వెంట రాగా రాజేంద్రనగర్ లోని ఎమ్మార్వో కార్యాలయంలో ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ వేయడం జరిగినది.

## నదుల అనుసంధానంతో తెలంగాణకు అన్యాయం

**గోదావరి జలాలు తరలిస్తే ఉత్తర తెలంగాణ పరిస్థితి ఏంటి**

**కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్**

హైదరాబాద్ ఏప్రిల్ 23 నదుల అనుసంధానానికి కేంద్రం కసరత్తు చేస్తోందని కరీంనగర్ బిఆర్ఎస్ అభ్యర్థి బోయిన్ పల్లి వినోద్ కుమార్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నదుల అనుసంధానంతో తెలంగాణకు అన్యాయం జరుగుతోందని, గోదావరి జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని, సమ్మక్క-సారక్క సీతారామ ప్రాజెక్టులకు అనుమతివ్వాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులకు అనుమతి తరువాతే అనుసంధానంపై ఆలోచన చేయాలని, తెలంగాణకు వచ్చే జలాలను కొల్లగొట్టేలా కేంద్రం, రాష్ట్రం చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. గోదావరి జలాలు తరలిస్తే ఉత్తర తెలంగాణ పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎవరూ పట్టించుకోరనే ఎంవొాయు ఇచ్చారని మండిపడ్డారు.

## కోటీశ్వర ఎంపీలు...

వార్తా 2 లో

## ఎందుకు బీజేపీకి ఓటేయ్యాలి కేటీఆర్



రంగారెడ్డి చేవెళ్ల లోక్ సభ పరిధిలోని రాజేంద్ర నగర్ లో జరిగిన రోడ్ షో లో భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గోని ప్రసంగించారు. కేటీఆర్ మాట్లాడుతూ మోడీకి, ఎన్డీఏ కూటమికి 400 కాదు..200 ల సీట్లు కూడా వచ్చేలా లేవు. కాంగ్రెస్ పార్టీ కూడా 100 నుంచి 150 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేదెవరైనా మన వద్దకు రావాలంటే బీఆర్ఎస్ కు మంచి సీట్లు రావాలె. బీఆర్ఎస్ కు 8 నుంచి 10 సీట్లు ఇస్తే మనం చెప్పినట్లే కేంద్రంలో ఉన్న ప్రభుత్వం వింటది. తల్లి పాలు తాగి రొమ్ము గుద్దిన రంజిత్ రెడ్డి, కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి బుద్ధి చెప్పాలని అన్నారు.పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పారిపోయే పిరికిపందలకు తప్పకుండా బుద్ధి చెప్పాలె. బలహీన వర్గాలను ఒక్కటి చేసిన బహుబలి కాసాని జ్ఞానేశ్వర్. బలహీనవర్గాలకు సీట్లు ఇస్తే గెలవరన్న అపవాదు ఉంది. అది తప్పని నిరూపించాలె. చె?వెళ్ల పార్లమెంట్ నియోజకవర్గంలో మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉన్నారు. అందరం కలిసి కాసాని అన్నను గెలిపించుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. అరచేతిలో వైకుంఠం చూపించిన కాంగ్రెస్ పార్టీని నిలదీయాలే. రైతుల దగ్గరకు వెళ్లి రూ. 2 లక్షల హామీ నెరవేరిందా అడగాలె. మీరంతా బహుబలి సినిమా చూశారా? అందులో రెండు పార్ట్ లు ఉన్నట్లే. రేవంత్ రెడ్డి మోసం పార్ట్-1 అయిపోతుంది. మోసం పార్ట్-2 సీక్వెల్ పెట్టుకున్నాడు రేవంత్ రెడ్డి. ఒకసారి మోసపోయింది చాలాదా? ఒక్కసారి మోసపోతే మోసం చేసిన వాడి తప్పు. రెండో సారి మోసం పోతే నమ్మిన వాళ్లది తప్పని అన్నారు.

కేసీఆర్ అభివృద్ధి చేసిన పదేళ్ల పాలన ఒకవైపు...100 రోజుల అబద్దాల పాలన ఒక వైపు. రైతుబంధు, కళ్యాణ లక్ష్మి, రైతుబీమా, కేసీఆర్ కిట్ ఇలా చెప్పుకుంటూ పోతే కేసీఆర్ ఎంతో మంచి చేసిండు. చేవెళ్లలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేసుకున్నాం. వికారాబాద్ ను జిల్లా చేసుకున్నాం. 111 జీవోను కూడా ఎత్తివేసింది కేసీఆర్ మాత్రమే అన్నది గుర్తు చేసుకోవాలె. బీజేపీ పదేళ్లలో ఏమీ చేశారో చెప్పి ఓటు అడుగుమంటే చెప్పేందుకు ఒక్కటి లేదు. మోడీ తెలంగాణకు ఒక్క కాలేజ్ పెట్టినవా, స్కూల్ ఇచ్చినవా, జాతీయ ప్రాజెక్ట్ ఇచ్చినవా? ఏమీ ఇచ్చినవ్. ??రాముడితోని మనకు పంచాయితీ లేదు. రాముడు అందరివాడు. మతం పేరుతో విద్వేషాలు నింపి ఎంపీ సీట్లు గెలవాలని భావిస్తున్న బీజేపీకి బుద్ధి చెప్పాలె. ఆడబిడ్డలు ఆలోచించాలె. మోడీ సిలిండర్ ధరను ఎంత పెంచిండో గుర్తు చేసుకోవాలె. క్రూడ్ ఆయిల్ ధర తగ్గినప్పటికీ పెట్రోల్, డిజీల్ ధరలు పెంచిన్రు. 70 రూపాయల పెట్రోల్ ను 110 చేసినందుకా? డిజీల్ రేట్లు పెంచినందుకా? సిలిండర్ రేట్లు పెంచినందుకా? పప్పు, ఉప్పులు ఫిరం చేసినందుకా? ధరలు పెంచినందుకా ఎందుకు బీజేపీకి ఓటు వేయాలి? బండి సంజయ్ మాత్రం మోడీ దేవుడు అంటాడు. ఆయన దేనికి దేవుడో చెప్పుమంటే చెప్పడు. రాజకీయాల కోసం మతాన్ని వాడుకునే బీజేపీకి కచ్చితంగా మన బుద్ధి చెప్పాలె. ఈ ప్రాంతానికి బీజేపీ ఏం చేసిందని కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఓటు అడుగుతాడు. కృష్ణానీళ్లలో వాటా తేల్చుమంటే పదేళ్లుగా దాన్ని తేల్చలేదు. పాలమూరుకు జాతీయ హోదా ఇవ్వమంటే ఇవ్వని పార్టీ అంటే బీజేపీయే.

# స్థానిక సమస్యల పరిష్కారమే పంచాయితీ రాజ్ లక్ష్యం

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది. భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు.

కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యా లు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీ ని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి. బల్వంతరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్ అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.

1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతి పదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీ క్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం…"నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి". మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు.

బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు… దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి.

ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి. కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

# మనోమాలిన్యాలను తొలగించే దీపాలు..

పుస్తకం ఓ మంచి నేస్తం. ఓ మంచి పుస్తకం చదవడంలో ఉన్న ఆనందం అనుభవించే వాళ్ళకే తెలుస్తోంది. పుస్తకం అమ్మలా లాలిస్తుంది, నాన్నలా ఆదరిస్తుంది. గురువులా హితబోధ చేస్తుంది. ఒంటరితనంలో స్నేహితుడిలా అక్కున చేర్చుకుంటుంది. బాధపడే వారిని ఓదారుస్తుంది. మనిషిలో మానసిక పరివర్తనను తీసుకువస్తుంది. అలసిన మనసులకు సేద తీర్చుతుంది. అందుకే పుస్తకం అనితరమైన ఆయుధంగా, నేస్తంగా సమస్తంగా అన్ని తరాలవారినీ అలరిస్తోంది. జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవడానికి దారి చూపెట్టే సాధనంగా దోహదపడుతుంది. మనోవికాసానికి, మార్గనిర్దేశానికి గురువులా ఉపయోగపడుతుంది. అందుకే జీవితంలో నిజమైన నేస్తం.. పుస్తకం. జీవన విధానంలో పుస్తకాలు వచ్చాక విప్లవాత్మక మార్పులు వచ్చాయంటే నమ్మాల్సిందే. ఆధునిక జీవన విధానం చుట్టుముడుతున్న ఈ రోజుల్లోనూ పుస్తక పఠనాన్ని ఇష్టపడేవారూ గణనీయంగానే ఉన్నారని యునెస్కో చెప్పింది. కాలం ఎంత మారినా పుస్తక ప్రియులకు కొదవ లేదు. సినిమాలు, టెలివిజన్, ఇంటర్నెట్, మొబైల్ లాంటి అనేక ఆధునిక సాంకేతికత సాధనాలు అందుబాటులోకి వచ్చిన పుస్తకం పఠనానికి ప్రత్యేకత ఉన్నది. పుస్తకాలు గొప్ప ఆలోచనలకు పదును పెట్టి అనేక ఆవిష్కరణలు చేయడానికి తోడ్పడతాయి. మనుషులలో అజ్ఞానం ఛాయలు తొలగిపోయి విజ్ఞానం వైపు నడిపించే నావ ఓ మంచి పుస్తకం. "పుస్తకాలు మనో మాలిన్యాలను తొలగించే దీపాలు"అని భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేర్కొన్నారు.

డిజిటల్ యుగంలో పుస్తకాలు చదివే అలవాటులో కూడా విప్లవాత్మకమైన మార్పు వచ్చిందని చెప్పవచ్చు. ఒకప్పుడు మనుషులు ప్రయాణాలు చేస్తున్నప్పుడు, విశ్రాంతి సమయంలో చేతిలో పుస్తకం ఉండేది, కానీ నేడు ప్రతి ఒక్కరి చేతిలో మొబైల్ ఉంటూ దాంట్లోనే చదివేస్తున్నారు. నేటి డిజిటల్ యుగంలో 71 శాతం ప్రజలు పుస్తకాలను డిజిటల్ సాధనాలపైనే, కేవలం 29 శాతం మాత్రమే ప్రత్యక్షంగా పుస్తకాలను చదువుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువగా పుస్తకాలు చదివేది మనదేశంలోనే. మనదేశంలో ఐదు ప్రముఖ పుస్తక మార్కెట్లు ఉన్నాయి. ఇక్కడ కొత్త పుస్తకాలే కాదు, పాత పుస్తకాలు మరెక్కడా దొరకని అరుదైన గ్రంథాలు లభిస్తాయి. దేశ రాజధాని ఢిల్లీలో రెండు పుస్తక మార్కెట్లు ఉన్నాయి. %నటతీ% దరియాగంజి, నైసాదక్ మార్కెట్లు, పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఉండే పుస్తక మార్కెట్, పూణెలోని అప్పా బల్వంత్ చౌక్‌లో ఉండే పుస్తక మార్కెట్‌లో ప్రపంచంలో విలువైన పుస్తకాలన్నీ లభ్యమవుతాయి. హైదరాబాద్‌లోని కోఠి కూడా విలువైన పుస్తకాలకు కేంద్రంగా ఉంది.

పుస్తకం మహాసముద్రంలాంటిది. అందుకే సంఘ సంస్కర్త కందుకూరు విరేశలింగం పంతులుగారు చిరిగిన చొక్క అయినా తొడుక్కోగానీ మంచి పుస్తకం కనుక్కో అని అన్నారు. కాని నేడు సాంకేతిక విజ్ఞానం కొత్త పుంతలు తొక్కుతున్న కొద్ది ఇంటర్నెట్, వాట్సాప్ సంభాషణలతో పసి పిల్లాడి నుంచి పెద్దల వరకు విలువైన కాలాన్ని వృధా చేస్తున్నారే గానీ ఎవ్వరూ కూడా మంచి పుస్తకం చదవటానికి మక్కువ చూపటం లేదు. చిన్నప్పటి నుంచి పిల్లల్లో కథలు పుస్తకాలు చదివే అలవాటు చేస్తే అదే అలవాటుగా మారి యువతరం అన్ని విషయాల్లో పోటీపడినట్లే పుస్తకాలు చదవటంలో పోటీపడతారు. మనిషి మేధస్సును విజ్ఞానాన్ని పెంచడానికి పుస్తకాలు ఎంతో దోహద పడతాయానడంలో సందేహం లేదు. ఒకసారి విజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ తుదివరకు జీవితాన్ని నడిపిస్తుంది. పుస్తకాలు చదవడం అంటే మానవత్వాన్ని పంచుకోవడం. ఇతరుల జీవితాల్లోకి అడుగుపెట్టడానికి, వారి కళ్లతో ప్రపంచాన్ని చూడటానికి, వారితో సహానుభూతి చెందడానికి పుస్తక పఠనం వీలు కల్పిస్తుంది. మహోన్నత విజ్ఞానం అందించే పుస్తక జ్ఞానాన్ని ప్రతి ఒక్కరు అందిపుచ్చుకొని అజ్ఞానపు పొరలను తొలిగించు కోవాలి. అప్పుడే మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించుకోవడనికి అవకాశం ఉంటుంది. కావునా పుస్తకాలను చదవడం అలవాటుగా మార్చుకొని వాటి శక్తిని తెలుసుకోండి.

# మోడీ ఉన్మాదపూరిత వ్యాఖ్యలు

ఏ ఎన్నికల్లో గెలవాలన్నా బిజెపి ఎంచుకునే అస్త్రం మతోన్మాదాన్ని రాజేసే విద్వేష కుట్రలని ఇప్పటికే పలుమార్లు రుజువైంది. ఈ లోక్‌సభ ఎన్నికల్లోనూ అదే దారిని రహదారిలా చేసుకున్నారని తాజాగా రాజస్థాన్‌లో ఎన్నికల ప్రచార ర్యాలీలలో ప్రధాని నరేంద్ర మోడీ లంకించుకున్న వివాదాస్పద వ్యాఖ్యలే నిదర్శనం. ఆదివారం రాజస్థాన్‌లో పలు బహిరంగసభల్లో ప్రసంగించిన మోడీ, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకొస్తే ప్రజలు కష్టపడి సంపాదించుకున్న స్థిర, చరాస్తులను ముస్లింలకు పంచుతారని విద్వేషపూరితంగా మాట్లాడారు. అంతేనా, వ్యక్తులు సంపాదించుకున్న బంగారం, వెండి, భూములు, నగదు, మొత్తం సంపదను ఎక్కువ మంది పిల్లలు కలిగిన వారికి, చొరబాటుదారులపరం చేస్తారని, అందుకు మీరు సమ్మతిస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీది అర్బన్ నక్సల్ మనస్తత్వమని, మహిళలు పవిత్రంగా భావించే మంగళసూత్రాలను సైతం లాక్కొని పంపిణీ చేస్తారని ఉన్మాదపూరిత వ్యాఖ్యలు చేశారు. మోడీ వేసిన వీరంగం వెనుక పరమార్థం అంతుబట్టకపోవడానికి పెద్దగా పరిశోధించడానికేమీ లేదు. కేంద్రంలో పదేళ్ల పాలన వెలగబెట్టిన బిజెపి ప్రభుత్వానికి, ప్రజలకు ఏం మేలు చేసిందో చెప్పుకోడానికి ఏమీ లేదు. అందుకే ఇటువంటి కుట్రలు, పన్నాగాలు. పెద్దనోట్ల రద్దు, జిఎస్‌టి, నిరుద్యోగం, పెట్రోలు, డీజిల్ ఛార్జీల పెంపు, నిత్యావసరాల ధరల పెరుగుదల, కార్పొరేట్ల దోపిడీకి అనుకూల విధానాలు, రైతు వ్యతిరేక చర్యలు… చెప్పుకుంటూ పోతే మోడీ ప్రభుత్వ వైఫల్యాల చిట్టా కొండవీటి చాంతాడంత ఉంటుంది. వీటికి తోడు మతపరంగా ప్రజలను నిట్టనిలువునా చీల్చే మెజార్టీ మతోన్మాదం, రాజ్యాంగం ధ్వంసం, ప్రజాస్వామ్య హక్కుల హననం, నిరంకుశత్వం ఉండనే ఉన్నాయి. మోడీ ప్రభుత్వ దుర్మార్గాలు ఎన్నికల్లో బిజెపి, ఎన్‌డిఎ పార్టీల కంటిపై కునుకు పట్టనీయట్లేదు. ప్రజా వ్యతిరేకత నుంచి బయట పడటానికి, జనం దృష్టిని వాస్తవాల నుంచి వేరేవైపు మళ్లించడానికి బిజెపి అమ్ముల పొదిలో ఎప్పుడూ హిందూమతోన్మాదం ఆయుధం సిద్ధంగా ఉంటుంది. అదే రాజస్థాన్‌లో ప్రధాని నోట జాలువారిన విద్రోహ వ్యాఖ్యానాల పూర్వరంగం. దేశం వికసిత భారత్ వైపు దూసుకెళుతోంది, ఎన్నికల్లో 400 సీట్లు సాధించి మూడోసారి హ్యాట్రిక్ కొడతామని ఊరేగుతున్న నరేంద్ర మోడీ, హోం మంత్రి అమిత్‌షా, బిజెపి నేతలు ఒక్కసారిగా అభివృద్ధి గురించి వదిలేసి హిందూ, ముస్లింల మధ్య ఉద్రిక్తతలు పెంచే మాటలెందుకు మాట్లాడుతున్నట్టు?

దేశంలో శుక్రవారం 102 స్థానాల్లో తొలిదశ ఎన్నికలు ముగిశాయి. పోలింగ్ జరిగిన ఆయా ప్రదేశాల్లో బిజెపి పట్ల ఓటర్లు చూపించిన తీవ్ర స్థాయి విముఖత బిజెపి నేతలకు అర్థమైంది. మిగిలిన ఆరు దశల్లో జరగనున్న ఎన్నికల్లో అటువంటి పరిస్థితులే ఎదురయ్యేలా ఉందని బెంబేలెత్తిన బిజెపి గణాలు ప్రజలను తప్పుదారి పట్టించి, మత ఉద్రేకాలు పెంచి, ఒక మతం వారి ఓట్లను తమ వైపు సమీకరింపజేసుకొని, రాజకీయంగా లబ్ధి పొందేందుకు మోడీ, అమిత్‌షా, నడ్డా, యోగి, వంటి వారు హిందూ మతోన్మాద జెండాను భుజానికెత్తుకున్నారని జరుగుతున్న పరిణామాలను చూస్తే తెలుస్తుంది. గతంలోనూ అయోధ్య, కార్గిల్, 370 ఆర్టికల్, పుల్వామా వంటి వాటిని ప్రయోగించారు. ఇప్పుడూ రామాలయ నిర్మాణం, యుసిసి, సిఎఎ, హిందీ, సంస్కృత భాషల బలవంతపు చొప్పింపు, పాలనలో, విద్యలో, చివరికి దూరదర్శన్ చిహ్నాలకు కాషాయరంగు, గోవుల పరిరక్షణ పేరిట దళితులు, ముస్లింలపై పాశవిక దాడులు, గణేష్ ఉత్సవాలు, శ్రీరామనవమి, హనుమత్ జయంతి శోభాయాత్రలు, ఇవన్నీ బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు ఓట్లు తెచ్చిపెట్టే సాధనాలు. మోడీ స్వయంగా రంగంలోకి దిగి చేస్తున్నదిదే. ఏ ఒక్కరినీ రెచ్చగొట్టే ప్రసంగాలు, వ్యాఖ్యలు చేయడం నేరమని సర్వోన్నత న్యాయస్థానం పలుమార్లు గడ్డి పెట్టింది. శిక్షలూ వేసింది. ఎన్నికలవేళ అటువంటివి కూడదని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి చెబుతోంది. బహిరంగసభల్లో మతాలను రెచ్చగొట్టే విధంగా విద్వేష ప్రసంగాలు చేస్తున్న ప్రధాని మోడీపై సుప్రీం కోర్టు సూమోటోగా పరిగణించి కోర్టు ధిక్కారం కింద కఠిన చర్యలు చేపట్టాలి. ఇ.సి. సైతం చర్యలు తీసుకోవాలి. అప్పుడే న్యాయం, చట్టం, వ్యవస్థలు స్వేచ్ఛగా తమ పని తాము చేసుకుపోతాయన్న విశ్వాసం కలిగిస్తాయి. ఎంతటి వారైనా కోర్టులు, చట్టం, వ్యవస్థల ముందు సమానమేనన్న రాజ్యాంగం నిర్దేశం ఆచరణలో నిలబడుతుంది.

# టీడీపీకి రెబల్స్ షాక్...

విజయవాడ, ఏప్రిల్ 23 ఏపీలో సార్వత్రిక ఎన్నికల వేళ టీడీపీకి వరుసగా షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. టీడీపీ తరపున టికెట్ ఆశించి భంగపడ్డ నేతలు రెబల్ అభ్యర్థులుగా బరిలోకి దిగేందుకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలో శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర నియోజకవర్గంలో భారీ జనసందోహం మధ్య టీడీపీ రెబల్ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు డాక్టర్ సునీల్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. మడకశిర పట్టణంలో భారీ సంఖ్యలో ప్రజలతో ర్యాలీ నిర్వహించారు. తొలి విడత జాబితాలో మడకశిర నియోజకవర్గం టీడీపీ అభ్యర్థిగా సునీల్ కుమార్ పేరును అధిష్టానం ప్రకటించింది. సునీల్ కుమార్ ను తప్పించి ఎంస్ రాజుకు టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు టికెట్ కేటాయించారు. బీఫారంసైతం ఇచ్చారు. ఎంఎస్ రాజును అభ్యర్థిగా ప్రకటించడంతో సునీల్ కుమార్ అనుచరులు ఆందోళనకు దిగారు. టీడీపీ జెండాలను కాళ్లకింద వేసి తొక్కుతూ చెప్పులతో కొడుతూ నిరసన తెలిపారు. నమ్మించి మోసం చేసిన మోసకారులు చంద్రబాబు, లోకేశ్ అంటూ నినాదాలు చేశారు. చంద్రబాబు, లోకేశ్ ఫ్లెక్సీలను తగలబెట్టారు. ఎంఎస్ రాజు గో బ్యాక్.. గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. నాన్ లోకల్ ఎంఎస్ రాజు వద్దు.. లోకల్ సునీల్ ముద్దు అంటూ నినాదాలతో మడకశిర పట్టణం హోరెత్తింది. టీడీపీ రెబల్ అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ నామినేషన్ కు భారీగా టీడీపీ అసమ్మతి శ్రేణులు, ప్రజలు హాజరయ్యారు. ఏలూరు జిల్లాలోనూ టీడీపీని రెబల్ అభ్యర్థుల బెడద వేదిస్తోంది. పోలవరం అసెంబ్లీ నియోజకవర్గంలో కూటమికి రెబల్ అభ్యర్థిగా టీడీపీ నేత మొడియం సూర్య చంద్రరావు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమానికి భారీ సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు

## పరిపూర్ణనందకు షాక్

అనంతపురం, ఏప్రిల్ 23 ఏపీలో టీడీపీ కూటమికి మరో షాక్. హిందూపురం పార్లమెంటు సీటును ఆశించిన పరిపూర్ణానంద స్వామి గట్టి పట్టుదలతో ఉన్నారు. హిందూపురం పార్లమెంట్ స్థానంతో పాటు అసెంబ్లీ సీటులో ఏదో ఒకటి ఇవ్వాలని ఆయన గట్టిగానే డిమాండ్ చేస్తున్నారు. వాస్తవానికి హిందూపురం ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయడానికి స్వామి పరిపూర్ణానంద గ్రౌండ్ వర్క్ చేసుకున్నారు. పొత్తులో భాగంగా టిక్కెట్ దక్కుతుందని.. ఎంపీ అవుతానని గట్టి నమ్మకంతో ఉండేవారు. కానీ ఆ సీటు టిడిపికి దక్కింది. ఆ పార్టీ బి కే పార్థసారధిని అభ్యర్థిగా ప్రకటించింది. ఈ తరుణంలో హిందూపురం లోక్సభ స్థానంతో పాటు అసెంబ్లీకి ఇండిపెండెంట్ గా పోటీ చేసేందుకు స్వామి పరిపూర్ణానంద రెడీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్డీఏ అభ్యర్థుల మార్పు నేపథ్యంలో.. స్వామి పరిపూర్ణానంద చంద్రబాబును కలిశారు. దీంతో స్వామి టిడిపిలో చేరతారని గట్టిగానే ప్రచారం సాగింది. చాలా నియోజకవర్గాల్లో టిడిపి నేతలే బిజెపిలోకి వెళ్లి టిక్కెట్లు దక్కించుకుంటున్న నేపథ్యంలో? బిజెపిలో ఉన్న స్వామి పరిపూర్ణానంద టిడిపిలోకి వచ్చి హిందూపురం లోక్సభ సీటును తీసుకుంటారని ప్రచారం జరిగింది. అయితే చంద్రబాబును కలిసి వెళ్లిపోయిన తర్వాత ఒక ఆసక్తికర పరిణామం వెలుగు చూసింది. గత 70 సంవత్సరాలుగా హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి చెందలేదని.. కనీసం మంచినీరు కూడా లేకుండా పోయిందని.. దానిని దక్కించుకోవాలంటే కేంద్ర ప్రభుత్వ సాయం అవసరం అని.. అందుకే బిజెపి ఎంపీ సీటును తనకు ఇప్పించాలని చంద్రబాబును స్వామి పరిపూర్ణానంద కోరినట్లు సమాచారం. తనకు ఎంపీ సీటు దక్కకుంటే మాత్రం ఈ ప్రాంత అభివృద్ధి కోసం తాను ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అయితే హిందూపురం పార్లమెంట్ స్థానాన్ని బిజెపికి పొత్తులో భాగంగా కేటాయించారు. కానీ ఈ నియోజకవర్గ పరిధిలో ముస్లింల ఓటు బ్యాంక్ అధికం. పరిపూర్ణానంద స్వామి హిందూ భావజాలం ఉండడంతో ఇబ్బందులు వస్తాయని ఈ సీటును టిడిపికి ఇచ్చారు. ఇప్పుడు అదే పరిపూర్ణానంద స్వామి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తానని చెబుతుండడం.. నేరుగా చంద్రబాబుకు కుండ బద్దలు కొట్టినట్లు చెప్పడం షాకింగ్ పరిణామమే.

# కంచుకోటలో మళ్లీ పాగా వేసేనా

తిరుపతి, ఏప్రిల్ 23 ముక్కంటి సాక్షిగా శ్రీకాళహస్తి రాజకీయం కాక రేపుతోంది. నువ్వెంత అంటే నువ్వెంత అన్నట్లు అధికార, విపక్ష పార్టీల అభ్యర్థులు సవాళ్లు, ప్రతిసవాళ్లతో పొలిటికల్ వార్ దుమ్మురేపుతోంది. ఎమ్మెల్యేగా ఐదేళ్ల అనుభవంతో ఒకరు.. ఐదు పర్యాయాలు నియోజకవర్గాన్ని ఏలిన కుటుంబం నుంచి మరొకొరు ఈ ఎన్నికల్లో తలపడుతున్నారు. పవిత్ర స్వర్ణముఖి నది తీరాన వెలసిన ముక్కంటి క్షేత్రం శ్రీకాళహస్తి. దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీకాళహస్తిపై పట్టు కోసం పార్టీలు కుస్తీలు పడుతుంటాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట, తొట్టంబేడు మండలాలు ఉన్నాయి. ఇక్కడ రెడ్లదే రాజ్యం. బీసీ కేటగిరీలోకి వచ్చే పల్లె రెడ్లు అధికంగా ఉంటారు. సముద్ర తీర ప్రాంతానికి దగ్గరగా ఉండే శ్రీకాళహస్తి ప్రాంతంలో పంట పొలాలు పచ్చదనంతో కళకళలాడుతుంటాయి. వ్యవసాయం ఈ ప్రాంత ప్రజల ప్రధాన వృత్తి. అందుకే ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఉన్న మిగిలిన నియోజకవర్గాలకన్నా శ్రీకాళహస్తికి ప్రత్యేక గుర్తింపు ఉంది. శ్రీకాళహస్తి నియోజకవర్గం ఒకప్పుడు తెలుగుదేశం పార్టీ కంచుకోట. గత పది ఎన్నికల్లో ఆరుసార్లు టీడీపీయే విజయం సాధించింది. రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ, ఓ సారి స్వతంత్ర అభ్యర్థి ఇక్కడి నుంచి గెలిచారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీ నేత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి తొలిసారి విజయం దక్కించుకున్నారు. ఇక టీడీపీ తరఫున బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నుంచి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించారు. పలుమార్లు మంత్రిగానూ పనిచేసి జిల్లాలో తిరుగులేని నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. 2014 ఎన్నికల్లో ఐదోసారి ఎమ్మెల్యేగా గెలిచిన గోపాలకృష్ణారెడ్డి కొంతకాలం మంత్రిగానూ పనిచేశారు. ఆ తర్వాత అనారోగ్యం కారణంగా ఆయన మరణించడంతో గోపాలకృష్ణారెడ్డి తనయుడు బొజ్జల సుధీర్ రెడ్డి టీడీపీ ఇన్‌చార్జి బాధ్యతలు దక్కించుకున్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి చేతిలో ఓడిన సుధీర్ రెడ్డి ఈ ఎన్నికల్లో మరోసారి తలపడుతున్నారు. గత ఎన్నికల్లో తొలిసారి గెలిచినా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలో బాగా పట్టు పెంచుకున్నారు. కోవిడ్ సమయంలో ఆయన చేసిన సేవలతో ప్రజల్లో ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. కరోనా సమయం నుంచి శ్రీకాళహస్తి వాసులను కంటికి రెప్పలా కాపాడానని, ఆ అభిమానంతోనే మరోసారి ప్రజలు తనను గెలిపిస్తారని మధుసూదన్ రెడ్డిలో ధీమా కనిపిస్తోంది. టీడీపీ అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి ఎమ్మెల్యేకు స్ట్రాంగ్ కౌంటర్ ఇస్తున్నారు. కరోనా సమయంలో ఇతని చేష్టల వల్లే చాలామంది మరణించారని ఆరోపిస్తున్నారు సుధీర్‌రెడ్డి. ఈ ఐదేళ్లు నియోజకవర్గాన్ని దోపిడీ చేశారని, ఇష్టారాజ్యంగా ప్రభుత్వ భూములు విక్రయించారని, అనేక పరిశ్రమలను బెదిరించి సొమ్ము చేసుకున్నారని ఆరోపణలు గుప్పిస్తున్నారు సుధీర్ రెడ్డి. మొత్తానికి శ్రీకాళహస్తిలో ఇద్దరు అభ్యర్థుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. ఇద్దరు నేతల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలతో శ్రీకాళహస్తి రాజకీయం హీట్‌పుట్టిస్తోంది. మొత్తం మీద ముక్కంటి ఇలాకాలో ఎన్నికల పోరు ఆసక్తికరంగా మారింది. ఇక్కడ విజేత ఎవరన్నది ఆ శివునికే ఎరుక.

# రోడ్డు ప్రమాదం లో మహిళ, చిన్నారి మృతి

ఒంగోలు బాపట్ల జిల్లా 216 జాతీయ రహదారిపై వేటపాలెం సమీపంలో ఘోర రోడ్డుప్రమాదం చోటుచేసుకుంది. యాక్టివా బైక్ ని లారీ ఢీ కొన్న ఘటనలో ఓ చిన్నారితో సహా మహిళ మృత్యువాత పడ్డారు. చిన్నగంజాం నుండి బాపట్ల వెళ్ళుతుండగా వేటపాలెం వద్ద వేగంగా వస్తున్న లారీ ఢీకొని చిన్నగంజాం మండలం కొత్తపాలెం కు చెందిన ముక్కు పచ్చలారని ఏడాది చిన్నారి అన్విత సుబ్బారావమ్మ(45) అక్కడికక్కడే మృతిచెందారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కోటు వద్దు .. ఖద్దరు ముద్దు

విజయవాడ, ఏప్రిల్ 23ఇటీవలి వరకు సెక్రటేరియట్‌లో ఫైళ్లతో కుస్తీ పడుతుండేవారు. కోటు, సూటు, బూటు.. వ్యవహారం అంతా అఫీషియల్ గా కనిపించేది. కానీ ఇప్పుడు వీధుల్లో తిరుగుతూ.. ప్రజలతో కలిసిపోయి తమకు ఓటు వేసి గెలిపించాలంటూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఇలా ఒకరో, ఇద్దరో అనుకుంటే తప్పులో కాలేసినట్లే.. కొందరు ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం ఉంది. మరి కొందరికీ పదవులు చేపట్టిన అనుభవం ఉంది. చాలా మంది ఫస్ట్ టైం బరిలో నిలుస్తున్నారు. వారందరిపై ఓ లుక్ వేద్దామా..ప్రస్తుత ఏపీ ఎన్నికల సమరంలో ఎక్కువగా ఆకర్షిస్తున్న ఐఏఎస్ లు ఇద్దరు. వారు ఏఎండీ ఇంతియాజ్, జీఎస్ఆర్‌కేఆర్ విజయ్ కుమార్. ఇద్దరూ సీనియర్ ఐఏఎస్ అధికారులే. ఇద్దరూ ప్రస్తుత ఎన్నికలలో పోటీకి సిద్ధమయ్యారు. వీరిలో ఇంతియాజ్ ఇటీవలే వాలంటరీ రిటైర్మెంట్ తీసుకుని పాలక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. కర్నూలు అసెంబ్లీ స్థానానికి ఆయన్ను అభ్యర్థిగా ప్రకటించారు. మరో ఐఏఎస్ అధికారి విజయ్ కుమార్ రిటైర్మెంట్ తరువాత కూడా కీలక పదవిలో కొనసాగినప్పటికీ గత ఏడాది జులైలో ఆ పదవికి రాజీనామా చేసి ఎన్నికల రాజకీయాలలోకి అడుగుపెట్టారు. వీరే కాకుండా ఏపీ ఎన్నికల్లో అసెంబ్లీ, లోక్ సభ స్థానాలకు పలువురు మాజీ ఉన్నతాధికారులు పోటీపడుతున్నారు.ప్రధానంగా మాజీ అధికారులు శాసన వ్యవస్థపై గురి పెడుతున్నారు. కర్నూలు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఇంతియాజ్ ఏపీ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ అదనపు కమిషనర్ గా పనిచేస్తూ వాలంటరీ రిటైర్ మెంట్ తీసుకున్నారు. వెంటనే రాజకీయరంగంలోకి అడుగిడారు. మైనారిటీ సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీగా, సెర్ప్ సీఈఓగా, కృష్ణా జిల్లా కలెక్టరుగా... ఇలా ఏపీ ప్రభుత్వంలో అనేక ఇతర హోదాలలోనూ పనిచేశారు. ఇంతియాజ్ గ్రూప్ -1 ద్వారా కమర్షియల్ టాక్స్ అధికారిగా పనిచేస్తూ 2009లో ఐఏఎస్ హోదా పొందారు. ఆయన ప్రత్యక్ష రాజకీయాలలోకి రావడానికి ముందు తమ కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండేవారు. కర్నూలు జిల్లాలో రెండు రూపాయల డాక్టరుగా పాపులర్ అయిన కేఎం ఇస్మాయిల్‌కు ఇంతియాజ్ అల్లుడు. కర్నూలు సిటింగ్ ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్‌కు ఈసారి టికెట్ ఇవ్వకుండా కొత్తగా వైసీపీలో చేరిన ఇంతియాజ్‌కు జగన్మోహన్ రెడ్డి టికెట్ కేటాయించారు.ఐఏఎస్ అధికారి జీఎస్ఆర్‌కేఆర్ విజయ్ కుమార్ 2023 జులై 22న ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ సీఈఓ పదవికి రాజీనామా చేశారు. అంతకుముందే రిటైరైన ఆయన్ను జగన్ ప్రభుత్వం ఏపీ స్టేట్ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ సీఈవోగా నియమించింది. దళిత వర్గానికి చెందిన విజయ్ కుమార్‌కు ప్రకాశం సహా వివిధ జిల్లాలలో కలెక్టర్‌గా, అనంతపురం జిల్లాలో సబ్ కలెక్టరుగా పనిచేసిన అనుభవం ఉంది. అనంతపురం జిల్లాలో ఆయన సబ్ కలెక్టర్‌గా ఉన్నప్పుడు ఓ ఎన్నికలలో పరిటాల రవి ఎన్నికల అక్రమాలకు పాల్పడితే సమర్థంగా అడ్డుకున్నానని విజయ్ కుమార్ గతంలో చెప్పారు. దీంతో పరిటాల రవిని ఎదిరించిన అధికారిగా ఆయనకు గుర్తింపు వచ్చింది. విజయ్ కుమార్ గత ఏడాది తన పదవికి రాజీనామా చేసిన తరువాత తిరుపతి జిల్లా తడ నుంచి కాకినాడ జిల్లా తుని వరకు 142 రోజుల పాటు పాదయాత్ర చేశారు. యాత్ర సమయంలో ప్రజల సమస్యలు తెలుసుకున్నానని, ప్రజలకు సేవ చేయడానికి సిద్ధమయ్యానంటూ ఆయన లిబరేషన్ కాంగ్రెస్ పేరుతో రాజకీయ పార్టీని స్థాపించారు. ఆ పార్టీ తరఫున తిరుపతి(ఎస్సీ) లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఏప్రిల్ 18న ఈయన నామినేషన్ కూడా వేశారు. జగన్ ప్రభుత్వంలో కీలక శాఖలలో పనిచేసిన విజయ్ కుమార్‌ను వలంటీర్ వ్యవస్థ రూపకల్పనలోనూ కీలక వ్యక్తిగా చెప్తారు.జేడీ లక్ష్మీనారాయణగా పాపులర్ అయిన సీబీఐ మాజీ జేడీ వీవీ లక్ష్మీనారాయణ కూడా ప్రస్తుత ఎన్నికల బరిలో ఉన్నారు. 2019 ఎన్నికలలో జనసేన నుంచి విశాఖపట్నం లోక్‌సభ స్థానానికి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. అనంతరం జనసేనకు రాజీనామా చేసి 2023 చివర్లో జై భారత్ నేషనల్ పార్టీ పేరిట కొత్త రాజకీయ పార్టీని స్థాపించారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ నినాదంతో ఆయన ఈ ఎన్నికల బరిలో నిలుస్తున్నారు. జేడీ లక్ష్మీనారాయణ ఈసారి విశాఖ నార్త్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గాన్ని ఒక అభివృద్ధి కేంద్రంగా మారుస్తామంటూ ఇప్పటికే ఒక మేనిఫెస్టోను కూడా ఆయన ప్రకటించారు. 1990 బ్యాచ్ మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి అయిన లక్ష్మీనారాయణ సీబీఐలో పనిచేస్తున్న సమయంలో అనేక కీలక కేసుల విచారణలో పాలుపంచుకున్నారు. జగన్ అక్రమాస్తుల కేసు, ఓబుళాపురం మైనింగ్ కేసు, సత్యం కంప్యూటర్స్ కుంభకోణం, ఎమ్మార్ ప్రాపర్టీస్ వంటి కీలక కేసుల విచారణతో ఆయన గుర్తింపు తెచ్చుకున్నారు.

కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ విభాగాల నేషనల్ కోఆర్డినేటర్ కొప్పుల రాజు కాంగ్రెస్ పార్టీ నుంచి నెల్లూరు లోక్‌సభ నియోజకవర్గంలో పోటీ చేస్తున్నారు. 1981 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్ ఐఏఎస్ అధికారి అయిన కొప్పుల రాజు 2013లో నేషనల్ అడ్వయిజరీ కౌన్సిల్ చైర్మన్‌గా ఉంటూ తన స్వచ్ఛంద ఉద్యోగ విరమణ తీసుకున్నారు. అప్పటి నుంచి రాహుల్ గాంధీ టీంలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. కాంగ్రెస్ వర్కింగ్ కమిటీలో శాశ్వత ఆహ్వానితుడిగానూ ఉన్న కొప్పుల రాజు ప్రత్యక్ష ఎన్నికలలో పోటీ చేయడం ఇదే తొలిసారి. ఏప్రిల్ 18న ఆయన తన నామినేషన్ దాఖలు చేశారు. నెల్లూరు లోక్‌సభ సీటుకు వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, తెలుగుదేశం నుంచి వైసీపీ మాజీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పోటీ చేస్తున్నారు. ఇప్పటికే హైప్రొఫైల్ నియోజకవర్గంగా మారిన నెల్లూరులో కొప్పుల రాజు ఎంతవరకు ప్రభావం చూపుతారనేది చూడాలి.ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం తిరుపతిలో బీజేపీ నుంచి పోటీ చేస్తున్న వెలగపల్లి వరప్రసాద రావు కూడా మాజీ ఐఏఎస్ అధికారే. వరప్రసాదరావు 1983 బ్యాచ్ తమిళనాడు క్యాడర్ ఐఏఎస్ అధికారి. ఆ రాష్ట్రంలో ఆయన కీలక పదవులు నిర్వహించారు. 2009లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకుని ప్రజారాజ్యం పార్టీలో చేరి తిరుపతి నుంచి పోటీ చేశారు. కానీ ఆ ఎన్నికలలో ఆయన ఓటమి పాలయ్యారు. అనంతరం 2014లో వైఎస్ఆర్ కాంగ్రెస్ నుంచి తిరుపతి ఎంపీగా గెలిచిన ఆయన 2019లో ఎస్సీ రిజర్వుడు గూడూరు అసెంబ్లీ స్థానంలో వైసీపీ నుంచి గెలుపొందారు. ఈ ఎన్నికలలో ఆయనకు వైసీపీ టికెట్ రాకపోవడంతో కొద్ది రోజుల కిందటే బీజేపీలో చేరి తిరుపతి టికెట్ సాధించుకున్నారు. కృష్ణా జిల్లాకు చెందిన వరప్రసాదరావు రాజకీయంగా సొంత జిల్లాలో కాకుండా రాయలసీమ లో కెరీర్ వెతుక్కున్నారు.బాపట్ల లోక్ సభ స్థానంలో బీజేపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న టి.కృష్ణప్రసాద్ 1983 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తెలంగాణలో డీజీ హోదాలో ఆయన రిటైరయ్యారు. అనంతరం బీజేపీ నుంచి వరంగల్ టికెట్ కోసం ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు బీజేపీ, టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థిగా ఏపీలోని బాపట్ల నుంచి అవకాశం దక్కించుకున్నారు. కృష్ణ ప్రసాద్ గతంలో విజయవాడ పోలీస్ కమిషనర్‌గా, వరంగల్, విశాఖ రేంజ్‌లలో డీఐజీగా పనిచేశారు. నెల్లూరు, విశాఖపట్నం, మెదక్, గుంటూరు జిల్లాలలో ఎస్పీగానూ పనిచేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లాకు ఎస్పీగా పనిచేసిన అనుభవం ఉండడం ఇప్పుడు టికెట్ తెచ్చుకోవడంలో కలిసొచ్చింది. శింగనమల నియోజకవర్గంలో గతంలో గెలిచిన తల్లీకూతుళ్లు శమంతకమణి, యామినీబాలలు కృష్ణప్రసాద్‌కు సమీప బంధువులు. బాపట్లలో వైసీపీ నుంచి సిటింగ్ ఎంపీ నందిగం సురేశ్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం ఇక్కడ పోటీ చేస్తున్నారు. జేడీ శీలం కూడా ఒకప్పుడు ఐఏఎస్ అధికారే. ఆయన కర్ణాటక క్యాడర్‌లో ఐఏఎస్ అధికారిగా పనిచేస్తూ రాజకీయాలలోకి వచ్చారు. ఎస్ఎం కృష్ణ కర్ణాటక ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఆయనకు రాజకీయ కార్యదర్శిగా పనిచేసిన జేడీ శీలం తన ఉద్యోగానికి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఆయన్ను 2004లో రాజ్యసభకు పంపించింది. అప్పటి యూపీయే ప్రభుత్వంలో ఆయన ఆర్థిక శాఖ సహాయ మంత్రిగా పనిచేశారు.2019 ఎన్నికలలో జనసేన పార్టీ గెలిచిన ఏకైక స్థానం రాజోలు. ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానమైన రాజోలు నుంచి గెలిచిన రాపాక వరప్రసాద్ అనంతరం వైసీపీలో చేరిపోయారు. ప్రస్తుత ఎన్నికలలో జనసేన పార్టీ ఈ సీట్లో దేవ వరప్రసాద్‌కు టికెట్ కేటాయించింది. వరప్రసాద్‌ది రాజోలు నియోజకవర్గంలోని దిండి గ్రామం. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన ఆయన సివిల్ సప్లయ్స్ సెక్రటరీగా, కమిషనర్‌గా, లేబర్ కమిషనర్‌గా పనిచేశారు. మాజీ ఐఆర్ఎస్ అధికారులూ ఏపీ ఎన్నికలలో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఐఆర్ఎస్ అధికారి ఆదిమూలపు సురేష్ కొండెపి నుంచి వైసీపీ తరపున మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ లోక్‌సభ స్థానం చిత్తూరులో టీడీపీ ఐఆర్ఎస్ మాజీ అధికారి దగ్గుమళ్ల ప్రసాదరావును పోటీ చేయిస్తోంది. మరో విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి మెట్ట రామారావు విశాఖ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. ఆయన తాను స్థాపించిన ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ నుంచి పోటీలో ఉన్నారు. 2019లో శ్రీకాకుళం లోక్‌సభ నియోజకవర్గంలో జనసేన తరఫున పోటీ చేసిన రామారావు అనంతరం ఉత్తరాంధ్ర ప్రజాపార్టీ పేరిట రాజకీయ పార్టీ ఏర్పాటు చేశారు. ఆల్ తెలుగు ప్రజా పార్టీ పేరిట కొత్త పార్టీ పెట్టిన మరో ఐఆర్ఎస్ అధికారి కటికల శివభాగ్యరావు కూడా ఈ ఎన్నికలలో బాపట్ల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి నామినేషన్ వేశారు.

# రాజానగరంలో హోరాహోరి..

కాకినాడ, ఏప్రిల్ 23 రాజానగరం నియోజకవర్గంలో అసెంబ్లీ ఫైట్ చాలా ఇంట్రస్టింగ్‌గా మారింది. ప్రత్యర్థులుగా తలపడుతున్న ఇద్దరికి ఒకరి శక్తి ఇంటో ఇంకొకరి బాగా తెలియడం... ఇద్దరి సామాజిక నేపథ్యాలు ఒక్కటే కావడంతో విజయంపై ఎవరికి వారే ధీమాగా కనిపిస్తున్నారు.సాధారణంగా గోదావరి ఎంత ప్రశాంతంగా ఉంటుందో.. అక్కడి రాజకీయం అంతే ఆసక్తికరంగా ఉంటుంది. కానీ, ఎన్నికల సమయంలోనే ఇక్కడి రాజకీయం ఉగ్ర గోదావరిలా మారిపోతుంటుంది. తీవ్రస్థాయి రాజకీయ యుద్ధంతో నేతలు ప్రత్యర్థులపై విరుచుకుపడటం గోదావరి జిల్లాల్లో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ఇందుకు రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గం చక్కని ఉదాహరణ. ఈ ఎన్నికల్లో అధికార వైసీపీ, జనసేన మధ్య ఎన్నికల యుద్ధం పరాకాష్టకు చేరుకుందిముఖ్యంగా జనసేన ప్రతిష్టాత్మకంగా తీసుకున్న అసెంబ్లీ నియోజకవర్గాల్లో రాజానగరం ఒకటి. జనసేనాని పవన్ ప్రకటించిన తొలి రెండు సీట్లలో రాజానగరం ఒకటి అంటే ఆ పార్టీకి రాజానగరం ఎంతటి ప్రాధాన్యమో వేరేగా చెప్పాల్సిన పనిలేదు. దీనికి కారణం కాపు సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటమే కాకుండా, ఆ పార్టీ తరఫున పోటీ చేస్తున్న బత్తుల బలరామకృష్ణ కూడా మరో కారణం. గోదావరి జిల్లాల్లో గట్టి పట్టున్న జక్కంపూడి కుటుంబాన్ని సవాల్ చేస్తున్న బత్తుల బలరామకృష్ణను గెలిపించాలని కంకణం కట్టుకున్నారు జనసేనాని పవన్‌కల్యాణ్.వాస్తవానికి జనసేన అభ్యర్థి బత్తుల బలరామకృష్ణ? మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు అనుచరుడిగా రాజకీయాల్లోకి వచ్చారు. బత్తుల బలరామకృష్ణ గతంలో వైసీపీలో పనిచేశారు. ఆ పార్టీ తరఫున జడ్పీటీసీ సభ్యుడిగా పనిచేశారు. కానీ, ఎమ్మెల్యే జక్కంపూడి రాజాతో విభేదించి ఆ పార్టీ నుంచి బయటకు వచ్చేశారు. జనసేనలో చేరి? ఎమ్మెల్యే అభ్యర్థిగా రంగంలో నిలిచి జక్కంపూడి కుటుంబానికి సవాల్ విసురుతున్నారు. ఆర్థికంగా బలమైన నేత కావడం, క్షేత్రస్థాయిలో పనిచేసి ఉండటం వల్ల బలరామకృష్ణ నియోజకవర్గంలో గట్టి ప్రభావం చూపిస్తున్నట్లు పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.వైసీపీకి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరినప్పటి నుంచి రాజానగరం నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు బలరామకృష్ణ.. క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించి పార్టీ కార్యక్రమాలతోపాటు నియోజకవర్గ సమస్యలపై పోరాడుతూ అందరికీ దగ్గరయ్యారు. గత మూడేళ్లుగా జనసేన క్యాడర్‌కు అందుబాటులో ఉంటూ? పార్టీని బలోపేతం చేయడంతో జనసేనాని పవన్ దృష్టిని ఆకర్షించారు బలరామకృష్ణ. అందుకే రాష్ట్రంలో జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో తొలిసారి రాజానగరం పేరునే ప్రకటించారు పవన్.ఇక ఎమ్మెల్యే రాజాపై రాజీలేని పోరాటం చేయడం ద్వారా క్యాడర్‌లో ఆత్మస్థైర్యం నింపారు. తన సొంత ప్రయోజనాల కోసం మాత్రమే ఎమ్మెల్యే పని చేస్తున్నారని ఆరోపిస్తున్న బలరామకృష్ణ? గతంలో తాను ఆ పార్టీలో ఉండగా, కనీసం తన స్వగ్రామంలో మంచినీటి పథకం కూడా నిర్మించలేకపోయానని నిస్సహాయత వ్యక్తం చేశారు. అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం తాను వైసీపీని వీడి.. జనసేనలో చేరానని.. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే నియోజకవర్గ ప్రధాన సమస్యలు పరిష్కరిస్తానని హామీనిస్తున్నారు బత్తుల బలరామకృష్ణ.పొత్తుల్లో భాగంగా రాజానగరం? జనసేనకు దక్కుతుందా? అనే మీమాంస తొలుత ఉండేది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బొడ్డు వెంకటరమణ చౌదరి సైతం రాజానగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీకి ఎంతగానో ప్రయత్నించారు. కానీ, జనసేనాని పవన్ చాయిస్‌గా తొలుత రాజానగరాన్ని కోరడంతో టీడీపీ కాదనలేకపోయింది. అంతేకాకుండా? టీడీపీ అధినేత చంద్రబాబు కష్టాల్లో ఉండగా, ఆపన్నహస్తం అందించిన జనసేనాని కోరికను మన్నించి రాజానగరంలో జనసేనను గెలిపించే బాధ్యతను తీసుకున్నారు టీడీపీ నేత బొడ్డు వెంకటరమణ చౌదరి. పొత్తు ధర్మం కింద టీడీపీ కూడా సహకరిస్తుండటంతో ప్రచారంతోపాటు ఎన్నికల వ్యూహంలో దూసుకుపోతున్నారు జనసేన అభ్యర్థి బలరామకృష్ణ.ఇక తల్లిదండ్రుల రాజకీయ వారసత్వంతో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా విజయం సాధించిన జక్కంపూడి రాజా ఈ ఎన్నికల్లో తీవ్ర పోటీని ఎదుర్కొంటున్నారు. 2009లో రాజానగరం నియోజకవర్గం ఏర్పడగా, 2009, 2014 ఎన్నికల్లో టీడీపీ గెలిచింది. ఇక 2014లో జక్కంపూడి రాజా తల్లి విజయలక్ష్మి పోటీ చేసి ఓడిపోగా, 2019 ఎన్నికల్లో తొలిసారి పోటీ చేసి ఘన విజయం సాధించారు రాజా. గత ఐదేళ్లుగా నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినా, సొంత మనుషులు దూరం కావడం, వారే ప్రత్యర్థులుగా ఇప్పుడు పోటీలో ఉండటంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది.సీఎం జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా గుర్తింపు పొందిన ఎమ్మెల్యే రాజా? కాపు కార్పొరేషన్ చైర్మన్‌గా కూడా వ్యవహరిస్తున్నారు. ఐతే పార్టీలో ఎంపీ మార్గాని భరత్‌తో విభేదాలు, స్థానిక క్యాడర్‌తో సమన్వయ లేమి, గంజాయి, బ్లేడ్ బ్యాచులకు నియోజకవర్గం అడ్డాగా మారిపోయిందనే విమర్శలతో ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొంటున్నారు ఎమ్మెల్యే. ఐతే గడపగడపకు కార్యక్రమం విజయవంతం చేయడంలో నూటికి నూరు మార్కులు పొందారు ఎమ్మెల్యే. దీంతో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారని సీఎం జగన్ వద్ద మార్కులు కొట్టేశారు ఎమ్మెల్యే.మొత్తానికి రాజానగరం నియోజకవర్గంలో అసెంబ్లీ ఫైట్ చాలా ఇంట్రస్టింగ్‌గా మారింది. ప్రత్యర్థులుగా తలపడుతున్న ఇద్దరికి ఒకరి శక్తి ఏంటో ఇంకొకరి బాగా తెలియడం.

. ఇద్దరి సామాజిక నేపథ్యాలు ఒక్కటే కావడంతో విజయంపై ఎవరికి వారే ధీమాగా కనిపిస్తున్నారు. ఐతే నియోజకవర్గంలో కాపు ఓట్లకు సమానంగా కమ్మ సామాజికవర్గం ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేస్తుంటుంది. గత ఎన్నికల్లో మినహా, మిగిలిన రెండుసార్లు టీడీపీ విజయం సాధించడం, ఇప్పుడు టీడీపీ-జనసేన ఏకతాటిపై పనిచేయడం వల్ల కూటమి అభ్యర్థికి అడ్వాంటేజ్‌గా భావిస్తున్నారు. కానీ, ఐదేళ్లుగా తాను చేసిన సేవలే గెలిపిస్తాయన్న ధీమాతో ఎమ్మెల్యే కూడా విజయంపై గట్టినమ్మకంతో ఉన్నారు. మరి ఈ ఇద్దరిలో ఎవరిది పైచేయి అవుతుందో..? ఓటర్లు ఎవరిని ఆదరిస్తారో వేచిచూడాలి.

# గంట శ్రీనివాసరావు మార్క్ షాక్..

విశాఖపట్టణం, ఏప్రిల్ 23 ఈ ఎన్నికల్లో ప్రత్యేకమైన నేతల్లో గంటా శ్రీనివాసరావు ఒకరు. ఆయన ఏ స్థాయిలో లాబీయింగ్ చేసి భీమిలి సీటును పొందారో అందరికీ తెలిసిన విషయమే. ఎప్పటికప్పుడు సీట్లు మార్చే గంటా శ్రీనివాసరావుకు ఈసారి టిక్కెట్ డౌటేనని అందరూ భావించారు. చేస్తే చీపురుపల్లి నుంచి చెయ్.. లేకుంటే టిక్కెట్ లేదని చంద్రబాబు తేల్చినట్లు వార్తలు వచ్చాయి. ఒకానొక దశలో గంటా వైసీపీలో చేరతారని కూడా ప్రచారం సాగింది. కానీ చివరి నిమిషంలో తాను ఆశించి, ఇష్టపడిన భీమిలి సీటును గంటా శ్రీనివాసరావు దక్కించుకున్నారు.అంతలా ఉంటుంది ఆయన మేనేజ్మెంట్. ఇప్పుడు భీమిలిలో గెలిచేందుకు అదే శక్తి యుక్తులను వినియోగిస్తున్నారు గంటా శ్రీనివాసరావు.ప్రస్తుతం భీమిలి నుంచి వైసీపీ అభ్యర్థిగా మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు పోటీ చేస్తున్నారు. అదే సమయంలో భీమిలి సీటును జనసేన ఆశించింది. ఈ నియోజకవర్గంలో జనసేన బలంగా కూడా ఉంది. గత ఎన్నికల్లో 20 వేలకు పైగా ఓట్లను సాధించింది. కూటమి కుదిరిన తర్వాత ఈ సీటు జనసేనకు కేటాయిస్తారని పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. కానీ వ్యూహాత్మకంగా గంటా శ్రీనివాసరావు ఈ సీటును దక్కించుకున్నారు. దీంతో టీడీపీ తోపాటు జనసేన శ్రేణులను కొంతవరకు గంటా తనవైపు తిప్పుకున్నారు. అయితే చాలామంది మాత్రం ఆ రెండు పార్టీల్లో అసంతృప్తికి గురయ్యారు. అటువంటివారు వైసిపి వైపు మొగ్గు చూపారు. అదే సమయంలో వైసీపీ అభ్యర్థి అవంతి శ్రీనివాస్ పై సొంత పార్టీలోనే అసంతృప్తి ఉంది. అటువంటివారు గంటా వైపు వచ్చారు. కానీ తెలుగుదేశం పార్టీలో చేరిన వారి విషయంలో దక్కుతున్న ప్రచార ప్రాధాన్యత.. వైసీపీలో చేరిన వారి విషయంలో మాత్రం దక్కడం లేదు. ఇది వైసీపీకి తీరని లోటే.ప్రస్తుతం జగన్ బస్సు యాత్ర చేపడుతున్నారు. దీంతో ఎక్కడికక్కడే జనసేన, టిడిపి ల నుంచి పెద్ద ఎత్తున నాయకులు చేరుతున్నారు. అందులో భాగంగా భీమిలి నియోజకవర్గం నుంచి జనసేన నియోజకవర్గ స్థాయి నేతలు జగన్ సమక్షంలో వైసీపీలో చేరారు. కానీ ఈ వార్తకు అంత ప్రాధాన్యం దక్కలేదు. కానీ అదే సమయంలో గంటా శ్రీనివాసరావు తన మాస్టర్ బ్రెయిన్ ను ఉపయోగించారు. నియోజకవర్గంలోని ఓ సర్పంచ్ వైసీపీ నుంచి టిడిపిలో చేరగా.. ఒక కథను క్రియేట్ చేశారు. భీమిలి పర్యటనలో ఉండగా జగన్ కు వలస పోటు అంటూ.. స్థానిక ఎమ్మెల్యే అవంతి శ్రీనివాస్, ఆయన సోదరుడు వైసీపీని వీడొద్దు అంటూ బతిమలాడుకున్నా.. స్థానిక సర్పంచులు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున టిడిపిలో చేరుతున్నారని పతాక శీర్షికన ఒక కథనం వచ్చింది. అదే సమయంలో నియోజకవర్గస్థాయి జనసేన నేతలు వైసీపీలో చేరినా ఆ వార్తకు ప్రాధాన్యం దక్కలేదు. ఒక విధంగా చెప్పాలంటే గంటా శ్రీనివాసరావు జగన్ కు షాక్ ఇచ్చినట్టే.

# బొండా... వయా దుర్గారావు...

విజయవాడ, ఏప్రిల్ 23 జగన్ పై గులకరాయి కేసులో దుర్గారావును ఇరికించాలని చూశారా? తద్వారా బోండా ఉమా పై పట్టు బిగించాలని ప్రయత్నం చేశారా? అంటే ఈ కేసులో అరెస్ట్ అయిన దుర్గారావు అవుననే సమాధానం చెబుతున్నాడు. గత నాలుగు రోజులుగా పోలీస్ కస్టడీలో ఉన్న దుర్గారావు బయటపడ్డాడు. ఈ సందర్భంగా తనకు పోలీసుల నుంచి ఎదురైన పరిణామాలను వివరించాడు. సతీష్ ను భయపెట్టిన పోలీసులు రాయి వేసినట్లు చెప్పించారని.. అలాగే తనను కూడా భయపెట్టాలని చూశారని.. తాను తప్పు చేయకపోవడంతో గట్టిగా నిలబడ్డానని.. దీంతో ఏం చేయలేక పోలీసులు ఖాళీ పేపర్లపై సంతకాలు చేయించి విడిచి పెట్టారని దుర్గారావు చెబుతున్నాడు. దీంతో ఇది ఒక వైరల్ అంశంగా మారిపోయింది.కొద్దిరోజుల కిందట విజయవాడ బస్సు యాత్రలో ఉన్న జగన్ పై గులకరాయి దాడి జరిగిన సంగతి తెలిసిందే. సింగ్ నగర్ పాఠశాల సమీపంలో దూసుకొచ్చిన ఒక రాయి జగన్ ను గీసుకుంటూ వెళ్లి మాజీ మంత్రి బెల్లంపల్లి శ్రీనివాస్ రావుకు తగిలింది. అప్పటినుంచి రచ్చ నడుస్తూనే ఉంది. ముందుగా ఈ ఘటనను బాధ్యుడును చేస్తూసతీష్ అనే మైనర్ బాలుడిని అదుపులోకి తీసుకున్నారు. అటు తరువాత ఆ కుర్రాడితో బోండా ఉమా అనుచరుడు, టిడిపి నేత వేముల దుర్గారావు చేయించాడని అనుమానిస్తూ అరెస్టు చేశారు.దీంతో బొండా ఉమా అరెస్ట్ తప్పదని ప్రచారం జరిగింది. అయితే అరెస్టు చేసిన నాలుగు రోజుల అనంతరం.. దుర్గారావును పోలీసులు వదిలేశారు. అయితే ఇదంతా ఒక పద్ధతి ప్రకారం జరిగిందని దుర్గారావు ఇప్పుడు చెబుతున్నాడు.నాలుగు రోజుల కిందట పోలీసులు దుర్గారావు అరెస్టు చేశారు. వన్ టౌన్ లోని సిసిఎస్ కు తరలించారు. రోడ్ షో లో ఉన్న జగన్ పై రాయి ఎందుకు వేసావ్ అని తొలుతా ప్రశ్నించారు. తరువాత ఎందుకు రాయి వేయించావంటూ గట్టిగానే అడిగారు. అయితే ఈ ఘటనతో తనకు సంబంధం లేదని.. తనకు సంబంధం ఉన్నట్లు రుజువులు చూపాలని గట్టిగానే తాను అడిగినట్లు దుర్గారావు చెబుతున్నాడు. దీనిపై పోలీస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ బెదిరింపు ధోరణితో మాట్లాడార ని.. పదేపదే బోండా ఉమా పేరును ప్రస్తావించారని దుర్గారావు చెబుతున్నాడు. బోండా ఉమా నీ వెనుక ఉండడంతో నువ్వే చేయించావట కదా అని పోలీసు ఉన్నతాధికారులు ప్రశ్నించిన విషయాన్ని గుర్తు చేశాడు. నేను చేయనప్పుడు ఆయన నా వెనుక ఎందుకు ఉంటారని గట్టిగా సమాధానం ఇచ్చినట్లు కూడా చెప్పుకొస్తున్నాడు. అయితే చివరిగా దుర్గారావు తో ఖాళీ పేపర్లపై సంతకాలు తీసుకోవడంతో ఆందోళన చెందుతున్నాడు. అయితే దుర్గారావు అరెస్టు తర్వాత బోండా ఉమాను అదుపులోకి తీసుకుంటారని ప్రచారం జరిగింది. కానీ అటువంటిదేమీ జరగకుండానే దుర్గారావును విడిచిపెట్టడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఇక్కడితో ఈ కేసు క్లోజ్ చేస్తారా? లేకుంటే అరెస్టులు ఉంటాయా? అన్నది తెలియాల్సి ఉంది.

# తాడ్ బన్ హనుమాన్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

సికింద్రాబాద్ హనుమాన్ విజయోత్సవాన్ని పురస్కరించుకొని తాఢ్ బంద్ హనుమాన్ దేవాలయంలో సువర్చల వీరాంజనేయ స్వామిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఉదయం నుండి స్వామివారికి యజ్ఞ హోమాది అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో తాడ్ బండ్ హనుమాన్ దేవాలయ ప్రాంగణం అంతా కిక్కిరిసిపోయింది. ఆలయ పరిసర ప్రాంతాలలో జై శ్రీరామ్ నినాదాలు మిన్నంటాయి. ఈ సందర్భంగా స్వామివారి ఆలయాన్ని విద్యుత్ దీపాలు, రకరకాల పూలతో సర్వంగా సుందరంగా తీర్చి దిద్దారు. మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి స్వామి వారిని దర్శించుకుని ఆశీస్సులు తీసుకున్నారు. ప్రతి ఏటా హనుమాన్ విజయోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడంతోపాటు సకల సదుపాయాలు కల్పించి భక్తులకు స్వామివారి దర్శనం కల్పించడం గొప్ప విషయమని మల్లారెడ్డి అన్నారు.

# అదుపు తప్పి ఇంట్లోకి దూసుకుపో?యిన బస్సు ప్రయాణికులు సురక్షితం

కోదాడ సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో అర్ధం రాత్రి అదుపు తప్పిన రెయిన్బో ప్రైవేట్ ట్రావెల్ బస్సు రహదారి పక్కనే ఉన్న పాడుబడిన ఇంట్లోకి దూసుకుపోయింది. హైదరాబాదు నుంచి అమలాపురం వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలోకి రాగానే పశువులు అడ్డు రావడంతో డ్రైవర్ అప్రమత్తమై బస్సును పక్కకు తిప్పడంతో అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న పాడుబడిన ఇంట్లోకి దూసుకు వెళ్ళింది. ఆ సమయంలో రోడ్డు పక్కనే ఉన్న కరెంటు స్తంభాన్ని ఢీకొనడంతో కరెంటు వైర్లు తెగిపడి ఒకసారిగా కరెంటు పోయింది. దీంతో పెను ప్రమాదం తప్పింది ప్రమాద సమయంలో బస్సులో 30 మంది ప్రయాణికులు ఉన్నారు వారికి ఎవరికి ఏమీ కావటం కాకపోవడంతో ఊపిరి పీల్చుకున్నరు. ఇద్దరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కావడంతో వారికి ప్రథమ చికిత్స చేయించి అనంతరం వేరే బస్సులో పంపించారు

# కూటమిలో గాజు గ్లాసు టెన్షన్

నెల్లూరు, ఏప్రిల్ 23 ఏపీలో కూటమి పక్షాలకు షాక్. ఆ మూడు పార్టీల మధ్య ఓట్ల బదలాయింపు సక్రమంగా జరిగే ఛాన్స్ కనిపించడం లేదు. గాజు గ్లాస్ గుర్తు విషయంలో జరుగుతున్న పరిణామాలే ఇందుకు కారణం. అసలు ఆ మూడు పార్టీల మధ్య పొత్తు కుదురుతుందని ఊహించలేదు. ఒకవేళ కుదిరినా సీట్ల సర్దుబాటు సక్రమంగా జరుగుతుందని ఆశించలేదు. కానీ వాటన్నింటిని అధిగమించి ఆ మూడు పార్టీలు పొత్తు పెట్టుకున్నాయి. సీట్లు సర్దుబాటు చేసుకున్నాయి. అయితే ఓట్ల బదలాయింపు విషయానికి వచ్చేసరికి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. జనసేన గాజు గ్లాస్ గుర్తు.. రాష్ట్రవ్యాప్తంగా 175 నియోజకవర్గాల్లో సైతం బరిలో ఉంటుంది. జనసేన పొత్తులో భాగంగా 21 సీట్లలో పోటీ చేస్తున్న చోట్ల ఆ పార్టీకే గాజు గ్లాసు గుర్తు ఉంటుంది. జనసేన పోటీచేయని చోట సైతం ఇండిపెండెంట్ లకు ఆ గుర్తు వెళ్తుంది.గత ఎన్నికల్లో జనసేన రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేసింది. కానీ ఒక్కచోట మాత్రమే విజయం సాధించింది. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓట్లు దక్కకపోవడంతో.. జనసేన గుర్తును ఫ్రీ సింబల్ జాబితాలో చేర్చింది ఈసీ. ఈ లెక్క ప్రకారం జనసేన పోటీ చేయబోయే నియోజకవర్గాల్లో ఆ పార్టీకి ఆ గుర్తు కొనసాగుతుంది. పోటీ చేయని చోట్ల మాత్రం ఇండిపెండెంట్లుకు ఆ గుర్తు వెళ్తుంది. అయితే ప్రస్తుతం మూడు పార్టీల మధ్య పొత్తు ఉన్న నేపథ్యంలో ఇది ఇబ్బందికర పరిణామం. జనసేన 21 చోట్ల మాత్రమే పోటీ చేస్తోంది. మిగతా నియోజకవర్గాల్లో కచ్చితంగా వైసీపీ ఇండిపెండెంట్ లను పెట్టే అవకాశం ఉంది. ఈ అవకాశాన్ని ఆ పార్టీ అస్సలు వదులుకోదు. తిరుపతి ఉప ఎన్నికల సమయంలో సైతం జనసేన పోటీ చేయలేదు. అక్కడ ఇండిపెండెంట్ గాపోటీ చేసే వ్యక్తికి గాజు గ్లాస్ గుర్తును కేటాయించారు. కనీసం ప్రచారం చేయకుండానే ఆ గుర్తుకు 2500 ఓట్లు దక్కాయి. అందుకే ఇప్పుడు జనసైనికులు ఆందోళన చెందుతున్నారు.కొద్దిరోజుల కిందట గాజు గ్లాస్ గుర్తు విషయంలో రగడ జరిగింది. ఫ్రీ సింబల్ జాబితాలో ఉన్న గాజు గ్లాస్ గుర్తును తమకే కేటాయించాలని జనసేన ఎలక్షన్ కమిషన్ ను కోరింది. ఎలక్షన్ కమిషన్ ఫ్రీ సింబల్ జాబితాలో ఉన్న గాజు గ్లాస్ గుర్తును జనసేన కేటాయించింది. అయితే ఆ గాజు గ్లాస్ గుర్తును తమకు కేటాయించాలని తామే ముందుగా కోరామని మరో పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే అంతకంటే ముందే జనసేన దరఖాస్తు చేసిందని చెబుతూ కీలక ధ్రువపత్రాలను ఈసి కోర్టుకు నివేదించడంతో.. గాజు గ్లాస్ గుర్తును తిరిగి జనసేనకు కేటాయిస్తూ కోర్టు తీర్పు చెప్పింది. అయితే ఫ్రీ సింబల్ జాబితాలో ఉన్న గాజు గ్లాస్ గుర్తును.. శాశ్వతంగా తమకే కేటాయించాలని జనసేన కోరుతోంది. ఈ మేరకు ఎన్నికల కమిషన్కు విన్నవించింది. అక్కడ నుంచి సానుకూలత వస్తుందని ఆశాభావంతో ఉంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# మారుతున్న తల్లిదండ్రుల ఆలోచనలు

దేశంలో ప్రభుత్వ రంగంలో అత్యంత ప్రతిష్ఠాత్మక సర్వీసులుగా పేరుగాంచిన సివిల్స్‌లో తెలుగు విద్యార్థుల హవా పెరుగుతున్నది. ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లను ఎంపిక చేసే సివిల్స్ పరీక్షల్లో ఉత్తరాది రాష్ట్రాల విద్యార్థులే సింహ భాగం ఎంపికవుతున్న పరిస్థితిని తెలుగు రాష్ట్రాలు ప్రత్యేకించి దక్షిణాది రాష్ట్రాలు క్రమక్రమంగా మారుస్తున్నట్లు ఫలితాలు తేటతెల్లం చేస్తున్నాయి. ప్రతి సంవత్సరం సివిల్స్‌కు దక్షిణాది నుంచి ఎంపికయ్యే వారి శాతం పెరగడం గర్వకారణంగా చెప్పుకోవచ్చు. బుధవారం వెలువడిన సివిల్స్ పరీక్షల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 60 మంది ఎంపిక కావడం మామూలు విషయం కాదు. దక్షిణాదితో పోలిస్తే ఈ సంఖ్య తక్కువే అయినా ప్రతి ఏడాది సివిల్స్ ఛేదిస్తున్న విద్యార్థుల శాతం పెరగడం ఆశావహ పరిణామంగా చెప్పవచ్చు.తాజా సివిల్స్ విజేతల్లో వంద లోపు ర్యాంకుల్లో నలుగురు తెలుగువారు ఉండడం, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ నుంచి 60 మంది దాకా ర్యాంకులు సాధించడంతో సివిల్స్ పట్ల దక్షిణాది ప్రాంతాల మొగ్గు పెరుగుతోందని చెప్పడానికి సూచికగా భావించవచ్చు. ఇప్పటిదాకా ఉత్తరాది రాష్ట్రాలదే సివిల్స్‌లో అగ్రస్థానం. ఇప్పటికీ అగ్రస్థానమే అయినప్పటికీ తెలుగు రాష్ట్రాల నుంచి, కర్నాటక నుంచి సివిల్స్ విజేతలు రోజురోజుకూ పెరగడం తల్లిదండ్రులు, విద్యార్థుల ఆలోచనల్లో వచ్చిన మార్పుగా చెప్పవచ్చు. ప్రతి ఏటా యుపిఎస్‌సి ద్వారా సివిల్స్‌లో పరీక్షలు దేశవ్యాప్తంగా జరుగుతాయి. ఈ దఫా వెయ్యి దాకా ఉన్న పోస్టులకు ప్రిలిమ్స్ పరీక్షకు ఏడు లక్షల మంది వరకూ రాశారు. మూడు దశల వడపోతల ద్వారా ఈ పరీక్షను నిర్వహిస్తారు. ముందుగా ప్రిలిమ్స్ ఆ తర్వాత మెయిన్, చివరగా ఇంటర్వ్యూ నిర్వహించి మూడింటి మెరిట్ ఆధారంగా విజేతలను ప్రకటిస్తారు.ఎంతో ప్రతిష్ఠాత్మకమైన ఈ పరీక్షల్లో ఎంపికైన వారు ప్రజాసేవల రంగంలో కలెక్టర్లుగా, ఎస్‌పిలుగా, విదేశీ సేవల్లో ఉన్నతాధికారులుగా ప్రజాక్షేత్రంలో పని చేస్తారు. అయితే ఈ పరీక్షల్లో విజేతలు ఎక్కువగా ఉత్తరాది నుంచే రావడం ఆనవాయితీగా మారింది. దీనికి గల కారణాలను విశ్లేషిస్తే భిన్న రకాల వాదనలు వినిపిస్తాయి. సివిల్స్‌లో ఎక్కువ మంది అధికారులున్న తొలి పది రాష్ట్రాల్లో ఉత్తరాది నుంచి ఎనిమిది రాష్ట్రాలు ఉంటే దక్షిణాది నుంచి కేవలం రెండు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయంటే ఇందులో సివిల్స్‌లో ఉత్తరాది పట్టు ఏమిటో చెప్తున్నది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు మాత్రమే తొలి పది స్థానాల్లో అడుగు భాగంలో దక్షిణాది నుంచి ఉన్నాయి. ఉత్తరప్రదేశ్ నుంచి అత్యధికంగా 652 మంది సివిల్స్ విజేతలు ఉండగా, ఆ తర్వాత 439తో మధ్యప్రదేశ్, 415తో మహారాష్ట్ర, 378తో పశ్చిమ బెంగాల్, 376తో తమిళనాడు, 342తో బీహార్, 313తో గుజరాత్, రాజస్థాన్, అరుణాచల్‌ప్రదేశ్, గోవా, మిజోరాం లాంటి కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి 316 మంది ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్ఎస్‌లుగా ఎంపికై దేశవిదేశాల్లో సేవలందిస్తున్నారు. తొలి పది స్థానాల్లో ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాలకు చోటు దక్కలేదంటే ఈ పరీక్షలంటే మనకు అంతగా ఆసక్తి లేదని చెప్పుకోవచ్చు. ఉత్తరప్రదేశ్‌లోని మాధోపట్టి అనే గ్రామం నుంచి 51 మంది ఇప్పటి దాకా సివిల్స్‌లో ఎంపిక కావడంతో ఆ గ్రామం ఐఎఎస్, ఐపిఎస్‌ల ఫ్యాక్టరీగా చెబుతున్నారు. ఉత్తరాదిలోని తొమ్మిది రాష్ట్రాలు, దక్షిణాదిలోని ఐదు రాష్ట్రాలతో పోలిస్తే ఇప్పటివరకు సివిల్స్‌లో 80 శాతం మంది విజేతలు ఉత్తరాది నుంచే వస్తున్నారు.సివిల్స్‌కు ఎంపికై జీవితంలో స్థిరపడడం సుదీర్ఘ ప్రక్రియగా దక్షిణాది ప్రాంతాల వారు భావించడం మూలంగానే సివిల్స్ నుంచి ఎక్కువ మంది ఎంపిక కావడం లేదని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉత్తరాదికంటే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రైవేటు రంగంలో అత్యధిక వేతనాలు లభించే సాఫ్ట్‌వేర్ ఉద్యోగావకాశాలు ఎక్కువగా ఉండడం కూడా సివిల్స్ పట్ల తెలుగు వారి అనాసక్తికి మరో ముఖ్యకారణంగా చెబుతున్నారు.దీనికి తోడు ఈ పరీక్ష తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లోనే నిర్వహించడంతో జనాభా ఎక్కువ ఉన్న ఉత్తరాది విద్యార్థులకు హిందీ భాష కూడా ఎక్కువ మంది సివిల్స్‌ను జయించడానికి ప్రధాన కారణంగా చెబుతున్నారు.డిగ్రీ పూర్తి కాగానే త్వరగా ఉద్యోగం చూసుకుని, పెళ్ళి చేసుకుని తమ పిల్లలు సెటిల్ కావాలని తెలుగు రాష్ట్రాల తల్లిదండ్రులు భావిస్తున్నారు. అదే సివిల్స్‌లో విజేతలు కావాలంటే మూడు నుంచి నాలుగేళ్లు ఇంకా కాదంటే ఐదేళ్ల వరకు కష్టపడితే తప్ప విజేతలు కాని పరిస్థితి ఉండడంతో దక్షిణాది వారు సివిల్స్‌లో వెనుకబడిపోతున్నారు.అయితే ఇటీవల కాలంలో సాఫ్ట్‌వేర్ రంగంలో ఏర్పడిన అనిశ్చితితో ఆ ఉద్యోగాలు వదిలి సివిల్స్‌కు దృష్టి మళ్లడం మూలంగా దక్షిణాది హవా ఇప్పడే ప్రారంభమైందని చెప్పవచ్చు.

# ఆరుగురు మావోయిస్టుల లొంగుబాటు

విశాఖపట్నం విశాఖ పోలీసుల ఎదుట ఆరుగురు మావో యిస్టులు లొంగిపో యారు. చత్తీస్గడ్ డివిజనల్ కమిటీ సభ్యుడు ఖుర్రం మిథిలేష్, అదే రాష్ట్రానికి చెందిన కిస్తారం ఏరియా కమిటీ సభ్యులు వెట్టి భీమ పోలీసులకు లొంగిపోయారు. దండకారణ్య ప్రత్యేక జోనల్ కమిటీ సభ్యురాలు వంజం రమే, వి.మదకం సుక్కి, దూది సోని, పార్యలు పోలీసుల ఎదుట లొంగి పోయారు.పోలీసులు ఎదుట లొంగిపోయిన ఆరుగురు మావోయిస్టులపై పలు నేరాలు నమోదు అయ్యాయని విశాఖ రేంజి డీఐజీ విశాల్ గున్ని పేర్కొన్నారు. వీరిని పట్టించిన వారికి లక్ష నుంచి అయిదు లక్షల రూపాయ ల వరకు రివార్డు ఉందని ఆయన వెల్లడించారు. చాలా కాలంగా పోలీసులకు వ్యతిరేకంగా మావోయిస్టులు చేపట్టిన అనేక విధ్వంసకర చర్యల్లో పాల్గొన్నారని పేర్కొన్నారు. మారిపోయిన మావోయిస్టులకు ప్రభు త్వం అందిస్తున్న ప్రతిఫ లాలను దృష్టిలో ఉంచుకొని పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు విశాల్ గున్ని తెలిపారు. ఇంకా అడవులలో ఉంటున్న మావోయిస్టు లు పోలీసుల ఎదుట లొంగిపోతే ప్రభుత్వం నుంచి రావల సిన అన్ని ప్రతిఫలాలు అందిస్తామని ఈ సందర్భంగా అధికారులు వెల్లడించారు.

## 3 వేల మందే గన్ డిపాజిట్...


హైదరాబాద్, ఏప్రిల్ 23 పార్లమెంట్ ఎన్నికల కోడ్?లో భాగంగా గన్ లైసెన్స్ ఉన్న హోల్డర్లు ఆయుధాలను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఎన్నికల సందర్భంగా డిపాజిట్ చేయాల్సిన గన్స్ ఇంకా చాలామంది డిపాజిట్ చేయలేదన్నారు పోలీసులు. హైదరాబాదులో మొత్తం 8 వేల మందికి పైగా గన్ లైసెన్స్ హోల్డర్లు ఉన్నారు. వీరిలో ఇప్పటివరకు కేవలం 3000 మంది మాత్రమే తమ గన్స్?ను డిపాజిట్ చేశారు. గన్స్?ను డిపాజిట్ చేయని వారిలో ఎక్కువ శాతం సెలబ్రిటీలు, వీఐపీలే ఉన్నట్లు సమాచారం.

గత అసెంబ్లీ ఎన్నికల్లో గన్ లైసెన్సులు కలిగిన 4600 మంది ఆయుధాలను డిపాజిట్ చేశారు. అయితే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఆ సంఖ్య మరింత తక్కువకు చేరింది. ఇప్పటివరకు కేవలం 3000 మంది మాత్రమే తమ ఆయుధాలను డిపాజిట్ చేశారు. సాధారణంగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుండే గన్ లైసెన్సుల కోసం కమిషనరేట్ పరిధిలోని అధికారి ఒక నోటిఫికేషన్ జారీ చేస్తారు. గన్ లైసెన్స్ కలిగిన వారు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఆయుధాలను డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. అయితే గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా చాలా తక్కువ సంఖ్యలో లైసెన్స్ హోల్డర్లు డిపాజిట్ చేస్తున్నారు. డిపాజిట్ చేయనివారిలో చాలామంది కనీసం పోలీసులకు సమాచారం కూడా ఇవ్వడం లేదు. కొన్ని ప్రత్యేక పరిస్థితులలో పోలీసుల నుండి అనుమతి తీసుకొని గన్స్?ను సబ్మిట్ చేయకుండా ఉండవచ్చు. అయితే దీనికోసం ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. లైసెన్స్ కలిగిన వారు తమకు ప్రాణహాని ఉందని భావిస్తే సంబంధిత ఉన్నతాధికారుల నుండి అనుమతి తీసుకొని గన్?ను తమ దగ్గరే పెట్టుకోవచ్చు. అయితే ఇప్పుడు పోలీస్ స్టేషన్లో డిపాజిట్ చేయని చాలామంది కనీసం పోలీసులకు సమాచారం ఇవ్వకుండా.. నిబంధనలకి విరుద్ధంగా తమ దగ్గరే ఆయుధాలను పెట్టుకుంటున్నారు.తెలంగాణలో అత్యధికంగా బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువ గన్ లైసెన్స్ హోల్డర్లు ఉన్నారు. ఒక్క బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే 894 గన్ లైసెన్సీలు ఉన్నాయి. మరోవైపు బ్యాంకు సిబ్బంది కూడా గన్స్?ను సబ్మిట్ చేయాల్సి ఉంటుంది. అయితే క్యాష్ మేనేజ్మెంట్ సర్వీసులకు దీని నుండి మినహాయింపు ఇచ్చారు పోలీసులు. క్యాష్ తరలింపుకు ఆయుధాలు అవసరం కాబట్టి బ్యాంక్ అధికారుల విజ్ఞప్తి మేరకు వారికి మినహాయింపు ఇచ్చారు. వీరితో పాటు నేషనల్ రైఫిల్ అసోసియేషన్ సభ్యులకు సైతం పోలీసులు మినహాయింపు ఇచ్చారు. ఇలాంటి అనుమతులు తీసుకోకుండా ఇంకా ఆయుధాలను డిపాజిట్ చేయని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ ప్రాణహాని ఉందని భావిస్తే సంబంధిత అధికారుల నుండి అనుమతి తీసుకోవాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

## కేంద్ర నిధులపై సీఎం నిరసన

బెంగళూరు కేంద్రం ఇచ్చిన కరువు సహాయక నిధులపై కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సహా పలువురు కాంగ్రెస్ నేతలు బెంగళూరులో మంగళవారం నిరసన తెలిపారు. కేంద్రం సవతి తల్లిలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. నరేంద్ర మోదీ, అమిత్ షా కర్ణాటక రైతులను ద్వేషిస్తున్నారని ఆరోపించారు. కరువుతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ఇప్పటి వరకు రైతులకు 650 కోట్లు పంపిణీ చేశామన్నారు.

# నేడు జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం




గ్రామాల అభివృద్ధి ప్రక్రియలో పంచాయితీ రాజ్ సంస్థలు పోషించే పాత్ర ఏమిటో ప్రజలకు అవగాహన కలిగించడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ అధ్వర్యంతో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం నిర్వహించబడుతుంది. 2010 నుంచి ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24 వ తేదీన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. పంచాయతీ రాజ్ సంస్థలకు రాజ్యాంగ గుర్తింపుకు ఉద్దేశించిన '73 వ రాజ్యాంగ సవరణ చట్టం' 1993 ఏప్రిల్ 24 నుండి అమలులోకి వచ్చింది. దీనికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24 వ తేదీన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ లో 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1994 ఏప్రిల్ 24 నుంచి అమల్లోకి వచ్చింది. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. దీన్నే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ, పంచాయతీరాజ్ వ్యవస్థ అని కూడా అంటారు.గ్రామ రాజ్యం ద్వారా రామరాజ్యం ఏర్పాటు చేయాలని గాంధీజీ కలలు కన్నారు.ఆయన దృష్టిలో ప్రతి గ్రామపంచాయతీ ఒక చిన్న గణతంత్ర రాజ్యం. దేశాభివృద్ధికి మూలం గ్రామాభివృద్ధే. అందువల్ల గ్రామాభ్యుదయానికి గ్రామపంచాయతీల ఏర్పాటు, వాటికి విస్తృత అధికారాలు ఇవ్వడానికి రాజ్యాంగం ప్రాధాన్యం ఇచ్చింది.పంచాయతీరాజ్ వ్యవస్థలో గ్రామాల అభివృద్ధికి ఆ గ్రామ ప్రజలే పాటుపడటానికి వీలు కల్పించారు. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామపాలన వ్యవస్థ అప్పటి సాంఘిక పరిస్థితులకు అనుగుణంగా అయిదు ప్రధాన వృత్తుల ప్రతినిధులతో పనిచేసేది. అయితే ఇది ఎక్కువగా అణిచివేతకు గురయ్యేది. బ్రిటిష్ పాలనా ప్రారంభంలో అంతగా ఆదరణకు నోచుకోకపోయినప్పటికీ జనరల్ గవర్నర్ 'రిప్పన్' ప్రోత్సాహంతో స్థానిక స్వపరిపాలనా సంస్థలు పునరుజ్జీవనం పొందాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంతమేరకు వీటికి బలాన్ని చేకూర్చాయి.భారతదేశంలో మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, ఆంధ్రప్రదేశ్ రెండోది. 1959 నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని మహబూబ్నగర్ జిల్లా షాద్నగర్లో ఈ వ్యవస్థను ప్రారంభించారు. 73వ రాజ్యాంగ సవరణకు అనుగుణంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 1994లో కొత్త పంచాయతీరాజ్ చట్టాన్ని చేసింది. ప్రస్తుత వ్యవస్థ దీనికి అనుగుణంగా ఉంది.కేంద్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ రాష్ట్రాల మంత్రిత్వ శాఖలతో దీనికి సంబంధించిన కార్యక్రమాలను చేపడుతుంది.ఏప్రిల్ 24ను పంచాయతీరాజ్ దినంగా పాటిస్తున్నారు. దాదాపు 30 లక్షల మంది ప్రజాప్రతినిధులతో నడుస్తున్న పంచాయతీరాజ్ వ్యవస్థ ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ. ప్రధానంగా మన గ్రామాలకు ఇది వెన్నెముకగా పనిచేస్తుంది. దేశవ్యాప్తంగా.. 537 జిల్లాపంచాయతీలు.. 6097 మండల పంచాయతీలు? 2,34,676 గ్రామపంచాయతీలు పనిచేస్తున్నాయి. జిల్లా పంచాయతీ స్థాయిలో 11,825 మంది ప్రతినిధులు?మండల పంచాయతీ స్థాయిలో 1,10,070 మంది ప్రతినిధులు?గ్రామపంచాయతీ స్థాయిలో 20,73,715 మంది ప్రతినిధులు ఓటర్ల ద్వారా ఎన్నికయ్యారు. పంచాయతీరాజ్ ఎందుకు?.. వనరుల పంపిణీలను మెరుగుపరచడానికి...ప్రభుత్వ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చేయడానికి?గ్రామీణ ప్రజల దైనందిన అవసరాలను మేలైన పద్ధతిలో తీర్చడానికి?స్థానికంగా అధికంగా ఉద్యోగాలు కల్పించడానికి... పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడానికి?పంచాయతీలకు వాస్తవమైన అధికారాలను అందిస్తే స్వావలంబన, స్వీయ చొరవను, సహకారాన్ని పెంపొందించి గ్రామీణ సమాజ రూపురేఖలను మార్చడానికి దోహదం చేస్తాయి.ప్రజలు పాల్గొనే ప్రజాస్వామ్యానికి రూపకల్పన చేస్తాయి. పంచాయతీరాజ్ వ్యవస్థ వల్ల ప్రతి చిన్న పనికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఆధారపడటం జరగదు. కేంద్ర, రాష్ట్ర పాలనా యంత్రాంగంపై అధిక పనిభారాన్ని, ఒత్తిడిని తగ్గించడం. ఆలస్యాన్ని నివారించి ప్రజల సమస్యలపై ప్రభుత్వం త్వరగా స్పందించేలా చేయడం. సేవల పరిమాణాలను పెంచడం, వికేంద్రీకరణ పంచాయతీరాజ్ ముఖ్య ధ్యేయాలు? భారతదేశ మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ 2010, ఏప్రిల్ 24న తొలిసారిగా జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ప్రారంభించాడు. పంచాయితీ రాజ్ సంస్థలు (పిఆర్ఐలు) సక్రమంగా పనిచేసి, గ్రామస్తుల అభివృద్ధి ప్రక్రియలో పాల్గొంటే ఆయా గ్రామాలు మావోయిస్టుల బెదిరింపును ఎదుర్కొవచ్చని ఆయన పేర్కొన్నాడు. 2015, ఏప్రిల్ 24న జరిగిన జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవంలో పాల్గొన్న ప్రధానమంత్రి నరేంద్రమోడి ఎన్నికైన ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, మహిళా సర్పంచులు వారివారి బాధ్యతలను భర్తలకు అప్పగించకూడదని, వారి పనుల విషయంలో భర్తల ప్రభావం ఉండకుండా చూసుకోవాలని పిలుపునిచ్చాడు. ఈ రోజున ఆదర్శ గ్రామంగా నిలిచిన గ్రామ పంచాయితీలను, గ్రామ సభలను శక్తీకరణ్ అవార్డు, రాష్ట్రీయ గౌరవ్ గ్రామ సభ అవార్డులతో సత్కరిస్తారు.

# నల్గొండ కేసీఆర్ సీన్ మారుతుందా

నల్గొండ, ఏప్రిల్ 23 గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి పాలు కావడానికి అనేక కారణాలున్నాయి. కేసీఆర్ వ్యవహార శైలి కొంత కారణమైతే జిల్లాకొక నేత కేసీఆర్ లా మారడం కూడా పార్టీ ఓటమికి కారణమన్న అభిప్రాయం కలుగుతుంది. ఒక్క జిల్లాలోనే కాదు.. తుడుచు పెట్టుకుపోయిన జిల్లాలను పరిశీలించినప్పుడు ఇదే అర్థమవుతుంది. ఖమ్మం జిల్లాలో పువ్వాడ అజయ్ కారణంగానే అక్కడ భద్రాచలం స్థానం మినహా మిగిలిన స్థానాలను అన్నింటీని గత ఎన్నికల్లో బీఆర్ఎస్ కోల్పోవాల్సి వచ్చింది. సీనియర్ నేత తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి వంటి ఆర్థిక, సామాజికపరంగా బలమైన నేతలు పార్టీకి దూరమయ్యారన్నది ఇప్పటికీ పార్టీలో వినిపిస్తున్న టాక్. అలాగే నల్లగొండ జిల్లాలోనూ జూనియర్ కేసీఆర్ ఉన్నారంటున్నారు బీఆర్ఎస్ నేతలు. ఆయనే గుంటకండ్ల జగదీష్ రెడ్డి. నల్లగొండ జిల్లాలో ఆయన తప్పించి మిగిలిన అన్ని స్థానాల్లో కాంగ్రెస్ గెలవడానికి జగదీష్ రెడ్డి వ్యవహారశైలి కారణమన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఖమ్మం జిల్లా అయితే కొంత సామాజికవర్గం పరంగానూ, మరొకపక్క టీడీపీ అభిమానులు ఎక్కువగా ఉండటం అక్కడ దెబ్బతినిందని భావించినా ఖమ్మం, నల్లగొండ జిల్లాలు రెండు ఏపీ బోర్డర్ లో ఉన్నప్పటికీ నల్లగొండ జిల్లా తొలి నుంచి బీఆర్ఎస్ కు అక్కడి ప్రజలు అత్యధిక స్థానాలను ఇస్తూ వస్తున్నారు. గతంలో కమ్యునిస్టులు.. ఆ తర్వాత కాంగ్రెస్ కు కంచుకోటగా ఉన్న నల్లగొండ జిల్లా తర్వాత గులాబీమయం అయింది. భారీ నష్టం జరిగినా... అయితే జగదీష్ రెడ్డి కారణంగానే అక్కడ పార్టీకి భారీ నష్టం జరిగిందన్న కామెంట్స్ అయితే బాగా వినిపిస్తున్నాయి. ఇప్పుడు నేతలు కూడా వీడి పోవడం వెనక ఆయన కూడా ఒక కారణమని అంటున్నారు. జగదీష్ రెడ్డి కేవలం తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సూర్యాపేట నియోజకవర్గానికే పరిమితం కాలేదు. 2009 ఎన్నికల్లో జగదీష్ రెడ్డి హుజూర్ నగర్ నుంచి విజయం సాధించారు. ఆ తర్వాత 2018 ఎన్నికల్లో ఆయన సూర్యాపేటకు మారారు. అక్కడి నుంచి కూడా గెలిచారు. ఆయన మంత్రిగా ఉండటంతో కేసీఆర్ కేబినెట్ లో మరొకరికి ఆ జిల్లా నుంచి అవకాశం కూడా రాలేదు. తొమ్మిదేళ్ల పాటు కేసీఆర్ మంత్రివర్గంలో ఉన్న జగదీష్ రెడ్డి అంతా తానే అయి .. తనవల్లనే పార్టీ గెలుస్తుందన్న భ్రమల్లో ఉంటారంటారు. కార్యకర్తలను అస్సలు పట్టించుకోరట. ఒక స్థాయి నేతల వైపు కూడా ఆయన చూడరన్న విమర్శలున్నాయిప్రతి నియోజకవర్గంలో వేలు పెడుతూ అక్కడ తనకంటూ ప్రత్యేక వర్గాన్ని జగదీష్ రెడ్డి తయారు చేసుకున్నాడన్న విమర్శలున్నాయి. ఆయన ఎంత చెబితే కేసీఆర్ కు అంత. తాజాగా మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కూడా ఆయననుద్దేశించి పరోక్షంగా విమర్శలు చేశారు. కొందరు మాటలను మాత్రమే కేసీఆర్ నమ్ముతున్నారన్నారు. మా పార్టీలోనూ లిల్లీ పుట్ లు ఉన్నారని ఆయన వ్యాఖ్యానించడంతో కలకలం రేగింది. గుత్తా పార్టీ నుంచి వెళ్లిపోవడానికే నిర్ణయించుకుని ఈ కామెంట్స్ చేశారంటున్నారు. కానీ కేసీఆర్ మాత్రం జగదీష్ రెడ్డిని వదులుకోవడానికి ఇష్టపడటం లేదు. తెలంగాణ ఉద్యమం నుంచి తనతో నడిచిన ఆయనకు ప్రయారిటీ తగ్గించడం లేదట. తాజాగా లోక్‌సభ ఎన్నికల ప్రచారం కూడా అదే జిల్లా నుంచి ప్రారంభిస్తుండటం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది.

# ఛత్తీస్ ఘడ్ టూ వేములవాడ

కరీంనగర్, ఏప్రిల్ 23 ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీగా పేరొందిన వేములవాడలో గంజాయి కలకలం సృష్టిస్తుంది. గంజాయి స్మగ్లింగ్ చేసే ముఠా గుట్టురట్టు చేశారు పోలీసులు. చత్తీస్ గడ్ నుంచి వేములవాడకు అక్రమంగా గంజాయి తరలించే ముఠాకు చెందిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి ఐదు కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సమక్షంలో అరెస్టు అయిన ముఠా వివరాలు వెల్లడించారు. వేములవాడ కు చెందిన వికాస్ కుమార్, అనుపమ్ దాస్, నరేందర్ ఛత్తీస్గఢ్ నుంచి గంజాయి తెచ్చి విక్రయిస్తున్నారని తెలిపారు. యువత గంజాయికి అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని సమూలంగా గంజాయిని నిర్మూలించేందుకు యుద్ధం ప్రకటించాలని కోరారుగంజాయి విక్రయించిన, సేవించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అఖిల్ మహజన్ హెచ్చరించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 14 కేసులు నమోదు చేశామని చెప్పారు. గత ఏడాది 79 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఇప్పటికే సస్పెక్టెడ్ షీట్ కూడా ఓపెన్ చేశామని ఎస్పీ చెప్పారు. గంజాయి విక్రరయించి ఇదివరకు పట్టుబడ్డ వారిపై ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు రహస్యంగా గుట్టు చప్పుడు కాకుండా గంజాయి విక్రయించే వారు ఎక్కడున్నా తమకు సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడేలా ప్రతి ఒక్కరు సహకరించాలని ఎస్పీ కోరారు.

# టెట్ పరీక్షకు 2.34 లక్షల మంది

హైదరాబాద్, ఏప్రిల్ 23 తెలంగాణలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2024కు దరఖాస్తు గడువు ఏప్రిల్ 20తో ముగిసిన సంగతి తెలిసిందే. దరఖాస్తు గడువు ముగిసే సమయానికి టెట్ పరీక్షల కోసం 2,83,441 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో పేపర్-1కి 99,210 మంది దరఖాస్తు చేసుకోగా.. పేపర్-2కి 1,84,231 మంది దరఖాస్తులు సమర్పించారు. సబ్జెక్టులవారీగా పరిశీలిస్తే.. పేపర్-2లో మ్యాథమెటిక్స్, సైన్స్‌కు 99,974 మంది దరఖాస్తు చేసుకోగా.. సోషల్ స్టడీస్‌కు 86,454 దరఖాస్తులు వచ్చాయి. పేపర్- 1కు ఆదిలాబాద్ జిల్లా నుంచి అత్యధికంగా 7,504 దరఖాస్తులు రాగా.. పేపర్- 2కు సంబంధించి నల్గొండ జిల్లా నుంచి అత్యధికంగా 9,162మంది దరఖాస్తులు వచ్చాయి. వాస్తవానికి ఏప్రిల్ 10తో గడువు ముగియాల్సి ఉండగా.. ఏప్రిల్ 20 వరకు దరఖాస్తుకు అవకాశం కల్పించింది. ఏప్రిల్ 9 సాయంత్రం నాటికి కేవలం టెట్‌కు 1,93,135 లక్షల దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతంతో పోల్చితే దరఖాస్తులు భారీగా తగ్గడంతో ప్రభుత్వం గడువు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. గడువు పొడిగించడంతో 10 రోజుల్లో 90 వేల మంది అభ్యర్థులు అదనంగా దరఖాస్తులు సమర్పించారు. దరఖాస్తు గడువుతోపాటు దరఖాస్తుల సవరణ గడువు కూడా ఏప్రిల్ 20తో ముగిసింది. ఏప్రిల్ 11 నుంచి 20 వరకు దరఖాస్తులోని వివరాలను సవరించుకునేందుకు అవకాశం కల్పించగా.. పేపర్-1లో 6,626 మంది, పేపర్-2లో 11,428 మంది అభ్యర్థులు వివరాలను సరిచేసుకున్నారు. ప్రకటించిన షెడ్యూలు ప్రకారం మే 20 నుంచి జూన్ 3 వరకు కంప్యూటర్ ఆధారిత విధానంలో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు. పరీక్షకు సంబంధించిన హాల్‌టికెట్లను మే 15 నుంచి అందుబాటులో ఉంచనున్నారు. ఆయాతేదీల్లో ఉదయం 9 గంటల నుంచి 11.30 వరకు పేపర్-1, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు పేపర్-2 పరీక్ష నిర్వహిస్తారు. పరీక్ష ఫలితాలను జూన్ 12న విడుదలచేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 11 జిల్లా కేంద్రాల్లో టెట్ పరీక్షలు నిర్వహించనున్నారు.

పరీక్ష విధానం:

టెట్ పరీక్షలకు సంబంధించి 150 మార్కులకు పేపర్-1, 150 మార్కులకు పేపర్-2 నిర్వహించనున్నారు. ఒక్కో పేపరులో 150 ప్రశ్నలు ఉంటాయి. పేపర్-1లో 5 విభాగాలు ఉంటాయి. ఒక్కో విభాగంలో 30 ప్రశ్నలు- 30 మార్కులు కేటాయించారు. ఇక పేపర్-1లో 4 విభాగాలు ఉంటాయి. వీటిలో మొదటి మూడు విభాగాల్లో 30 ప్రశ్నలు- 30 మార్కులు, నాలుగో విభాగానికి 60 ప్రశ్నలు - 60 మార్కులు కేటాయించారు.

పరీక్షల్లో అర్హత మార్కులను 60 శాతం, బీసీలకు 50 శాతం, ఎస్సీ-ఎస్టీ-దివ్యాంగులకు 40 శాతంగా నిర్ణయించారు.

యా ఃఖ 2024: 'టెట్' అభ్యర్థులకు షాకిచ్చిన రేవంత్ సర్కార్, ఫీజులు భారీగా పెంపు- సమగ్ర నోటిఫికేషన్ విడుదల చేసిన విద్యాశాఖ

ముఖ్యమైన తేదీలు..

హాల్‌టికెట్ల డౌన్‌లోడ్: 15.05.2024 నుంచి.

టెట్-2024 పరీక్ష తేదీలు: 20.05.2024 - 03.06.2024.

పరీక్ష సమయం: ఉదయం 9 గం. - 11.30 గం. వరకు, మధ్యాహ్నం 2 గం.- సాయంత్రం 4.30 వరకు.

టెట్-2024 ఫలితాల వెల్లడి: 12.06.2024.

జూన్ 20 వరకు డీఎస్సీ దరఖాస్తుకు అవకాశం..

తెలంగాణలో 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి డీఎస్సీ-2024 నోటిఫికేషన్ వెలువడిన సంగతి తెలిసిందే. దీనికి సంబంధించిన ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మార్చి 4న ప్రారంభమైంది. డీఎస్సీకి ముందు టెట్ నిర్వహణ తప్పనిసరి అని కోర్టు ఆదేశించడంతో ఏప్రిల్ 2తో ముగియాల్సిన గడువును జూన్ 20 వరకు పొడిగించింది. ఇఖ జులై 17 నుంచి 31 వరకు టీఎస్ డీఎస్సీ నిర్వహించనున్న సంగతి తెలిసిందే.అయితే డీఎస్సీకి కూడా ఇప్పటి వరకూ పెద్దగా దరఖాస్తులు రాలేదు.

పోస్టులు పెరిగినా కొత్తగా వచ్చిన దరఖాస్తులు తక్కువగానే ఉన్నాయి. రాష్ట్రంలో టీచర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం డీఎస్సీని ప్రకటించింది. దీనికి కొత్తగా 37,700 దరఖాస్తులు మాత్రమే వచ్చాయి. గతేడాది 5,089 పోస్టుల భర్తీకి ఇచ్చిన నోటిఫికేషన్ కోసం 1.77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరు మళ్ళీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. దీంతో మొత్తం దరఖాస్తుల సంఖ్య 2.14 లక్షల మంది వరకు దరఖాస్తులు సమర్పించారు.

# నల్గొండలో త్రిముఖ పోటీ

నల్గొండ, ఏప్రిల్ 23నల్గొండ లోక్ సభ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. సిట్టింగ్ సీటును కాపాడుకునేందుకు కాంగ్రెస్ శ్రమిస్తుంటే మోదీ చరిష్మాతో గెలిచేందుకు బీజేపీ గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తుంది. ఈసారి గెలుపు మాదేనంటూ బీఆర్ఎస్ అంటోంది.నల్గొండ లోక్ సభా నియోజకవర్గంలో విజయం కోసం మూడు ప్రధాన రాజకీయ పార్టీలు సర్వ శక్తులు ఒడ్డుతున్నాయి. నల్గొండ లోక్ సభ నియోజకవర్గానికి ఇప్పటి వరకు 17 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. మొత్తంగా వామపక్షాలు 8 సార్లు, కాంగ్రెస్ 6, టీడీపీ 2, టీఆర్ఎస్ 1 సారి చొప్పున ఇక్కడ గెలిచాయి. ప్రస్తుత శాసన మండలి ఛైర్మన్ గా ఉన్న గుత్తా సుఖేందర్ రెడ్డి ఒకసారి టీడీపీ నుంచి మరో రెండు సార్లు (2009, 2014)లో కాంగ్రెస్ నుంచి మొత్తంగా మూడు సార్లు ఎంపీగా విజయం సాధించిన నేతగా రికార్డు నెలకొల్పారు. కాగా, ఈ సారి ఎన్నికల్లో ఈ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నుంచి కంచర్ల క్రిష్ణారెడ్డి, భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నుంచి మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పోటీ పడుతున్నారు. నల్గొండ ఎంపీ స్థానం కాంగ్రెస్ సిట్టింగ్ స్థానం కావడంతో తమ సీటును కాపాడుకునేందుకు కాంగ్రెస్ శ్రమిస్తోంది. మూడు పార్టీలు గెలుపు కోసం ప్రయత్నిస్తుండడంతో ఇక్కడ త్రిముఖ పోటీ ఏర్పడింది.నల్గొండ ఎంపీ స్థానాన్ని నిలబెట్టుకునేందుకు కాంగ్రెస్ తీవ్రంగానే శ్రమిస్తోంది. ఈ స్థానం నుంచి వరసగా గెలుస్తూ వస్తున్న కాంగ్రెస్ తెలంగాణ ఆవిర్భావం తర్వాత 2014, 2019 ఎన్నికల్లోనూ ఆ పార్టీ గెలిచింది. 2024 ఎన్నికల్లోనూ విజయం సాధించడంపై దృష్టి పెట్టింది. గత ఎన్నికల్లో ప్రస్తుత మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి ఎంపీగా విజయం సాధించారు. కాగా ఈ సారి పార్టీ సీనియర్ నాయకుడు కె.జానారెడ్డి పెద్ద కుమారుడు రఘువీర్ రెడ్డికి(ఐ టికెట్ లభించింది. నియోజకవర్గం పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆరింట కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గత ఏడాది అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచారు. సూర్యాపేటలో బీఆర్ఎస్ నుంచి జగదీష్ రెడ్డి విజయం సాధించగా, కోదాడ, హుజూర్ నగర్, మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, నల్గొండ ల్లో కాంగ్రెస్ గెలిచింది. దీంతో ఈ అంశం తమకు లాభిస్తుందని, కచ్చితంగా గెలిచి తీరుతామన్న ధీమాలో కాంగ్రెస్ ఉంది. అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి పలువురు స్థానిక నాయకులు ఆయా నియోజకవర్గాల నుంచి కాంగ్రెస్ లోకి వలస వెళుతున్నారు. దీంతో క్షేత్ర స్థాయిలో బలంగా తయారయ్యామన్న ధీమాలో ఆ పార్టీ ఉంది.బీజేపీ ఈ ఎన్నికల్లో నల్గొండ సీటును దక్కించుకుంటామన్న ఆశలో ఉంది. ఆ పార్టీ ముందు నుంచి తమ పార్టీలో ఉన్న నాయకులకు కాకుండా ఎన్నికల ముందే తమ పార్టీ తీర్థం పుచ్చుకున్న, బీఆర్ఎస్ నాయకుడు, హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి టికెట్ ఇచ్చింది. ఈ నియోజకవర్గంలో బీజేపీకి నామమాత్రంగా కూడా పట్టులేకున్నా, కేంద్రంలో ఈసారి మళ్లీ అధికారంలోకి వచ్చేది బీజేపీ అని, మోదీ మూడో సారి ప్రధాని అవుతారని ప్రచారం చేస్తూ.. మోదీ( చరిష్మాతో గట్టెక్కుతామన్న ధీమాలో ఉంది. 2014 ఎన్నికల్లో టీడీపీతో ఉన్న పొత్తులో భాగంగా ఈ సీటులో బీజేపీ పోటీ చేయలేదు. కాగా, 2019లో పోటీ చేసినా ఆ పార్టీకి వచ్చిన మొత్తం ఓట్లు కేవలం 52,709 మాత్రమే. కానీ, ఈ సారి పరిస్థితి మారిందని, మోదీ గాలి మరింతగా వీస్తోందని , కచ్చితంగా గెలుస్తామన్న ధీమాను వ్యక్తం చేస్తోంది. ఈ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో బీజేపీ 1991 లో మూడో స్థానంలో, 1996 లో రెండు స్థానంలో, 1998 ఎన్నికల్లో మూడో స్థానంలో, 2004ల ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచింది. 2004 ఎన్నికల్లో బీజేపీ ఏకంగా 4,23,360 ఓట్లు సాధించింది. తమ ఖాతాలో విజయాలు లేకున్నా బలమైన ఓటు బ్యాంకు ఉందని, ఈ సారి తమ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డితో విజమన్న గట్టి నమ్మకంలో బీజేపీ నాయకత్వం ఉంది.నల్గొండ లోక్ సభ స్థానంలో గెలిచి తీరాలన్న పట్టుదలతో బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. ఈ సీటును ఆ పార్టీ కీలకంగా భావిస్తోంది. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, భువనగిరి స్థానాల్లో బీఆర్ఎస్ 2014లో భువనగిరిలో విజయం సాధించింది. కానీ, ఆ పార్టీకి నల్గొండ దక్కకుండా పోయింది. ఈ సారి ఆ పార్టీ నుంచి నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల క్రిష్ణారెడ్డిని పోటీకి పెట్టింది. 2014 ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితం అయిన బీఆర్ఎస్ 2019 ఎన్నికల్లో రెండో స్థానానికి ఎగబాకింది. ఈ ఎన్నికల్లో విజయంపై ఆశలు పెట్టుకున్నా.. నియోజకవర్గం పరిధిలో ఏడు సెగ్మెంట్లలో కేవలం ఒక్క సూర్యాపేటలో మాత్రమే ఎమ్మెల్యే ఉండడం, అంతే కాకుండా దాదాపు అన్ని నియోజకవర్గాల్లో పార్టీ నుంచి కాంగ్రెస్( కు వెళ్లిపోతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుండడం ప్రతికూల అంశాలుగా ఉన్నాయి. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై, వారి పాలనపై ప్రజలకు భ్రమలు తొలిగాయి కాబట్టి ఈ సారి తమ పార్టీ వైపే మొగ్గు చూపుతారని భావిస్తోంది. నియోజకవర్గ పరిధిలో మిర్యాలగూడ నుంచి మాజీ సీఎం కేసీఆర్ 24వ తేదీన ప్రచార యాత్ర మొదలు పెట్టనున్నారు.

# హైదరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థి ఎవరు...

హైదరాబాద్, ఏప్రిల్ 23 త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయినప్పటికీ...... హైదరాబాద్ పార్లమెంట్ స్థానం కాంగ్రెస్ అభ్యర్థిపై సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈనెల 25 వరకు నామినేషన్ లు సమర్పించేందుకు గడువు ఉన్నప్పటికీ.....అభ్యర్థి ఎంపికపై చివరి నిమిషం వరకు ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడడం పాతబస్తీ కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తుంది. ఒకవైపు ప్రత్యర్థి పార్టీల అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేసి....ప్రచారంలో దూసుకుపోతుంటే కాంగ్రెస్ నుంచి పోటీ చేసేది ఎవరో అని ఇప్పటి వరకు తెలియకపోవడంతో హైదరాబాద్ లో మజ్లిస్, కాంగ్రెస్ ఒకటయ్యారా? ఆ సీటును మజ్లిస్ కే వదిలేశారా? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. గత 40 ఏళ్లుగా మజ్లిస్ పార్టీకి కంచుకోటగా ఉన్న ఈ స్థానంపై ఈసారి ఎలాగైనా తాము విజయం సాధించి 40 ఏళ్ల రికార్డును బ్రేక్ చేయాలని బీజేపీ భావిస్తుంది. బీజేపీతో పాటు ప్రధాన ప్రతిపక్ష బీఆర్ఎస్ సైతం ఈ స్థానం అభ్యర్థిని ముందే ప్రకటించింది. కమలం పార్టీ నుంచి ప్రముఖ సంఘ సేవకురాలు, విరించి హాస్పిటల్స్ అధినేత్రి కొంపల్లి మాధవి లత బరిలో దిగి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇక గులాబీ పార్టీ నుంచి ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ పోటీ చేస్తున్నారు. ఇక మజ్లిస్ పార్టీ నుంచి హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ నామినేషన్ బరిలో ఉండనున్నారు. అసదుద్దీన్ ఇప్పటికే తన నామినేషన్ సైతం దాఖలు చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థి ఎవరు అనేది నేటి వరకు కూడా స్పష్టత రాకపోవడం, పూటకో కొత్త పేరు వినిపిస్తుండడం పార్టీ శ్రేణులను ఆందోళనకు గురిచేస్తుంది.పార్లమెంట్ ఎన్నికలకు నామినేషన్ల గడువు ఈ నెల 25వ తేదీతో ముగియనుంది. 26న స్క్రూటీని, 29న ఉపసంహరణకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. ఇక మే 13న లోక్ సభ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నామినేషన్ దాఖలు అనంతరం ప్రచారానికి రెండు వారాలు గడువు కూడా లేకపోవడంతో కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఆందోళనకు గురవుతుంది. ఇప్పటికే హైదరాబాద్ లోక్ సభ పరిధిలో కార్యకర్తలు ఇతర పార్టీల వైపు చూస్తున్నారని ప్రచారం జరుగుతుంది. వీలైనంత త్వరగా పార్టీ అభ్యర్థిని ప్రకటించాలని ఏఐసీసీతో పాటు ఇటు సీఎం రేవంత్ రెడ్డిని సైతం కాంగ్రెస్ కార్యకర్తలు కోరుతున్నారు. ఇది పక్కకు పెడితే....హైదరాబాద్ లోక్ సభ స్థానంలో ఎంఐఎం, కాంగ్రెస్ మధ్య స్నేహపూర్వక పోటీనే ఉంటుందా? అనేది ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. గతంలో బీఆర్ఎస్ అధికారం ఉన్న సమయంలో మజ్లిస్ పార్టీ గులాబీ పార్టీ మధ్య స్నేహపూర్వక వాతావరణం కొనసాగింది. రాజకీయాలలో శాశ్వత శత్రువులు, మిత్రులు అంటూ ఎవరు ఉండరని కాంగ్రెస్ విషయంలోనూ అదే జరుగుతుందనే టాక్ బలంగా వినబడుతుంది. ఎంఐఎం తో దోస్తానా పలు రకాలుగా కాంగ్రెస్ పార్టీకి కలిసి వస్తుందని ఆ పార్టీ యోచిస్తున్నట్టు సమాచారం. పాతబస్తీలో మజ్లిస్ తో స్నేహపూర్వకంగా ఉంటే ఆ ప్రభావం మైనారిటీ ఓటర్లపై పడి రాష్ట్రంలో ఇతర నియోజకవర్గంలో ఉన్న మైనార్టీ ఓట్లు తమకు కలిసి వస్తాయని కాంగ్రెస్ ఆలోచిస్తుంది. చివరి నిమిషం వరకు అభ్యర్థి ఎంపికపై సస్పెన్స్ ఉంచిన కాంగ్రెస్.....బలమైన అభ్యర్థిని నిలబెట్టి మజ్లిస్ పార్టీకి గట్టి పోటీ ఇస్తుందా? లేక నామమాత్రంగా అభ్యర్థిని పెట్టి మజ్లిస్ కు సహకరిస్తుందా? అనేది వేచి చూడాలి.ఒకవైపు నామినేషన్ దాఖలు గడువు సమీపిస్తుండగా..... హైదరాబాద్ లోక్ సభ స్థానానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని ప్రకటించకపోవడంతో నెలకొన్న సస్పెన్స్ కు తెర ఎప్పుడు దించుతారా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు ఎంతో మంది పోటీ పడుతున్నారు. హైదరాబాద్ డీసీసీ అధ్యక్షుడు వలీవుల్ల అలీ మస్కతి బరిలో ఉంటారని అప్పట్లో జోరుగా ప్రచారం జరిగింది. అయితే పలు కారణాలవల్ల అలీ మస్కతి పోటీలో ఉండేందుకు నిరాకరిస్తున్నారని ప్రచారం సాగుతోంది. వీరితో పాటు సుప్రీంకోర్టు న్యాయవాది సహనాజ్, మాజీ క్రికెటర్ అజారుద్దీన్, స్టార్ టెన్నిస్ ప్లేయర్ సానియా మీర్జా పేర్లు పార్టీ పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇక్కడ ఎంఐఎంకు బలమైన అభ్యర్థిని బరిలోకి దించకపోతే డిపాజిట్ కూడా గల్లంతయ్యే ప్రమాదం లేకపోలేదు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం, కనీస పోటీ ఇవ్వలేని అభ్యర్థిని బరిలో దింపితే దాని ప్రభావం పార్టీ పై పడుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మొత్తానికి హాట్ సీట్ గా మారిన హైదరాబాద్ లోక్ సభ నుంచి కాంగ్రెస్ తరపున పోటీ చేసేది ఎవరో తెలియాలంటే మరి కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# రేవంత్ ముందు బిగ్ టాస్క్

హైదరాబాద్, ఏప్రిల్ 23 పార్లమెంట్ ఎన్నికల వేళ తెలంగాణ రాజకీయాలు మరోసారి హాట్ హాట్ గా సాగుతున్నాయి. గతేడాది చివర్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విక్టరీని అందుకుంది కాంగ్రెస్. దీంతో తెలంగాణలో రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోయాయి. తెలంగాణలో తొలిసారిగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్? బలమైన శక్తిగా తయారయ్యే పనిలో పడింది. అయితే ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాల్లో గెలిచి తిరుగులేని శక్తిగా నిలవాలని చూస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే? ఈ ఎన్నికల్లోనూ రేవంత్ రెడ్డి. కీలకంగా మారారు.మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 64 స్థా?నాల్లో విజయం సాధించింది. మేజిక్ ఫిగర్ దాటి దగ్గరగా ఉండటంతో? రేవంత్ సర్కార్ కొనసాగింపుపై అనేక అభిప్రాయాలు, విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రాబోయే పరిస్థితులను ముందుగానే అంచనా వేసిన కాంగ్రెస్?. ఆపరేషన్ ఆకర్ష్ కు తెరలేపింది. గతంలో పార్టీని వీడిన కీలక నేతలను తిరిగి రప్పించటంలో సక్సెస్ కావటంతో పాటు?. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై కూడా గురి పెట్టింది. ఇప్పటికే ముగ్గురు ఎమ్మెల్యేలకు కండువా కప్పేసింది. మరికొందరూ కూడా లైన్ లో ఉన్నారంటూ?. సీఎంతో సహా ముఖ్య నేతలు చెబుతున్నారు. మరోవైపు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తనతో టచ్ లో ఉన్నారంటూ? ఇటీవలే కేసీఆర్ చేసిన వ్యాఖ్యలతో మరింత అప్రమత్తమైంది కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం.ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అతిపెద్ద సవాల్ గా మారాయి. అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ విజయంలో కీలక పాత్ర పోషించిన ఆయన? అధికారంలోకి తీసుకొచ్చేందుకు కృషి చేశారు. ఫలితంగా ఆయనకు సీఎం పీఠాన్ని ఇచ్చింది కాంగ్రెస్. అయితే ఎంపీ ఎన్నికల్లోనూ మెజార్టీ సీట్లలో గెలిచి? సత్తా చాటాలని భావిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. అభ్యర్థుల ఎంపికలోనూ ఆయన కీలకంగా పని చేశారు. మెజార్టీ స్థానాల్లో ఆయన సూచించిన వారికే స్థానాలు దక్కాయి. దీంతో ఆయా అభ్యర్థుల గెలుపు బాధ్యతలు కూడా ఓ రకంగా రేవంత్ రెడ్డే తీసుకున్నట్లు అయింది. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పలువురు నేతలను తీసుకోవటమే కాకుండా? ఎంపీ టికెట్లు కూడా ఇచ్చారు. దీంతో ఆయా స్థానాల్లో విజయం రేవంత్ రెడ్డికి అతిపెద్ద సవాల్ గా మారిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా..ప్రస్తుతం అధికారంలో ఉండటంతో ఈ ఎన్నికల్లో 12కిపైగా స్థానాలను ఆశిస్తోంది కాంగ్రెస్. అయితే చాలాచోట్ల త్రిముఖ పోరు కనిపిస్తోంది. విజయం అంతా సులభంగా వచ్చేలా కనిపించటం లేదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓ వైపు బీజేపీ బలమైన పోటీదారుడిగా ఉండటంతో పాటు కేసీఆర్ కూడా జనాల్లోకి వెళ్తున్నారు. మోదీ మ్యానియాతో మెజార్టీ సీట్లను కొట్టాలని కమలదళం చూస్తుండగా?. మెరుగైన స్థానాలను గెలిచి ప్రధాన పార్టీలకు సవాల్ విసరాలని బీఆర్ఎస్ చూస్తోంది.రాష్ట్రంలో ఉన్న 17 పార్లమెంట్ స్థానాల్లో హైదరాబాద్ మినహా మిగతా స్థానాల్లో పోటీ ఆసక్తికరంగా మారింది. ఇందులో రెండు మూడు చోట్ల కాంగ్రెస్ కు వన్ సైడ్ గా ఉన్నప్పటికీ? మిగతా స్థానాల్లో విజయం కోసం గట్టిగా కష్టపడాల్సిన అవసరం ఉంటుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దీంతో ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓ రకంగా రేవంత్ రెడ్డికి సవాల్ గా మారాయనే చెప్పొచ్చు. మెజార్టీ సీట్లలో పార్టీని గెలిచి? అధినాయకత్వం వద్ద రేవంత్ రెడ్డి మరోసారి సక్సెస్ను కొడతారా లేదా అనేది టాక్ ఆఫ్ ది పాలిటిక్స్ గా మారింది?!

# గాలి దుమారానికి కుప్పకూలిన వంతెన గడ్డర్స్

పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామంలో మానేరు నదిపై నిర్మించిన బ్రిడ్జి గాడార్స్ అర్ధరాత్రి గాలిదుమారానికి కూలిపోయింది. ఓడేడు నుండి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా టేకుమట్ల మండలం గర్మిళ్ళపల్లి గ్రామాల మధ్య రాకపోకలకు మానేరునది పై 2016 ఆగస్టు నెలలో 49 కోట్లతో బ్రిడ్జి నిర్మాణంలో కొద్దిరోజులు పనులు కొనసాగా బ్రిడ్జి నిర్మాణం ఎస్టిమేషన్ ఎక్కువ కావడంతో పనులను నిలిపివేశారు. బ్రిడ్జి నాసిరకం పనుల వల్ల కుప్పకూలిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.మానేరునది పై నిర్మాణ పనులకు శంకుస్థాపన అయి 9 సంవత్సరాలు కావస్తున్నా అసంపూర్తిగా బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఇప్పుడు అర్ధరాత్రి ఇలా కూలడంతో బిర్జ్ నిర్మాణం కోసం ఏర్పాటుచేసిన తాత్కాలిక రోడ్డుపై ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామస్తులు ఆరోపించారు.

# వరంగల్ ఎయిర్ పోర్టు... సర్వే కు అంతా రెడీ

వరంగల్, ఏప్రిల్ 23 రంగల్ ప్రాంతీయ విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి ఎట్టకేలకు ముందడుగు పడింది. ప్రాథమిక భూ సర్వే కోసం ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) కసరత్తు ప్రారంభించింది. కొన్నాళ్లుగా విమానాశ్రయ ఏర్పాటుపై కదలిక లేకపోవడంతో.. నీలినీడలు కమ్ముకున్నాయి. ఈ నేపథ్యంలో ఏఏఐ కసరత్తు ప్రారంభిస్తుండడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. గతేడాది రాష్ట్ర ప్రభుత్వం అదనపు భూమి కేటాయించడంతో ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన హెలికాప్టర్లు కూడా క్షేత్రస్థాయిలోని పరిస్థితులను పరిశీలించాయి. రాష్ట్రంలో ఆరు చోట్ల ప్రాంతీయ విమానాశ్రయాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. ఈ మేరకు కేంద్రాన్ని కూడా కోరింది. మామునూరు(వరంగల్), ఆదిలాబాద్, బసంత్ నగర్(పెద్దపల్లి), జక్రాన్‌పల్లి(నిజామాబాద్), కొత్తగూడెం, గుడిబండ(మహబూబ్‌నగర్) లను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించింది. ఈ మేరకు 2019లో ఏఏఐ ప్రాథమిక అధ్యయనం నిర్వహించి 6 చోట్ల నిర్మాణాలకు సుముఖత వ్యక్తం చేసింది. అనంతరం ఇది కాగితాలకే పరిమితమైంది. వరంగల్ విమానాశ్రయాన్ని తొలుత చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి.. ఈ మేరకు కేంద్రానికి తెలియజేసింది. ప్రస్తుతం వరంగల్ ఎయిర్ స్ట్రిప్ పరిధిలో 706 ఎకరాలు ఉన్నాయి. ప్రాంతీయ విమానాశ్రయంగా తొలిదశ అభివృద్ధికి కనీసం 400 ఎకరాలు కావాలని ఏఏఐ పేర్కొంది. అందులో భాగంగానే 253 ఎకరాలు కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 10న రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్‌లోని జీఎంఆర్ విమానాశ్రయంతో పాటు రక్షణ శాఖ నుంచి కూడా అనుమతి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. దశాబ్దాల కిందటే వరంగల్‌లో ఎయిర్ ఫీల్డ్ ను నిర్మించారు. అత్యవసర పరిస్థితుల్లో, ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అథారిటీ పైలెట్ల శిక్షణకు దీన్ని వినియోగిస్తున్నారు. తాజాగా ప్రధాని పర్యటన సందర్భంగా ఆ ఎయిర్ ఫీల్డునే అధికారులు ఉపయోగించారు. దీన్ని పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువస్తే మరింత ఉపయక్తంగా ఉంటుదని భావించిన రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు చర్యలు చేపడుతోంది. ఇది శంషాబాద్‌లోని జీఎంఆర్ విమానాశ్రయానికి 145 కిలో మీటర్లు దూరంలో ఉంది. విజయవాడ సమీపంలోని గన్నవరానికి 200, నాగ్‌పూర్‌కు 357, విశాఖపట్నానికి 385 కిలో మీటర్లు దూరంలో ఉంది. జీఎంఆర్ ఎయిర్‌పోర్టు నిర్మాణం సందర్భంగా 150 కిలో మీటర్లు పరిధిలో మరో విమానాశ్రయం అభివృద్ధి చేయకూడదన్న నిబంధన ఉంది. దీంతో వరంగల్ విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించి జీఎంఆర్ అనుమతి తప్పనిసరి అయింది. వరంగల్‌లో విమానాశ్రయ నిర్మాణానికి సంబంధించిన నిర్ణయం కేసీఆర్ సర్కార్‌ది. దీనిపై రేవంత్ సర్కారు ఎటువంటి నిర్ణయం తీసుకుంటుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. భూ కేటాయింపునకు సంబంధించిన ఉత్తర్వులు నేపథ్యంలో ఏఏఐ ఇటీవల క్షేత్రస్థాయిలో పరిశీలన కూడా చేపట్టింది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తు సమాచారం కూడా లేదని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దీనిపై ఎలా వ్యవహరిస్తుందన్న ఆసక్తి సర్వత్రా నెలకొంది. విమానాశ్రయం అభివృద్ధి చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వం కనీసం రూ.750 కోట్ల వరకు చెల్లించాల్సి ఉన్నట్టు చెబుతున్నారు. లోకసభ ఎన్నికల తరువాత దీనిపై స్పష్టత వస్తుందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

# తస్లీమామహమ్మద్‌బంధువులఇళ్లలో ఏసీబీ సోదాలు

మహబూబాబాద్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో గత నెల 22న లంచం తీసుకుంటూ అవినీతి నిరోధకశాఖ అధికారులకు చిక్కిన సబ్రిజిస్ట్రార్ తస్లీమ మహ్మద్ ఇంట్లో అధికారులు తాజాగా మరోసారి తనిఖీలు నిర్వహించారు. ఆమె ప్రస్తుతం రిమాండ్లో ఉన్నారు. ఆమెపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు ఆరోపణలు రావడంతో.. హనుమకొండ కాకతీయ కాలనీలోని ఆమె ఇంటితో పాటు బంధువులు, స్నేహితుల ఇళ్లలో తనిఖీలు చేసినట్లు అనిశా వరంగల్ రేంజ్ డీఎస్పీ సాంబయ్య తెలిపారు. ఈ సందర్భంగా గుర్తించిన ఆస్తుల విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం రూ.2.94 కోట్లు, మార్కెట్ విలువ ప్రకారం రూ.10 కోట్లకు పైగా ఉంటుందని వివరించారు.

## నామినేషన్ దాఖలు చేసిన రంజిత్ రెడ్డి

రంగారెడ్డి ఎన్నికల వేడి మొదలైంది చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి రంజిత్ రెడ్డి రాజేంద్రనగర్ రిటర్నింగ్ కార్యాలయంలో తన నామినేషన్ వేశారు. రాజేంద్రనగర్ రిటర్నింగ్ కార్యాలయంలోరంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ నామినేషన్ పత్రాలు అందజేశారు.

## జగనన్న ప్రజా సంక్షేమ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చి వైస్సార్సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించండి

### - పరవాడ మండల,గ్రామ ప్రజలకి వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు చుక్క రాము నాయుడు పిలుపు



పరవాడరాష్ట్రములో వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత అమలు చేసిన నవరత్నాలు పథకాలుతో పరవాడ మండలంలో ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి నవరత్నాలు పథకాలు వర్తించి ఏదో ఒక విధంగా ప్రభుత్వం నుంచి లబ్దిపొంది ఉన్నారని మండలంలో పార్టీలతో సంబంధం లేకుండా నిస్వార్థముగా గ్రామ సచివాలయం వ్యవస్థ ద్వారా ప్రజా సోలభ్యం కోసం ప్రతి గ్రామంలో గ్రామ వాలంటీరిలను నియమించి పై నుంచి ఎటువంటి సిపార్సులు లేకుండా నిజమైన పథకాల అర్హులు గుర్తించి వాళ్ళలలో ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహనరెడ్డికి మాత్రమే దక్కిందని చుక్క రాము నాయుడు ప్రతికా ప్రకటనలో తెలిపారు.మళ్ళీ ఇలాంటి నిజాయితీ గల ప్రభుత్వం కావాలి అంటే వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అన్నం రెడ్డి అదీప్ రాజ్ కి,ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాలనాయుడుకి ప్రజా మద్దతు తెలిపి మళ్ళీ వైస్సార్సీపీ ప్రభుత్వం వచ్చే విధంగా ప్రతి కార్యకర్త, ప్రజలు, నాయుకులు కృషి చెయ్యాలని మండల వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు,పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రామునాయుడు పిలుపునిచ్చారు.

గత ప్రభుత్వాలు కాలంలో ప్రభుత్వ పథకాలుకు ఇంత మంది లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం నుంచి సంక్షేమ ఫలాలు పొందడం అనేది తన రాజకీయ అనుభవంలో ఇదే మొదట సారిగా చూస్తున్నాని అన్నారు.పరవాడ గ్రామం వరకే తీసుకొంటే ప్రభుత్వం పథకాలు ద్వారా వైస్సార్ చేయూత కింద 18,750 చొప్పున ఈ 5 ఏళ్లలో 403 మంది లబ్ధిదారులు 2 కోట్ల 91 లక్షలు లబ్ది పొందారు వైస్సార్ సున్నా వడ్డీ కింద గ్రామంలో 117 డ్వాక్రా గ్రూపులకు గాను 5 ఏళ్లలో 67 లక్షలు ఇచ్చారు జగనన్న అమ్మవడి పథకం కింద గవర్నమెంట్ స్కూల్లలో చదువుతున్నా పిల్లల తల్లుల అకౌంట్లో ఈ 5 సంత్సరాల కాలంలో 15000 చొప్పున 698 మంది అర్హులు అయ్యిన వాళ్ళకి 3 కోట్ల 35లక్షలు జమ చేశారు వైస్సార్ వాహన మిత్ర కింద ఆటో ఓనర్స్ కి 10,000 చొప్పున 5 ఏళ్ళ వైస్సార్సీపీ ప్రభుత్వ పరిపాలన కాలంలో 57 మందికి 24 లక్షలు విడుదల చేసింది గ్రామంలో వైస్సార్ రైతు బోరసా పథకం కింద 13,500 చొప్పున ఈ 5 సంత్సరాల కాలంలో 702 మంది అర్హులు అయ్యిన రైతన్నలకి 4 కోట్ల 32 లక్షలు విడుదల చేసారని అలాగే జగనన్న ఇండ్ల పట్టాలు పథకం కింద ఎటువంటి రికమేండ్లు లేకుండానే 239 మందికి ఒకే సారి ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇళ్ల నిర్మాణానికి 4 కోట్ల 30 లక్షలు హోసింగ్కి ఖర్చు పెట్టారని పట్టాలు పొందిన ఆ పట్టాలను లబ్ధిదారుల పేరు మీద రిజిస్ట్రేషన్ చేసి మరి ఇచ్చారని గ్రామంలో వైస్సార్ పింఛన్ పథకం కింద 812 మందికి 3000 ప్రతి నెల పింఛన్ పొందితున్నారని వైస్సార్ రైస్ కార్డ్స్ కి 1700 మంది వరకు అర్హులు అయ్యి ఉన్నారు అని ఇలా చెప్పుకొంటే పోతే గ్రామంలో ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం కింద లబ్దిపొంది ఉన్నారని ఇవే కాకుండా గ్రామంలో గ్రామ సచివాలయలు, ప్రభుత్వ స్కూల్లు,అంగన్వాడీ స్కూల్లు,ప్రభుత్వ హాస్పిటల్లు,రైతు భోరోసా కేంద్రలు ఇలా అన్ని సెక్టర్స్లో అభివృద్ధి చేసి చూపించిన ఘనతా వైస్సార్సీపీ ప్రభుత్వం సీఎం జగన్మోహనరెడ్డి కి మాత్రమే దక్కింది అని వైస్సార్సీపీ సీనియర్ నాయకుడు, పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు అన్నారు.

ప్రభుత్వం పరిపాలన మీద, నాయుకులు మీద ఎవ్వరు ఎన్నీ బురదజెల్లే మాటలు మాట్లాడిన గ్రామ స్థాయిలో వైస్సార్సీపీ చాలా బలంగా ఉందని కొంతమంది నాయుకులు ఈ ఐదు సంత్సరాలు అధికారాన్ని అనుభవించి తమ స్వార్ధ రాజకీయాలు కోసం కళ్లబోళ్ళు కబుర్లు చెప్పుతూ పార్టీకి వెన్నుపోటు పొడిచి భయటకి వెళ్ళిపోయిన గ్రామ స్థాయిలో కానీ మండల స్థాయిలో కానీ పార్టీకి వచ్చే నష్టం ఏమి లేదని ప్రజలు అంతా తమ పార్టీ వైపు ఉన్నారని ఈ ప్రజా ప్రభుత్వంకి ప్రజలే స్టార్ క్యాంపనియర్గా ఉన్నారని వాళ్లే వైస్సార్సీపీకి బలం,బలగం అని వచ్చే ఎన్నికలలో మళ్ళీ రాష్ట్రములో వైస్సార్సీపీ ప్రభుత్వం రావడం అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడు, పెందుర్తిలో ఎమ్మెల్యేగా అన్నంరెడ్డి అదీప్ రాజ్ గెలవడం ఖాయం అని మళ్ళీ రాష్ట్రములో నవరత్నాల పథకాలు అమలు ముందుకు నడుస్తుందని వైకాపా సీనియర్ నాయకుడు పరవాడ మాజీ సర్పంచ్ చుక్క రాము నాయుడు ఆశభావం వ్యక్తం చేశారు.

# యువత చరిత్ర తెలుసుకోవాలి

## పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

హైదరాబాద్ సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చింది కాబట్టి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యిండని పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి అన్నారు. అందుకే కేసీఆర్, ఆయన కుటుంబం ఎదిగింది. ఇందిరా గాంధీ కుటుంభం దేశం కోసం ఎన్నో త్యాగాలు చేశారు. ఇందిరా గాంధీ చిన్న వయస్సు లోనే స్వాతంత్ర్య పోరాటం లో 6 సంవత్సరాలు జైలు జీవితం గడిపింది. దేశం కోసం జైలు జీవితం గడిపిన చరిత్ర నరేంద్ర మోడీ, కేసీఆర్ కు ఉందా? కేసీఆర్ ఒక్క రోజుకే గిల గిల కొట్టుకుండు. కాంగ్రెస్ పార్టీ దేశానికి రాష్టానికి ఏమి చేసిందని బీజేపీ నేతలు, బీఆర్ ఎస్ నాయకులు మాట్లాడుతున్నారు. ఇందిరా గాంధీ 16సంవత్సరాలు ప్రధానిగా ఉండి దేశంలో, ఉమ్మడి రాష్ట్రంలో ని దళితులకు ప్రభుత్వ భూములను పంచి పెట్టిందని అన్నారు.

అప్పుడు బ్యాంక్ లు ధనికులు మాత్రమే అందుబాటులో ఉన్నవి. ఇందిరా గాంధీ పేదలను దృష్టిలో ఉంచుకుని బ్యాంక్ లను జాతీయం చేసింది, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్ట,నివసించడానికి ఇల్లు నినాదంతో ఇందిరమ్మ ఇండ్లు కట్టించింది. ఇందిరా గాంధీ బీహెచ్ఈఎల్ ,ఐడిపిఎల్, హెచ్ఏఎల్, హెచ్ఎమ్ టి, బిడిఎల్, హెచ్ సిఎల్, డిఆర్డీఎల్,సీఎస్ ఐఆర్,మిదాని,ప్రాగా లాంటి జాతీయ సంస్థలను స్థాపించింది. యువకులు భజరంగ్ దళ్ పాటలకు స్టెప్పులేయడం కాదు చరిత్ర గురించి తెలుసుకోవాలని అన్నారు.

# ఇంటి-ఇంటికి తెలుగుదేశం

**యువగళం నిధి కింద 20లక్షల ఉద్యోగాలు, ఉద్యోగం రానివారికి నెలకు 3000 నిరుద్యోగ భృతి**

**మంత్రాలయం ఉమ్మడి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్. రాఘవేంద్ర రెడ్డి సోదరులు ఎన్.రామకృష్ణ రెడ్డి , సతీష్ నాయుడు, సురేష్ నాయుడు**



కౌతాళం మండలం పరదిలో కుంటనహల్ గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం సందర్భంగా మంత్రాలయం ఉమ్మడి తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారి సోదరులు ఎన్.రామకృష్ణ రెడ్డి ,తెలుగుయువత సతీష్ నాయుడు,సురేష్ నాయుడు,బిజెపి మండల అధ్యక్షుడు హనుమంతు గౌడ్,జనసేన నాయకులు మరియు కురువ వీరేష్ ప్రతి ఇంటికి ఆరు గ్యారెంటీల గురించి వివరించారు. యువనాయకులు ఎన్.రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ 20 లక్షల యువతకు ఉద్యోగ అవకాశాలు ఉద్యోగం రానివారికి మూడు వేల నిరుద్యోగ భృతి ఇవ్వడం ఒక్క నారా చంద్రబాబునాయుడు, సాధ్యమంటూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో టీడీపీ బిజెపి జనసేన మండలం నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



మేడ్చల్ ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధి హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి ఉప్పల్ చెరువు కట్టపై రోడ్డు ప్రమాదం జరిగింది.ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుడి ద్విచక్ర వాహనం స్కిడ్ అయి రోడ్డుపై పడిపోగా వెనుక నుండి వస్తున్న ఆర్టీసీ బస్సు యువకుడి తలపై నుండి వెళ్లడంతో యువకుడు అక్కడికక్కడే మృ చెందాడు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుని వివరాలు తెలియాల్సి ఉంది.

## అట్టహాసంగా వీర హనుమాన్ విజయ యాత్ర

హైదరాబాద్ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని భజరంగ్ దళ్ , విశ్వ హిందు పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్రలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి , ఎమ్మెల్యే రాజా సింగ్ , మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ వి.హెచ్.పి జాతీయ నాయకులతో కలిసి యాత్రను గౌలిగూడా రామమందిర్ నుండు జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు రామమందిరంలో హనుమంతుడికి యజ్ఞము , ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు , హనుమాన్ భక్తులు కాషాయ జెండాలను చేతబట్టి శుభయాత్రకు తరలి వచ్చారు. ఈ శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ఈస్ట్ జోన్ డీసీపీ రావుల గిరిధర్ రావు ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పటు చేశారు. ఎండలు అధికంగా ఉండటంతో శభయాత్రలో పాల్గొనే భక్తులకు అడుగడుగునా స్వచ్ఛంద సంస్థలు నిర్వాహకులు ... చల్లటి నీరు , మజ్జిగ , అల్పాహారం అందిస్తున్నారు. ఈ యాత్ర జై శ్రీరామ్ , జై భోలో హనుమాన్ కు జై అనే నినాదాలతో ముందుకు సాగింది.

## హనుమాన్ జయంతి బైక్ ర్యాలీ

హైదరాబాద్ పాతబస్తీ హనుమాన్ జయంతి సందర్భంగా గౌలిపుర డివిజన్ లోని నరేంద్ర స్పోర్ట్స్ కాంప్లెక్స్ నుంచి విశ్వహిందూ పరిషత్. మరియు బజరంగ్దళ్ ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ బైక్ ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య హాజరై ప్రత్యేక పూజ నిర్వహించిన అనంతరం జండా ఊపి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ శోభాయాత్రలో నలుమూలల నుండి వేలాది మంది భక్తులు యువకులు కాషాయం జెండాలు చేతిలో పట్టుకొని జైశ్రీరామ్ జై జై శ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ బ్యాండ్ మేళాలు డీజే పాటలతో నృత్యాలతో శోభాయాత్ర కన్నుల పండుగగా సాగింది. ఈ శోభాయాత్ర సందర్భంగా పాతబస్తీలో నీ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరకుండా సౌత్ జోన్ డిసిపి సాయి చైతన్య ఆధ్వర్యంలో అడుగడుగున సీసీ కెమెరాలతో శోభాయాత్ర కదలికలను పరిశీలిస్తూ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ షేక్ జహంగీర్ .ఛత్రినాక ఏసిపి సిహెచ్ చంద్ర శేఖర్ తదితర ఉన్న త అధికారులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంకా తెలని ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి

ఖమ్మం లోక్ సభ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్ది విషయం ఇంకా తేలలేదు. ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామ్ రెడ్డి తరుపున రెండు సెట్లు నామినేషన్ కాంగ్రెస్ నేతలు వేసారు. మాజీ ఎంపీ రామసహాయం సురేందర్ రెడ్డి తనయుడు రఘురామ్ రెడ్డి. రఘురామ్ రెడ్డి మంత్రి పొంగులేటికి వియ్యంకుడు. రఘురామ్ రెడ్డి తరుపున నామినేషన్ అయన బంధువులు నూకల నరేష్ రెడ్డి,బొర్రా రాజశేఖర్, స్వర్ణకుమారి, నిరంజన్ రెడ్డి, కోటా రాంబాబు వేసారు. ఎన్నో మలుపులు తిరిగిన కాంగ్రెస్ అభ్యర్థి విషయం చివరకు కొలిక్కి వచ్చి మళ్ళీ స్థానికేతరునికే పట్టం అధిష్టానం కట్టింది. కాంగ్రెస్ అధిష్టానం రఘురామ్ రెడ్డి పేరు బహిరంగ ప్రకటన మాత్రమే మిగిలింది

## కూటమి ర్యాలీని అడ్డుకున్న పోలీసులు

గుడివాడ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వెనిగండ్లరాము నామినేషన్ ర్యాలీలో పోలీసుల ఓవర్ యాక్షన్ ప్రదర్శించారు. బొమ్మరిల్లు సెంటర్ వద్ద వెనిగండ్లరాము ర్యాలీని అడ్డుకున్నారు. ర్యాలీ ముందుకు సాగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసారు. ముందస్తు అనుమతి రూట్ మ్యాప్ ప్రకారం సాగుతున్న ర్యాలీ అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలో పోలీసులు,కూటమి నేతల మధ్య వాగ్వివాదంజరిగింది. పోలీసులు ర్యాలీ అడ్డుకోవడంపై కూటమి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## హనుమాన్ విజయ దినోత్సవంలో పాల్గొన్న ఈటల

సికింద్రాబాద్ హనుమాన్ విజయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మోండా మార్కెట్ పెరుమాళ్ వెంకటేశ్వర దేవాలయం వద్ద శివాజీ నగర్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, మోండా మార్కెట్ కార్పొరేటర్ కొంతం దీపిక హాజరయ్యారు. ఈటెల రాజేందర్ భక్తులకు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అనంతరం పార్టీలో చేరిన కోనేరు బావి ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలకు ఈటల రాజేందర్ కాషాయ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ మల్కాజ్గిరి లో కాషాయ జెండా ఎగురవేసేందుకు ప్రతి ఒక్కరూ బూత్ స్థాయిలో కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలందరికీ హనుమాన్ విజయోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## శంషాబాద్ హనుమాన్ శోభాయాత్రలో పాల్గొన్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి

శంషాబాద్ చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని రాజేంద్రనగర్నియోజకవర్గంలోనిశంషాబాద్ లో నిర్వహించిన శోభాయాత్రలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేవెళ్ల ప్రజలకు హనుమాన్ జయంతి శు భాకాంక్షలు తెలియజేశారు. యువతలో భక్తి భావం పెరగడం దేశ ఐక్యతకు చిహ్నమని ఆయన చెప్పారు. 15 ఏళ్లుగా శంషాబాద్ లో శోభాయాత్ర నిర్వహిస్తున్న స్థానిక యువకులను కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభినందించారు. అయితేఓవైపు యువకుల్లో భక్తి భావం పెరుగుతుండగా.కొందరు దుర్మార్గులు తమ స్వార్థ ప్రయోజనాల కోసంహనుమాన్,గుడినికూల్చి వేయడాన్ని ఆయనతప్పుపట్టారు. చిన్ని పెద్దలతో సంస్కృతి కార్యక్రమాలు చేపట్టారు. ఈకార్యక్రమంలోరాజేంద్రనగర్నియోజకవర్గ బీజేపీనాయకులు,కార్యకర్తలు,కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## వాలంటీర్లపై హైకోర్టు కీలక ఆదేశాలు

అమరావతి వాలంటీర్లపై ఏపీ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకూ ఎంతమంది వాలంటీర్లు రాజీనామా చేశారో వివరాలు ఇవ్వాలని కోరింది. రాజీనామాలు ఎంత మంది చేశారు? ఎంతమంది వాలంటీర్లు రాజీనామా చేయకుండా ఉన్నారో తెలపాలని కోరింది. ఈ మేరకు ఎన్నికల కమిషన్ కు ఏపీ హైకోర్టు ఆదేశించింది.వాలంటీర్ల రాజీనామాలను ఆమోదించవద్దని, ఎన్నికల కమిషన్ వారు ఎన్నికల విధుల్లో పాల్గొనకూడదని ఆదేశించడంతోనే వాలంటీర్లు కావాలని రాజీనామాలు చేస్తున్నారన్న పిటీషన్ పై విచారణ జరిగింది. అధికార పార్టీకి మేలు చేకూర్చడానికే వాలంటీర్లు రాజీనామా చేస్తున్నారని కూడా పిటీషనర్ తరుపున న్యాయవాది వాదించారు. వారు ఎన్నికల్లో ప్రభావం చూపే అవకాశముందని, యాభై ఇళ్లకు ఒక వాలంటీర్ కాబట్టి వారి ప్రభావం ఉండనుందని, వారి రాజీనామాలను ఆమోదించవద్దంటూ ఆదేశాలు జారీ చేయాలని పిటీషనర్ కోరారు. తదుపరి విచారణను హైకోర్టు వాయిదా వేసింది

## ప్రచారంలో దూసుకుపోతున్న మోహిత్ రెడ్డి

చంద్రగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. తన నియోజకవర్గంలో యువతతో కలిసి బైక్ ర్యాలీలో పాల్గొంటూ, ఇంటింటికి వెళ్లి ప్రచారం ముమ్మరం చేశారు. ప్రచారంలో మంచి స్పందన వస్తుందని,, మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డినీ గెలిపించుకోవాలన్న ఆశతో రాష్ట్ర ప్రజలు ఉన్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు,ముఖ్యమంత్రి జగన్మోహన్ అందించిన సంక్షేమ పథకాలతో మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గెలుస్తారన్నారు. టిడిపి ఎన్ని మాయమాటలు చెప్పిన చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు వైసిపి వెంట ఉన్నారనీ,అత్యధిక మెజార్టీ తో గెలుస్తామని స్పష్టం చేశారు.

### పనివాళ్లే యజమానిని ముట్టు బెట్టారు

సిద్దిపేట జగదేవపూర్ లో నిన్న జరిగిన చికెన్ సెంటర్ ఓనర్ మహిపాల్ రెడ్డి (42) హత్య కేసులో పోలీసులు పురోగతి సాధించారు. చికెన్ సెంటర్ లో పని చేసే వ్యక్తులే హత్య చేసినట్టు సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించారు. ఓనర్ ని షాపు లోపలికి పిలిచి డబ్బుల కోసమే హత్య చేసినట్టు పోలీసుల అనుమానం. హత్య చేసిన తర్వాత నిందితులు సీసీ కెమెరాల ధ్వంసం చేసి పారిపోయారు. పోలీసులు నిందితుల కోసం గాలిస్తున్నారు.

# సినిమా





## ‘సుడిగాడు 2’ కథ నేనే రాస్తున్నా




అల్లరి నరేష్ నటించిన ‘సుడిగాడు’ చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.స్పూఫ్, కామెడీ సన్నివేశాలతో 2012లో వచ్చిన ఈ సినిమా.. అందరినీ ఆకట్టుకుంది. భీమినేని శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ సినిమాకు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రచయితల్లో ఒకరిగా పనిచేశాడు. అప్పట్లో సుడిగాడు సినిమాను రూ.7 కోట్లు పెట్టి తీస్తే.. ఏకంగా రూ.32 కోట్లు వసూలు చేసింది. ఆ బ్లాక్ బస్టర్ సినిమాకు కొనసాగింపుగా సుడిగాడు 2 వస్తుందని హీరో అల్లరి నరేష్ చెప్పాడు. అల్లరి నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం ‘ఆ ఒక్కటీ అడక్కు’. ఈ సినిమా ట్రైలర్ సోమవారం విడుదల అయింది. ట్రైలర్ విడుదల సందర్భంగా అల్లరి నరేష్ మాట్లాడుతూ.. సుడిగాడు 2 వస్తుందని తెలిపాడు. ‘నా కెరీర్‌లో ఆల్ టైం బ్లాక్ బస్టర్ అయిన సుడిగాడు సినిమాకు సీక్వెల్ తీసుకొస్తాం. సుడిగాడు 2 కథ నేనే రాస్తున్నాను. ప్రస్తుతం పార్ట్ 2కు సంబంధించి స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే అధికారికంగా అనౌన్స్ చేస్తాం’ అని అల్లరి నరేష్ తెలిపాడు. సుడిగాడు సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ ఒక్కటీ అడక్కు చిత్రంలో అల్లరి నరేశ్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను వేసవి కానుకగా మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

## మారుతీ టీం బ్యూటీ సినిమా ప్రారంభం



ఈ రోజుల్లో, బస్ స్టాప్ లాంటి చిన్న బడ్జెట్ సినిమాలతో బ్లాక్ బస్టర్ విజయాలు సాధించిన దర్శకుడు మారుతి. ఆ తరువాత కూడా ఈ డైరెక్టర్ డైరెక్షన్ లో వచ్చిన ఎన్నో చిత్రాలు సూపర్ హిట్ గా నిలిచాయి. నానికి భలే భలే మగాడివోయ్ శర్వానంద్ కి మహానుభావుడు లాంటి మంచి విజయాలను అందించారు దర్శకుడు మారుతి. ఈ క్రమంలో ఇప్పుడు ప్రభాస్ ది రాజా సాబ్ సినిమాతో పాన్ ఇండియా మార్కెట్లోకి అడుగుపెట్టనున్నారు. ఈ సినిమాలో డార్లింగ్ ప్రభాస్ ని చూడబోతున్నామని రెబల్ స్టార్ అభిమానులు తెగ నమ్మకంతో ఉన్నారు. ఈ క్రమంలో ఈ చిత్రంపై రోజురోజుకీ అంచనాలు పెరిగిపోతున్నాయి. అయితే మారుతి ఇప్పుడు దర్శకునిగానే కాకుండా నిర్మాతగా కూడా త్వరలోనే మంచి విజయం సాధించడానికి సిద్ధమైపోయారు.డైరెక్టర్ మారుతి టీమ్ ప్రోడక్ట్, వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో బ్యూటీ అనే సినిమా రానుంది. అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ హీరో హీరోయిన్లుగా బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకత్వంలో ఎ.విజయ్ పాల్ రెడ్డి నిర్మాతగా ప్రకాష్ రౌతు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా తెరకెక్కుతున్న ఈ చిత్ర షూటింగ్ మొదలయ్యింది.ఏప్రిల్ 22వ తేదీన హైదరాబాదులోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సినిమాకు దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీర శంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎమోషనల్ గా తెరకెక్కబోతున్న బ్యూటీ చిత్రం మే రెండు నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటుందని నిర్మాతలు తెలిపాడు.

## సత్యభామ రిలీజ్‌కు రెడీ




సత్యభామ రిలీజ్‌కు రెడీకాజల్ అగర్వాల్ లీడ్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ‘సత్యభామ’. ఈ సినిమాను మే 17న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకొస్తున్నట్లు మేకర్స్ సోమవారం ప్రకటించారు. ఈ సినిమాలో కాజల్ పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ క్యారెక్టర్‌లో నటిస్తోంది. అమరేందర్ అనే కీలక పాత్రను నవీన్ చంద్ర పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. ‘మేజర్’ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల దీన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ కోసం డిజైన్ చేసిన వీడియో క్రియేటివ్‌గా ఉంది. క్రైమ్ సీన్ నుంచి రికవరీ చేసిన గన్ విడి పార్ట్స్ లోడ్ చేసి కాజల్ షూట్ చేయగా..అది క్యాలెండర్‌లో మే 17 డేట్‌ను టార్గెట్ చేస్తూ దూసు కెళ్తుంది. ఈ సినిమా రిలీజ్‌ను ఇలా ఇన్నోవేటివ్‌గా మేకర్స్ అనౌన్స్ చేయటం విశేషం. ఈ సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్‌కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. ఇప్పటికే క్రియేట్ అయిన బజ్‌తో ఈ సినిమా సూపర్ హిట్ అవుతుందనే నమ్మకంతో ఉన్నారు మేకర్స్.

## వాళ్లతో గొడవ పడటం మంచిది కాదు



వలసల సమయంలో జనాభా విస్తరించడం గురించి దర్శకుడు పూరి జగన్నాథ్ మాట్లాడారు. యూట్యూబ్ వేదికగా వివిధ అంశాలపై తన అభిప్రాయాన్ని పంచుకుంటున్న పూరి.. తాజాగా మరో ఆసక్తికర విషయంతో ముందుకొచ్చారు. ‘పూరి మ్యూజింగ్స్’లో భాగంగా ఈసారి చైనీస్, జపనీస్ గురించి మాట్లాడారు.‘వలసల సమయంలో మనుషులు ప్రపంచమంతా విస్తరించారు. కొంతమంది యూరప్ చేరుకుంటే మరికొందరు భారత్‌కు వచ్చారు. ఇంకొంతమంది మాత్రం హిమాలయాల వెనక ఏముందో చూడాలని దాన్ని ఎక్కే ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో వారంతా కొన్ని వందల సంవత్సరాలు ఆ మంచుకొండల్లోనే బతకాల్సి వచ్చింది. మంచులో ఉండే జంతువులను వేటాడుతూ.. వాటి చర్మంతో చేసిన దుస్తులు వేసుకొని బతికారు. వాళ్లకు సరైన పౌష్టికాహారం దొరక్క ఎముకల్లో ఎదుగుదల లోపించి పొట్టిగా తయారయ్యారు. ఆ చలికి సూర్యుడిని చూడలేక కళ్లు చిన్నవిగా చేసుకొని చూడడం ప్రారంభించారు. కాలక్రమేణా వాళ్ల కళ్లు చిన్నవిగా మారిపోయాయి. దీన్నే ‘ఎపికాంథిక్ ఫోల్డ్’ అంటారు. ఛాలెంజింగ్ వాతావరణంలో వాళ్ల రూపురేఖలు మారిపోయి తెల్లగా.. పొట్టిగా.. చిన్న కళ్లతో ఒక జాతి తయారైంది. ఆ జాతి కొన్ని రోజులకు హిమాలయాలు దిగి అటూ..ఇటూ.. వెళ్లిపోయి స్థిరపడింది. వాళ్లే జపనీస్, చైనీస్, కొరియన్స్’. ‘అదే సమయంలో భారత్ వచ్చి అడవుల్లో తిరిగిన మనుషులంతా ఎప్పుడు.. ఏ జంతువు దాడి చేస్తుందా అని అనుక్షణం కళ్లు తెరుచుకొని బతికారు. అందుకే మనకు కళ్లు పెద్దవిగా ఉంటాయి. అయితే, ‘ఎపికాంథిక్ ఫోల్డ్’ ఉన్న మనుషులు చాలా బలవంతులు. వాళ్ల డీఎన్ఏ మారిపోయింది. కఠినమైన వాతావరణంలోను బతకడం నేర్చుకున్నారు. వీళ్లందరూ మానసికంగా కూడా దృఢంగా.. ఎప్పుడూ మౌనంగా ఉంటారు. ఒంటరితనం అని అనిపించదు. ఓపిక, సహనం వాళ్ల రక్తంలో ఉంటాయి. మానవ సంబంధాలకు విలువనిస్తారు. వాళ్లతో గొడవ పెట్టుకోవడం అంత మంచిది కాదు.

## బ్యూటీ షూటింగ్ షురూ



బ్యూటీ షూటింగ్ షురూడైరెక్టర్ మారుతి టీమ్ ప్రోడక్ట్, వానరా సెల్యూలాయిడ్ సంయుక్త నిర్మాణంలో రావు రమేష్ ప్రధాన పాత్రలో అంకిత్ కొయ్య, విశాఖ ధిమన్ హీరో, హీరోయిన్లుగా రూపొందనున్న చిత్రం ‘బ్యూటీ’. బాల సుబ్రహ్మణ్యమ్ దర్శకత్వంలో ఎ.విజయ్ పాల్ రెడ్డి నిర్మాతగా, ప్రకాష్ రౌతు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్ర పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని ఫిలింనగర్ దైవ సన్నిధానంలో జరిగాయి. దర్శకుడు మారుతి క్లాప్ కొట్టగా, మరో దర్శకుడు బుచ్చిబాబు కెమెరా స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు వీర శంకర్, సుబ్బు మంగాదేవి, డార్లింగ్ స్వామి తదితరులు పాల్గొన్నారు. లవ్ అండ్ ఫ్యామిలీ ఎమోషనల్‌గా తెరకెక్కబోతున్న ఈ చిత్రం మే రెండు నుండి హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో రెగ్యులర్ షూటింగ్ జరుపుకోనుంది. విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమాకు సిద్ధం మనోహర్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. మార్తాండ్ కె వెంకటేష్ ఎడిటర్‌గా, సురేష్ భీమగాని ఆర్ట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.


## నాకు కారు లేదు.. అమ్మేశా



ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేయడం కోసం పోలింగ్ కేంద్రానికి నటుడు విశాల్ సైకిల్‌పై రావడం అంతటా వైరల్‌గా మారిన విషయం తెలిసిందే.హీరో విజయ్‌ను స్ఫూర్తిగా తీసుకునే ఆయన ఈవిధంగా చేశారని చాలామంది మాట్లాడుకున్నారు. ఈ విషయంపై తాజాగా జరిగిన ‘రత్నం’ ఈవెంట్‌లో విశాల్ స్పందించారు. అందరూ అనుకుంటున్నట్లు తాను విజయ్‌ను ఫాలో కాలేదన్నారు.

“విజయ్ అంటే నాకెంతో ఇష్టం. ఎన్నో ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొని అతడు ఈ స్థాయికి వచ్చాడు. విమర్శలు వచ్చినప్పుడు మానసికంగా కుంగుబాటుకు గురవుతాం. ఆ బాధను తట్టుకుని స్టార్‌గా ఎదగడం సాధారణ విషయం కాదు. అందుకే అతడంటే నాకెంతో ఇష్టం. వ్యక్తిగత కారణాల వల్ల ఆరోజు పోలింగ్ కేంద్రానికి సైకిల్‌పై వెళ్లా. విజయ్‌ను ఇమిటేట్ చేయడం కోసం అలా చేయలేదు. ప్రస్తుతం నా తల్లిదండ్రులకు మాత్రమే కారు ఉంది. నాకు లేదు. కొంతకాలం క్రితం అమ్మేశా. నగరంలో రోడ్లు దారుణంగా ఉన్నాయి. సైకిల్‌పై అయితే ఎటువంటి ఇబ్బందిలేకుండా ప్రశాంతంగా ప్రయాణించవచ్చు అనిపించింది” అని అన్నారు. అనంతరం పెళ్లి గురించి మాట్లాడుతూ.. “నేను తప్పకుండా పెళ్లి చేసుకుంటా. ఇంట్లోవాళ్లందరూ నా పెళ్లి కోసమే ఎదురుచూస్తున్నారు. సౌత్ ఇండియన్ ఆర్టిస్ట్ అసోసియేషన్ కోసం భవనం నిర్మించిన వెంటనే పెళ్లి చేసుకుంటా. ప్రస్తుతం అది నిర్మాణదశలో ఉంది. ఆ భగవంతుడు నాకోసం ఒక అమ్మాయిని పుట్టించే ఉంటాడు. తప్పకుండా ఆమె నాకోసం ఎదురుచూస్తుంటుంది” అని తెలిపారు. తాను రాజకీయాల్లోకి వస్తానని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. 2026 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తానన్నారు.

## దేశ రాజధానిలో కమల్‌హాసన్ ‘థగ్ లైఫ్’




లోకనాయకుడు కమల్‌హాసన్ హీరోగా దిగ్గజ దర్శకుడు మణిరత్నం దర్శకత్వంలో కాంబోలో వస్తున్న తాజా చిత్రం ‘థగ్ లైఫ్’. వీరిద్దరి కాంబినేషన్ లో ఇంతకు ముందు ‘నాయగన్’ (నాయకుడు) సినిమా వచ్చింది. బాంబే బ్యాక్‌డ్రాప్‌లో 1987లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ రికార్డులను తిరగరాసింది. ఇక ఈ సినిమా అనంతరం సుమారు 37 ఏండ్ల తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో ‘థగ్ లైఫ్’ తెరకెక్కుతుంది. అయితే ఈ సినిమా షూటింగ్ కొన్నిరోజులు వాయిదా పడిన విషయం తెలిసిందే. తమిళనాడులో లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఈ చిత్ర షూటింగ్‌ను వాయిదా వేసింది. తాజాగా తొలి దశలో తమిళనాడులో ఎన్నికలు పూర్తవ్వడంతో ఈ సినిమా షూటింగ్‌ను మళ్లీ ప్రారంభించారు. ఈ చిత్రం తాజా షెడ్యూల్ ఢిల్లీలో ఆరంభమైంది. ఈ విషయాన్ని చిత్రయూనిట్ ఎక్స్ వేదికగా వెల్లడించింది. ఈ సినిమాలో త్రిష కథానాయికగా కనిపించనుండగా.. జయం రవి, గౌతమ్ కార్తీక్ పోషిస్తున్నారు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కమల్‌హాసన్ రంగరాయ శక్తివేల్ నాయకర్ పాత్రలో కనిపించనున్నారు. అనౌన్స్‌మెంట్ వీడియోలో శత్రువులతో పోరు చేస్తూ యాక్షన్ మోడ్‌లో కనిపించారు కమల్. వచ్చే ఏడాది ప్రథమార్థంలో రెగ్యులర్ చిత్రీకరణ మొదలు కానుంది.

## 25 సెంటర్లలో వంద రోజులు

క్రియేటివ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, తేజ సజ్జా పాన్ ఇండియా బ్లాక్‌బస్టర్ ‘హను-మాన్’ 25 కేంద్రాలలో 100 రోజుల రన్ పూర్తి చేసుకుంది.ఏ మాత్రం అంచనాల్లేకుండా సంక్రాంతి కానుకగా వచ్చిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్టయింది. గుంటూరుకారం లాంటి సినిమాల్ని కూడా అధిగమించి సిసలైన బ్లాక్ బస్టర్ అనిపించుకుంది.ఇప్పుడీ సినిమా 25 కేంద్రాల్లో వంద రోజులు పూర్తిచేసుకోవడం మరో పెద్ద ఫీట్. ఓ సినిమా 2-3 వారాలు నిలబడ్డమే గగనంగా ఉన్న ఈ రోజుల్లో హనుమాన్ సినిమా ఏకంగా వంద రోజులాడి సంచలనం సృష్టించింది.92 ఏళ్ల టాలీవుడ్ చరిత్రలో హను-మాన్ ఆల్ టైమ్ సంక్రాంతి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఈ ఫాంటసీ అడ్వెంచర్ ప్రపంచవ్యాప్తంగా 300 కోట్ల రూపాయల గ్రాస్ సాధించింది. ఓవర్సీస్‌లో 5 మిలియన్లకు పైగా కలెక్షన్లు రాబట్టింది. రీజనబుల్ టికెట్ ధరలు ఉన్నప్పటికీ, హను-మాన్ అనేక బాక్సాఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది.



# క్రీడలు



## గుకేశ్‌కు టైటిల్

## అతి పిన్న వయస్కుడిగా రికార్డు



క్యాండిడేట్స్ చెస్ టోర్నమెంట్ టైటిల్‌ను 17ఏళ్ల భారత గ్రాండ్‌మాస్టర్ డి గుకేశ్ చేజిక్కించుకొని చరిత్ర సృష్టించాడు. ప్రపంచ టైటిల్‌ను చేజిక్కించుకున్న అతి పిన్న వయస్కుడిగా గుకేశ్ నిలిచాడు. ప్రపంచ ఛాంపియన్ టైటిల్ కోసం చైనాకు చెందిన డింగ్ లిరెన్‌తో తలపడనున్నాడు. గుకేశ్ కంటే ముందు 1984లో రష్యా ఆటగాడు గ్యారీ కాస్పరోవ్ ఈ టోర్నమెంట్‌ను 22 ఏళ్ల అతి పిన్న వయసులో గెలుచుకున్నాడు. సోమవారం జరిగిన 14వ, చివరి రౌండ్‌లో గుకేశ్.. అమెరికాకు చెందిన హికారు నకమురాతో గేమ్‌ను డ్రా చేసుకొన్నాడు. దీంతో 9పాయింట్లతో గ్రూప్ టాపర్‌గా నిలిచాడు. అదే సమయంలో, అతను ఫ్రాన్స్‌కు చెందిన ఫిరోజా అలిరెజాను ఓడించడం ద్వారా తన పాయింట్లను 8.5కి పెంచుకున్నాడు. అలీరెజా ఓటమితో, గుకేష్ టోర్నమెంట్‌లో నెపోమ్నియాచి, నకమురా, అమెరికాకు చెందిన ఫాబియానో కరువానాపై అర పాయింట్ ఆధిక్యం సాధించాడు. ఇక మహిళల టైటిల్‌ను టాంగ్ జోంగీ(చైనా) 7.5పాయింట్లు చేజిక్కించుకుంది. చివరి రౌండ్ గేమ్‌ను ఆమె డ్రా చేసుకొంది. ఇక భారత మహిళా గ్రాండ్ మాస్టర్ కోనేరు హంపి(2546పాయింట్లు) 2 స్థానంలో, ఆర్. వైశాలి(2475పాయింట్లు) 6.5పాయింట్లతో 7 వస్థానంలో నిలిచారు. ఈ టోర్నీ గెలిచిన రెండో భారతీయుడు గుకేశ్ రికార్డ్ నెలకొల్పాడు. అతనికి ముందు ఐదుసార్లు ప్రపంచ ఛాంపియన్ విశ్వనాథన్ ఆనంద్ 2014లో ఈ టోర్నీని గెలుచుకున్నాడు. అప్పుడు అతని వయస్సు 45 సంవత్సరాలు. విజయం అనంతరం గుకేశ్ మాట్లాడుతూ.. 'నేను చాలా సంతోషంగా ఉన్నాను. నేను ఆ ఉత్తేజకరమైన గేమ్‌ను చూస్తున్నాను (ఫ్యాబియో కరువానా, ఇయోన్ నెపోమ్నియాచ్చి మధ్య), అప్పుడు నేను నా సహోద్యోగి (గ్రిగరీ గజెవ్‌స్కీ)తో కలిసి నడకకు వెళ్లానంటూ చెప్పుకొచ్చాడు. అది సహాయపడిందని నేను భావిస్తున్నాను అంటూ తెలిపాడు. ఆసియా క్రీడల్లో రజతం సాధించిన జట్టులో సభ్యుడైన గుకేశ్.. గతేడాది చైనాలో జరిగిన హాంగ్జౌ ఆసియా క్రీడల్లో రజత పతకం సాధించాడు. 2019లో భారతదేశపు అతి పిన్న వయస్కుడిగా, ప్రపంచంలో రెండవ అతి పిన్న వయస్కుడైన గ్రాండ్‌మాస్టర్ అయ్యాడు. విజేతగా నిలిచిన గుకేశ్ రూ.78.5 లక్షల నగదు బహుమతి దక్కింది.

## జైస్వాల్ సెంచరీ

## ముంబయిపై తొమ్మిది వికెట్ల తేడాతో రాజస్తాన్ గెలుపు



సీజన్-17 ఐపిఎల్‌లో రాజస్తాన్ రాయల్స్ జట్టు వరుస విజయాలతో దూసుకెళ్తోంది. సవారు మాన్‌సింగ్ స్టేడియంలో సోమవారం ముంబయి ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రాజస్తాన్ 9వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ముంబయిను తిలక్ వర్మ ఆదుకోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 179పరుగులు చేసింది. హైదరాబాద్ బ్యాటర్ తిలక్ వర్మ(65) అర్ధసెంచరీతో రాణించాడు. ఆ లక్ష్యాన్ని రాజస్తాన్ జట్టు ఓపెనర్ యశస్వి జైస్వాల్(104) అజేయ సెంచరీతో రాణించడంతో 18.4ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ గెలిచిన బ్యాటింగ్‌కు దిగిన ముంబరును సందీప్ శర్మ (5/18) అద్భుత స్పెల్‌తో కట్టడి చేశాడు. తొలుత డేంజరస్ ఇషాన్ కిషన్(0), సూర్యకుమార్ యాదవ్(10)లను వెనక్కి పంపి ముంబయిని కష్టాల్లోకి నెట్టాడు. తిలక్ వర్మ(65), నేహల్ వధేరా(49) ఆదుకున్నారు. ఐదో వికెట్‌కు వీరు 99 పరుగులు జోడించారు. రాజస్తాన్ పేసర్ అనంతరం రాజస్తాన్ ఓపెనర్లు జైస్వాల్ సెంచరీకి తోడు బట్లర్(35), సంజు(38) బ్యాటింగ్‌లో రాణించారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ సందీప్ శర్మకు లభించింది.

## చరిత్ర సృష్టించిన విరాట్ కోహ్లీ..



టీమిండియాలో స్టార్ ప్లేయర్ గా కొనసాగుతున్న విరాట్ కోహ్లీ ఏ రేంజ్ లో క్రేజ్ ఉందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అద్భుతమైన ఆట తీరుతో తన సత్తా ఏంటో ఇప్పటికే ప్రపంచ క్రికెట్ ప్రేక్షకులందరికీ కూడా అర్థమయ్యేలా చేశాడు విరాట్ కోహ్లీ.ఇక తన ఆటతీరుతో ఎన్నో రికార్డులను సైతం బద్దలు కొట్టాడు. వరల్డ్ లో క్రికెట్లో ఉన్న లెజెండ్స్ కెరియర్ కాలం మొత్తంలో సాధించిన రికార్డులను కోహ్లీ మాత్రం అతి తక్కువ సమయంలోనే బ్రేక్ చేశాడు అని చెప్పాలి. ఇలా విరాట్ కోహ్లీ ఖాతాలో ఎన్నో వందల రికార్డులు ఉన్నాయి. కానీ ఇంకా జట్టులోకి వచ్చి ఏదో నిరూపించుకోవాలనుకునే కొత్త ఆతగాడిలో ఉండే కసి.. విరాట్ కోహ్లీలో కనిపిస్తూ ఉంటుంది. అందుకే విరాట్ ను రికార్డుల రారాజు అని పిలుస్తూ ఉంటారు ప్రేక్షకులు. ఇంకొంతమంది అభిమానులు రన్ మిషన్ అని కూడా పిలుచుకుంటూ ఉండటం గమనార్హం. విరాట్ కోహ్లీ ఇప్పటికీ ఎన్ని రికార్డులు సాధించిన ఇంకా రికార్డులు వేట కొనసాగిస్తూనే ఉన్నాడు. ఇక ఇటీవల మరో అరుదైన రికార్డును సృష్టించాడు అని చెప్పాలి. ఐపిఎల్ లో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టు తరఫున ఆడుతున్న విరాట్ కోహ్లీ చరిత్ర సృష్టించాడు. ఒక జట్టు తరుపున అత్యధిక సిక్సర్లు బాదిన తొలి ఆటగాడిగా నిలిచాడు విరాట్ కోహ్లీ. ఇప్పటివరకు ఆర్సీబీ జట్టు తరఫున 250 సిక్సర్లు కొట్టాడు కోహ్లీ.ఇక ఆ తర్వాత స్థానంలో క్రిస్ గేల్ ఆర్ సి బి తరఫున 239 సిక్సర్లు కొట్టి రెండవ స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఇదే జట్టు తరఫున ఏపీ డివిలియర్స్ 234 సిక్సర్లు కొట్టడం గమనార్హం. ఆ తర్వాత ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ 224 సిక్సర్లతో ఆ టీం తరఫున అత్యధిక సిక్సర్లు బాదిన ప్లేయర్గా కొనసాగుతున్నాడు.

## పంజాబ్ కెప్టెన్ పై సెహ్వాగ్ విమర్శలు?



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఎంటర్టైన్మెంట్ ప్రస్తుతం ప్రేక్షకులందరికీ టీవీలకు అతుక్కుపోయేలా చేస్తుంది. ఇంకొంత మంది ప్రేక్షకులను స్టేడియం కు తరలి వచ్చేలా ప్రభావితం చేయడంలో సక్సెస్ అవుతుంది.ప్రస్తుతం దేశంలో ఎక్కడ చూసినా కూడా ఈ ఐపీఎల్ హడావిడినే కనిపిస్తుంది. ఒక రకంగా చెప్పాలంటే దేశవ్యాప్తంగా క్రికెట్ పండుగ కొనసాగుతూ ఉంది అని చెప్పాలి. ఇక ప్రతి మ్యాచ్ కన్నార్పకుండా వీక్షిస్తూ అసలు సిసలైన క్రికెట్ మజాని పొందుతున్నారు ప్రేక్షకులు. ఇక అన్ని టీమ్స్ కూడా టైటిల్ పోరులో దూసుకుపోతూ అదిరిపోయే ప్రదర్శన చేస్తూ ఉన్నాయి. అయితే కొన్ని టీమ్స్ మాత్రం టైటిల్ ఫేవరెట్ గా బరిలోకి దిగి చివరికి నిరాశ పరుస్తూ ఉన్నాయి అని చెప్పాలి. ఇలాంటి టీమ్స్ లో అటు పంజాబ్ కింగ్స్ జట్టు కూడా ఒకటి. ఇప్పుడు వరకు 8 మ్యాచ్ లు ఆడిన పంజాబ్ కింగ్స్ జట్టు.. కేవలం రెండు మ్యాచ్లలో మాత్రమే విజయం సాధించింది. దీంతో పాయింట్ల పట్టికలో చివరి నుంచి రెండవ స్థానంలో కొనసాగుతూ ఉండడం గమనార్హం. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఆ టీం ప్లే ఆఫ్ లోకి వెళ్లడం దాదాపు అసాధ్యం అన్న విషయం అర్థమవుతుంది. అయితే ప్రస్తుతం రెగ్యులర్ కెప్టెన్ ధావన్ అందుబాటులో లేకపోవడంతో ఆల్రౌండర్ సామ్కరణ్ కెప్టెన్సీ అందుకున్నాడు. అయితే అతని కెప్టెన్సీ తో మాత్రం తీవ్ర స్థాయిలో విమర్శలు ఎదుర్కొంటున్నాడు అని చెప్పాలి. ఈ క్రమంలోనే పంజాబ్ కింగ్స్ కెప్టెన్ సామ్కరణ్ పై టీమిండియా మాజీ ప్లేయర్ వీరేంద్ర సెహ్వాగ్ విమర్శలు గుప్పించాడు. ఒకవేళ తాను అయితే కరన్ కు ఆల్రౌండర్ గా జట్టులో చోటు ఇవ్వను అంటూ తేల్చి చెప్పాడు. ఆల్రౌండర్ అంటే బౌలింగ్ లోనో బ్యాటింగ్ లోను జట్టును గెలిపించాలి. కానీ ఏ విభాగంలోనూ ఆడని ఆటగాడితో ఎలాంటి ఉపయోగం లేదు అంటూ కాస్త ఘాటుగానే విమర్శల గుప్పించాడు వీరేంద్ర సెహ్వాగ్.

## బార్సిలోనా టెన్నిస్ విజేత రూడ్

## ఫైనల్లో సిట్సిపాస్‌పై గెలుపు




బార్సిలోనా టెన్నిస్ టోర్నీ టైటిల్‌ను 6వ సీడ్, నార్వేకు చెందిన కాస్పర్ రూఢ్ చేజిక్కించకుఉన్నాడు. ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఫైనల్లో రూఢ్ 7-5, 6-3తో వరుససెట్లలో 7వ సీడ్ గ్రీక్‌కు చెందిన స్టెఫోనిస్ సిట్సిపాస్‌ను చిత్తుచేశాడు. తొలి సెట్ ఇరువురు ఆటగాళ్లు చేసిక్కించుకొనేందుకు పోటాపోటీగా తలపడ్డారు. కానీ ఒక బ్రేక్ పాయింట్ సాధించి రూఢ్ ఆ సెట్‌ను చేజిక్కించుకోగా.. రెండో సెట్‌లో తొలుత రెండు బ్రేక్ పాయింట్లను కొల్లగొట్టి సునాయాసంగా ఆ సెట్‌నూ కైవసం చేసుకోవడంతోపాటు టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. దీంతో గత వారం మోంటే కార్లో ఫైనల్లో సిట్సిపాస్ చేతిలో ఓటమికి రూఢ్ బదులు తీర్చుకున్నాడు. మూడు సార్లు గ్రాండ్‌స్లామ్ టైటిల్ రన్నరప్ అయిన రూఢ్.. క్లేకోర్ట్ ఈవెంట్-250లో 10 టైటిళ్లను తన ఖాతాలో వేసుకోగా.. తాజాఆ మరో టైటిల్‌ను జతచేసి 11వ టైటిల్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ టైటిల్‌ను చేజిక్కించుకోవడానికి ముందు రూఢ్ మూడు టోర్నీల్లో ఫైనల్‌కు చేరినా.. రన్నరప్‌గానే నిలిచాడు.

## తీరు మారని పాక్ ఆటగాళ్లు..




పాకిస్థాన్ క్రికెట్ జట్టు తన తప్పుల నుంచి ఎప్పటికీ నేర్చుకోదు. ఈ టీమ్ ఇటీవలే మిలటరీ ట్రైనింగ్ తీసుకుంది. ఇది కాకుండా, ఫిట్‌నెస్‌ను మెరుగుపరచడానికి జట్టు పాకిస్తాన్ సైన్యంతో అనేక కసరత్తులు, శిక్షణలు ఇప్పించింది.అయితే, ఇప్పుడు మళ్లీ మైదానంలో జట్టు అదే తీరు చూస్తోందని ఈ శిక్షణ అంతా పనికిరాదని తేలినట్లు తెలుస్తోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న మూడో టీ20 మ్యాచ్‌లో పాకిస్థాన్ జట్టు ఫీల్డింగ్ మళ్లీ జోక్‌గా మారింది. పాకిస్తాన్ ఆటగాళ్ళు మార్క్ చాప్‌మన్ క్యాచ్‌ను మూడుసార్లు జారవిడిచారు. దీని కారణంగా పాకిస్తాన్ జట్టు చివరికి మ్యాచ్‌లో ఓడిపోయింది. పాక్ నుంచి విజయాన్ని కైవసం చేసుకున్న ఆటగాడు చాప్‌మన్. ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్‌ను పాక్ బౌలర్లు ఔట్ చేయలేకపోయారు. ఈ సమయంలో ఈ బ్యాట్స్‌మెన్ క్యాచ్‌ను వదిలివేయడం మూడుసార్లు చోటు చేసుకుంది.తొలిసారిగా, షాదాబ్ ఖాన్ బౌలింగ్‌లో లెగ్ బ్రేక్, చాప్‌మన్ స్లాగ్ స్వీప్ ఆడాడు. బంతి నేరుగా నసీమ్ షా వద్దకు వెళ్లగా, ఈ సులభమైన క్యాచ్‌ను నసీమ్ వదులుకున్నాడు. రెండోసారి చాప్‌మన్ స్క్వేర్ కట్ ఆడాడు. కానీ, మరోసారి పాకిస్థాన్ క్యాచ్‌ని వదులుకుంది. అబ్రార్ అహ్మద్ వేసిన లెంగ్త్ బంతిని చాప్‌మన్ నేరుగా బౌలర్ వైపు కొట్టడంతో జట్టు పరిస్థితి దారుణంగా మారింది. అబ్రార్‌కు ప్రతిస్పందించడానికి ఎక్కువ సమయం లేదు. చాప్‌మన్ మూడవ క్యాచ్‌ను కూడా వదిలేసింది. పాకిస్థాన్ జట్టు ఆర్మీ స్కూల్ ఆఫ్ ఫిజికల్ ట్రైనింగ్‌లో సైనిక శిక్షణ తీసుకున్నట్లు తెలిసిందే. అయితే, ఈ ఫీల్డింగ్ చూశాక ఆ జట్టుకు ఏమీ కాదనే మాట ఇప్పుడు వినిపిస్తోంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్థాన్ 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 178 పరుగులు చేసింది. జట్టు తరఫున షాదాబ్ ఖాన్ అత్యధికంగా 41 పరుగులు చేశాడు. న్యూజిలాండ్ తరఫున ఇష్ సోధి 2 వికెట్లు తీశాడు. ఇది కాకుండా, మార్క్ చాప్‌మన్ న్యూజిలాండ్‌కు విజయాల వీరుడు. చాప్‌మన్ 42 బంతుల్లో 87 పరుగులు చేశాడు. ఈ విధంగా న్యూజిలాండ్ 18.2 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 179 పరుగులు చేసి విజయం సాధించింది.

# వైకాపా ఎమ్మెల్యేలతో చర్చకు సిద్ధం

అనకాపల్లిలో రాజ్యసభ సభ్యుడు ఎన్డీఏ అనకాపల్లి పార్లమెంటు అభ్యర్థి సీఎం రమేష్ మీడియా సమావేశం నిర్వహించారు.అనకాపల్లిలో జరిగిన మేమంతా సిద్ధం బహిరంగ సభలో ఉప ముఖ్యమంత్రి అనకాపల్లి పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడుకు మాట్లాడే అవకాశం ముఖ్యమంత్రి ఇవ్వలేదు. బీసీ వర్గానికి చెందిన ముత్యాలనాయుడుకి సభలో మాట్లాడే అవకాశం ఇవ్వకుండా బీసీ సామాజిక వర్గాన్ని ముఖ్యమంత్రి, జగన్మోహన్ రెడ్డి అవమానించలేదా. లేక అనకాపల్లి వైసిపి పార్లమెంటు అభ్యర్థిని మార్చే ఆలోచన ముఖ్యమంత్రి చేస్తున్నట్టు ఉన్నారని అన్నారు.

నాకు అనకాపల్లి పార్లమెంటు గురించి అవగాహన లేదని విమర్శలు చేస్తున్న ముత్యాలనాయుడు కి సవాల్ చేస్తున్నా. మీడియా సమక్షంలో వైసిపి ఎంపీ, ఏడుగురు ఎమ్మెల్యేలతో అనకాపల్లి పార్లమెంట్ సంబంధించి నేను చర్చకు సిద్ధం... మీరు సిద్ధమేనా బహిరంగంగా వైసీపీ, ఎమ్మెల్యేలకు ధైర్యం ఉంటే అనకాపల్లిలో నాతో చర్చకు రావాలని అన్నారు.

# మే 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో తెలుగు చిత్ర పరిశ్రమ సమక్షంలో ఘనంగా డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్



దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి అయిన మే 4వ తేదీని డైరెక్టర్స్ డే ఈవెంట్ ఘనంగా నిర్వహించబోతున్నట్లు తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తెలిపింది. మే 4న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే ఈవెంట్ ను గ్రాండ్ గా జరపనున్నారు. ఈ ఈవెంట్ వివరాలను సోమవారం సాయంత్రం నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ అసోసియేషన్ వెబ్ సైట్, డైరెక్టర్స్ డే ఈవెంట్ లోగోను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దర్శకుల సంఘం సంక్షేమ నిధికి రెబెల్ స్టార్ ప్రభాస్ 35 లక్షల రూపాయల విరాళం అందించారు. ఈ కార్యక్రమంలో

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్ మాట్లాడుతూ – మే 4న దర్శకరత్న దాసరి నారాయణరావు గారి జయంతి సందర్భంగా తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డైరెక్టర్స్ డేను ఘనంగా నిర్వహించబోతున్నాం. మదర్స్ డే, ఫాదర్స్ డే ఉన్నట్లే డైరెక్టర్స్ డే కూడా అంతే పేరు తెచ్చుకోవాలి. తెలుగు డైరెక్టర్స్ అసోసియేషన్ కు మొత్తం దేశవ్యాప్తంగా సినీ పరిశ్రమల్లో మంచి పేరుంది. ఇప్పటిదాకా మనం డైరెక్టర్స్ డేను ఇండోర్ లో చిన్నగా చేసుకున్నాం. ఈసారి ఎల్బీ స్టేడియంలో ఘనంగా నిర్వహించుకోబోతున్నాం. హరీశ్ శంకర్, మారుతి, అనిల్ రావిపూడి వంటి దర్శకులు బిజీగా ఉన్నా మన అసోసియేషన్ కార్యక్రమంలో యాక్టివ్ గా పార్టిసిపేట్ చేస్తున్నారు. అసోసియేషన్ మన కుటుంబం అని ప్రతి ఒక్కరు భావించడం వల్లే ఈ ఈవెంట్ కోసం అందరం కష్టపడుతున్నాం. డైరెక్టర్స్ డే వేడుకల్లో చిత్ర పరిశ్రమ నుంచి ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సాయి రాజేశ్ మాట్లాడుతూ – డైరెక్టర్స్ డేను ఇప్పటిదాకా మామూలుగా నిర్వహిస్తూ వచ్చాం కానీ ఈసారి డైరెక్టర్స్ అసోసియేషన్ కు కొత్త కమిటీ వచ్చాక చాలా గ్రాండ్ గా నిర్వహించాలని ప్లాన్ చేశాం. మే 4న ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే ఈవెంట్ ఘనంగా నిర్వహించబోతున్నాం. మన స్టార్స్, దర్శకుల సంఘం కుటుంబ సభ్యులతో పాటు వేలాది మంది ప్రేక్షకుల సమక్షంలో ఈ ఈవెంట్ చేస్తున్నాం. ఇందుకు మీ అందరి సపోర్ట్ ఉంటుందని ఆశిస్తున్నాం. అన్నారు.

దర్శకుడు రేలంగి నరసింహారావు మాట్లాడుతూ – మన డైరెక్టర్స్ అసోసియేషన్ లో గతంలోకి ఇప్పటికి తేడా కనిపిస్తోంది. నాలుగు గోడల మధ్యలో మనం ఇన్నాళ్లూ డైరెక్టర్స్ డే జరుపుకున్నాం. ఇప్పుడు ఘనంగా ఎల్బీ స్డేడియంలో చేసుకోబోతున్నాం. ఈ వేడుకలతో మన దర్శకుల సంఘం గొప్పదనాన్ని దేశమంతా చాటి చెప్పాలి. అన్నారు.

దర్శకుడు రాంప్రసాద్ మాట్లాడుతూ – డైరెక్టర్స్ డే నిర్వహణ అనేది మన అసోసియేషన్ తరపున ఆనవాయితీగా వస్తోంది. అయితే ఈసారి దర్శకుల సంఘం సత్తా చాటేలా డైరెక్టర్స్ డే వేడుకలు ఉండబోతున్నాయి. 24 విభాగాల నుంచి అందరం ఈ కార్యక్రమంలో పాల్గొంటాం. ఈ వేడుకల్ని విజయంవంతం చేయబోతున్నాం. అన్నారు.

దర్శకుడు వీఎన్ ఆదిత్య మాట్లాడుతూ – దర్శకుల సంఘంలో ప్రతి కమిటీ ఈ సభ్యుల సంక్షేమం కోసం అసోసియేషన్ అభివృద్ధి కోసం పాటుపడుతూ వస్తోంది. ఈసారి ఉన్న కమిటీ మరింతగా దాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు ప్రయత్నం చేస్తోంది. ఈసారి డైరెక్టర్స్ డే ఈవెంట్ ను ఘనంగా నిర్వహిస్తున్న ఈ కమిటీ సభ్యులందరికీ హ్యాట్సాఫ్ చెబుతున్నా. అన్నారు.

డైరెక్టర్ సముద్ర మాట్లాడుతూ – తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తరుపున డైరెక్టర్స్ డే వేడుకల్ని ఈసారి ఘనంగా నిర్వహించబోతున్న మన అసోసియేషన్ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేస్తున్నా. ఈ వేడుకలతో మన అసోసియేషన్ గురించి ప్రపంచవ్యాప్తంగా తెలియాలి. అన్నారు.

దర్శకుడు అనుదీప్ కేవి మాట్లాడుతూ – మే 4న జరిగే డైరెక్టర్స్ డే వేడుకల్ని మన తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ తరుపున డైరెక్టర్స్ డే ఘనంగా నిర్వహిస్తున్నాం. మన దర్శకులు రకరకాల స్కిట్స్, డ్యాన్సెస్ తో మిమ్మల్ని అలరిస్తారు. మీరంతా ఈ కార్యక్రమానికి వచ్చి ఎంజాయ్ చేయాలని కోరుకుంటున్నాం. అన్నారు.

తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు వశిష్ట మాట్లాడుతూ – ఈసారి డైరెక్టర్స్ డే ఈవెంట్ గ్రాండ్ గా ఉంటుంది. ఈ కార్యక్రమంలో ముగ్గురు డెబ్యూ డైరెక్టర్స్ కు ఒక్కొక్కరికి లక్ష రూపాలయ చొప్పున ప్రోత్సాహకం అందిస్తాం. కొత్త దర్శకులకు ఎంకరేజింగ్ గా ఉండేలా ఈ ప్రైజ్ మనీ ఇస్తున్నాం. డైరెక్టర్స్ డేను మీరంతా సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా. అన్నారు.

దర్శకుడు ఎన్ శంకర్ మాట్లాడుతూ – మన దర్శకుల సంఘానికి ఉన్న ఖ్యాతి మరే ఇండస్ట్రీకి లేదు. అత్యధిక సినిమాలను రూపొందించిన దర్శకుడిగా మన దర్శకరత్న దాసరి గారు గిన్నీస్ బుక్ రికార్డ్ సాధించారు. ఆయన జయంతి అయిన మే 4న మనం డైరెక్టర్స్ డే జరుపుకుంటున్నాం. ఈసారి వేడుకల్ని ఘనంగా నిర్వహించడం సంతోషంగా ఉంది. చిత్ర పరిశ్రమలో అవసరంలో ఉన్న ఎంతోమందికి ఈ డైరెక్టర్స్ అసోసియేషన్ అండగా నిలబడుతుందని ఆశిస్తున్నా. అన్నారు.

దర్శకుడు హరీశ్ శంకర్ మాట్లాడుతూ – మన ఆలోచనల్ని లక్షలాది మందికి చేరువేసే దర్శకులలో ఒకరిగా ఉన్నందుకు గర్వపడుతుంటాను. డైరెక్టర్స్ డే ఈవెంట్ కల్చరల్ కమిటీలో ఉన్నాను. మన స్టార్ హీరోలను చాలా మందిని పర్సనల్ గా వెళ్లి కలిశారు మన సంఘ సభ్యులు. వారందరికీ కృతజ్ఞతలు చెబుతున్నా. మెగాస్టార్ చిరంజీవి గారు, మోహన్ బాబు గారు, ప్రభాస్ గారు, శ్రీకాంత్ గారు, విజయ్ దేవరకొండ, రామ్ పోతినేని, కళ్యాణ్ రామ్, నాని, సాయి ధరమ్ తేజ్, అల్లరి నరేష్..ఇలా హీరోలంతా వస్తున్నారు. మిగతా స్టార్స్ ను కూడా కలుస్తాం. మనకు బ్లాక్ బస్టర్స్ తీయడం కొత్త కాదు, మే4న జరగబోయే ఈవెంట్ ను కూడా బ్లాక్ బస్టర్ చేద్దాం. అన్నారు.

దర్శకుడు మారుతి మాట్లాడుతూ – డైరెక్టర్స్ డే ఈవెంట్ ను ఈసారి ఘనంగా నిర్వహిస్తున్నందుకు సంతోషంగా ఉంది. నేను ఈ ప్రెస్ మీట్ కు వస్తున్న టైమ్ లో ప్రభాస్ గారు కాల్ చేసి 35 లక్షల రూపాయలు తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ కు విరాళంగా ఇమ్మని చెప్పారు. ఆయనకు మనందరి తరుపున కృతజ్ఞతలు చెబుతున్నా. మన అసోసియేషన్ ఇంకా బలంగా ముందుకు వెళ్తుందనే నమ్మకం కలుగుతోంది. అన్నారు.

రచయిత, దర్శకుడు వి.విజయేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ – నాకూ మీ అందరితో కలిసి ఆ వేదిక మీద కూర్చోవాలని ఉంది. నేను దర్శకుడిగా హిట్ సినిమా చేసిన తర్వాత కూర్చుంటాను. మీ అందరిలో ఎంతో ప్రతిభ ఉంది. డైరెక్టర్ అంటే కెప్టెన్ ఆఫ్ ది షిప్ అంటారు. ఆ ఘనతను మీరంతా తీసుకురావాలని కోరుకుంటున్నా. ఆల్ ది బెస్ట్. అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ వెబ్ సైట్ ను విజయేంద్రప్రసాద్, హరీశ్ శంకర్ లాంఛ్ చేయగా, డైరెక్టర్స్ డే లోగోను దర్శకుడు రేలంగి నరసింహారావు ఆవిష్కరించారు.

## టిప్ టాప్ సూట్ కేసులో అనకొండలు

బెంగళూరు, ఏప్రిల 23 థాయ్ ఎయిర్ ఏషియా విమానంలో బ్యాంకాక్ నుంచి బెంగళూరుకు ఓ ప్యాసింజర్ చేరుకున్నాడు. చూడ్డానికి టిప్ టాప్‌గా క్లాస్‌గా ఉన్నాడు. అయితే అతని లగేజ్ బ్యాగేజ్ చెక్ చేసిన కస్టమ్స్ అధికారులు కంగుతిన్నారు. అందులో ఏకంగా 10 అనకొండ పిల్లలు ఉన్నాయి. అందులో ఊపిరాడక 3 చనిపోయినట్లు అధికారులు గుర్తించారు. వన్య ప్రాణుల అక్రమ రవాణా చేసేందుకు యత్నించిన సకలేష్‌పూర్‌కు చెందిన 56 ఏళ్ల కాఫీ వ్యాపారిని అధికారులు అదుపులోకి తీసుకున్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి సునీత పాదయాత్ర

సికింద్రాబాద్ ప్రజలు తనకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారనీ సందర్భంగా మంగళవారం ఉదయం కేపీహెచ్బీ కాలనీ గాంధీ విగ్రహం వద్ద నుండి పాదయాత్ర నిర్వహించారు. రోడ్ నెంబర్ 1 నుండి 4 వరకు గల్లి గల్లి తిరుగుతూ ఆమె ఓట్లను అభ్యర్థించారు కూకట్పల్లి నియోజకవర్గనీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బండి రమేష్ కూడా పాదయాత్రలో పాల్గొని సునీత తరఫున ప్రజలను కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని కోరారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో మంచి స్పందన ఉందని, తను లక్ష ఓట్ల మెజార్టీతో గెలుస్తానన్నారు బండి రమేష్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పాంచ్ న్యాయ పథకాలను పార్లమెంటు ఎన్నికలు అయిపోయిన వెంటనే ప్రారంభిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకెళుతున్నామన్నారు తద్వారా ప్రజల్లో పార్టీ పట్ల సానుకూల ఏర్పడుతుందని గెలుపు సుసాధ్యమవుతుందన్నారు.

## దానం నాగేందర్ పై ఎలక్షన్ కమిషన్ కు ఫిర్యాదు చేశాం -వెంగళరావు నగర్ కార్పొరేటర్ దేదిప్యా

హైదరాబాద్ నిత్యం రౌడీ షీట్లను వెంటవేసుకొని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి, ప్రస్తుత ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పై చర్యలు తీసుకోవాలని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్లు వెంగళరావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదిప్య రావు తెలిపారు. వెంగళరావు నగర్ లోని ఆమె కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దానం వ్యాఖ్యలను ఆమె ఖండించారు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ఓ ఫంక్షన్ హాల్ లో జరిగిన సమావేశంలో స్థానిక ఎమ్మెల్యే మాగంటిపై దానం అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. రౌడీ షీటర్లచే ఏర్పాటు చేయబడిన సభలో వారిచే సన్మానం చేసుకున్న దానం నాగేందర్ స్థానిక ఎమ్మెల్యే మాగంటి పై మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. నియోజకవర్గ మహిళలను అక్కచెల్లెలుగా భావించి ఇచ్చే బహుమతుల పట్ల సైతం విమర్శించడం యావత్ మహిళలను విమర్శించినట్టేనని అన్నారు.

# టీడీపీ లో చేరికలు

శ్రీకాకుళం శృంగవరపుకోటలో అధికార పార్టీకి చెందిన పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీ చేరారు. చేరిన వారిలో ఎంపీటీసీలు వలమూరి సూర్యనారాయణశాస్త్రి(కొత్తవలస), కొల్లి కృష్ణమూర్తి(కొత్తవలస), పెదిరెడ్ల పాత్రుడు(అర్ధన్నపాలెం), ఉగ్గిన రాంబాబు(కొత్తవలస)తో పాటు ఇతర నేతలు ఉన్నారు. వీరికి చంద్రబాబు నాయుడు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

## కర్మన్ ఘాట్ లో హనుమాన్ యాత్ర

హైదరాబాద్ విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ టెంపుల్ నుండి వీరహనుమాన్ విజయయాత్ర బైక్ ర్యాలీ ప్రారంభం అయింది. ఈ విజయయాత్ర లో హనుమాన్ భక్తులతో పాటు , మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ తో పాటు , బీజేపీ , విహెచ్పి, భజరంగ్దళ్ సభ్యులు , హిందూ వాహిని సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. కర్మన్ ఘాట్ హనుమాన్ మందిరం లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకొని యాత్ర బయలుదేరడం జరిగింది.

# మండల టాపర్ గా ఏపీ మాడల్ పాఠశాల విద్యార్థి

## ఉన్నత శిఖరాలు అధిరోహించాలి.. ప్రిన్సిపాల్ యశ్వంత్ ను అభినందించిన మాజీ జడ్పిటిసి తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలి గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న



నందికొట్కూరు ఆంధ్ర రాష్ట్ర విద్యాశాఖ సోమవారం రోజున విడుదల చేసిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో ఏపీ మాడల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.ఏపీ మాడల్ స్కూల్ విద్యార్థి గుంపుల యశ్వంత్ 577మార్కులతో పగిడ్యాల మండల టాపర్ గా నిలిచారని మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సృజన తెలిపారు. మంగళవారం మండల కేంద్రమైన పగిడ్యాలలోని స్థానిక ఏపీ మాడల్ పాఠశాలలో పదవ తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ ప్రిన్సిపల్ సృజన పుష్పగుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పగిడ్యాల మండలం లో మొదటి స్థానం గుంపుల యశ్వంత్ సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉందని భవిష్యత్తులో మరింత మెరుగైన విద్య అందించి విద్యార్థులను తీర్చిదిద్దడంలో మరింత కృషి చేస్తామన్నారు. అంతేగాక ఉపాధ్యాయులు మరియు స్కూల్ సిబ్బంది యశ్వంత్ అభినందించి మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించి జన్మనిచ్చిన తల్లి తండ్రులకు సమాజానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యార్థిని ఆశీర్వదించారు. గుంపులు యశ్వంత్ ఏపీ మాడల్ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తూ సెలవు రోజుల్లో తల్లి తండ్రులకు వ్యవసాయ పనుల్లో చేదోడు వాదోడుగా ఉంటూ కష్టపడి చదివి 577 మార్కులు సాధించి మండలానికి తలమానికంగా నిలిచిన గుంపుల యశ్వంత్ ను గ్రామ సర్పంచ్ పెరుమాళ్ళ శేషన్న, మాజీ జెడ్పిటిసి సభ్యుడు పుల్యాల నాగిరెడ్డి లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ మాడల్ పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





మంగళవారం నాడు శ్రీ వీర్ హనుమాన్ విజయ్ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతంగా పూర్తయింది ఎన్.ఆర్.లక్ష్మణ్ రావ్! 100కు పైగా బైక్‌లు, రెండు కార్లు, ఓపెన్‌టాప్ జీపులతో హనుమాన్ వ్యాయం శాల వద్ద ర్యాలీ ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్సీ బోగారపు దయానంద్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. విశేషమేమిటంటే,దయానంద్ రెడ్డి గారు కూడా ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. బజరంగ్ సేన బృందం తాడ్‌బండ్ హనుమాన్ మందిర్ వద్ద ర్యాలీని ముగించి, దేవుడికి గొప్ప మహా ఆరతిని నిర్వహించడం ద్వారా ఆధ్యాత్మిక స్పర్శను జోడించింది. రజనీతో పాటు బజరంగసేన మహిళా అధ్యక్షురాలు, సూర్య శుక్లా, బజరంగసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బజరంగసేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు యర్రం శ్రీనివాసరావు, సునీల్ అగర్వాల్, రవి, కాజల్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేతల కష్టాలు వింటే గుండె బరువెక్కుతుంది.

## చేనేతల వస్త్రాలు ప్రభుత్వం కొనుగోలు చేయకపోతే తీవ్ర పరిణామాలు తప్పవు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి.



జమ్మికుంట ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 23చేనేతల పరిస్థితి చూస్తే మనసు చెల్లించిపోతుందని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు అన్నారు. మంగళవారం జమ్మికుంట లోని చేనేత సొసైటీ పర్యవేక్షణలో భాగంగా ఆయన మాట్లాడారు. జమ్మికుంట లోని చేనేత సంబంధించి సొసైటీ పర్యవేక్షణకు వస్తే సుమారు 80 లక్షల స్టాక్ మిగిలి ఉందని దీంతోపాటు హుజురాబాద్ నియోజకవర్గం లో అన్ని సొసైటీలను కలుపుకొని సుమారు 6 కోట్ల స్టాకు కొనుగోలు చేయకుండా మిగిలి ఉందని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 15 కోట్ల వరకు స్టాక్ ఉందని అన్నారు. ప్రభుత్వం స్పందించి వెంటనే జిల్లాలోని చేనేతల వస్త్రాలు మొత్తం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ అధినేత కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు చేనేత కార్మికులకు అండగా ఉండి వారి ఉత్పత్తి చేసిన స్టాక్ మొత్తం కొనుగోలు చేసి వారి జీవితాల్లో వెలుగు నింపారని అన్నారు. చేనేత కార్మికులకు దురదృష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగి మరణిస్తే వారి కుటుంబానికి ఐదు లక్షల బీమా కూడా కేసీఆర్ పాలనలో ఇచ్చారని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో చేనేత కార్మికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. చేనేత కార్మికులను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గు ఉందా అని ప్రశ్నించారు. చేనేత కు సంబంధించిన మంత్రికి కూడా కనీసానికి వారి బాధల పట్ల అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి వారికి ప్రభుత్వం అండగా నిలవాలని అన్నారు. చేనేతలను ఇబ్బంది పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో జిల్లాలోని చేనేతలంతా కర్రు కాల్చి వాతపెట్టాలని అన్నారు. కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా చేనేత కార్మికులు తయారుచేసిన వస్తువులని వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయాలని లేనియెడల తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.



# ప్రపంచ దేశాలను శాసించేది నరేంద్ర మోడీ.

## బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తుల్ల వీరేంద్ర గౌడ్.



జమ్మికుంట ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 23 జమ్మికుంటలో నిర్వహించిన ఓబీసీ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న వీరేంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రపంచ దేశాల్లో భారతదేశానికి మంచి పేరు తెచ్చిన వ్యక్తి నరేంద్ర మోడీ అని వారి ఆశయాలతో ముందుకు నడుస్తూ తెలంగాణలో బిజెపిని ముందుకు నడిపిస్తున్న వ్యక్తి బండి సంజయ్ కుమార్ అని అన్నారు. దేశంలో మూడోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని కరీంనగర్లో రెండవసారి బండి సంజయ్ ఎంపీగా విజయం సాధించడానికి కృషి చేయాలని అన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన శిక్షణ తరగతులను తెలంగాణలో రాష్ట్రంలో కరీంనగర్ నుండే ప్రారంభించారని పేద ప్రజలకు ఉపాధి కల్పిస్తున్నారని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందం దివాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో అగ్రవర్ణాల అభ్యర్థులకు దీటుగా బీసీ అభ్యర్థి అయిన బండి సంజయ్ ని రెండోసారి ఎంపీగా గెలిపించాలని బిజెపి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్, సుధారాణి, ఆకుల రాజేందర్, కళ్యాణ్ గౌడ్, సతీష్ గౌడ్, కైలాసకోటి గణేష్, బూరుగుపల్లి రాము, బీసీ నాయకులు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగద్గిరి గుట్టలో హనుమాన్ విజయ యాత్ర

కుత్బుల్లాపూర్ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని హిందు వాహిని సేన ఆధ్వర్యంలో వీర హనుమాన్ విజయ యాత్ర జగద్గిరి గుట్ట సాలసర్ హనుమాన్ ఆలయం నుండి ఐడీపీల్ హనుమాన్ ఆలయం వరకు కొనసాగింది. ముఖ్యఅతిథిగా కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద జెండా ఊపి ప్రారంభించారు. అంతకు ముందు రామమందిరంలో హనుమంతుడికి యజ్ఞము ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున యువకులు. మహిళలు హనుమాన్ భక్తులు కాషాయ జెండాలను చేతబట్టి శుభయాత్రకు తరలి వచ్చారు. ఈ శోభయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పోలీసులు పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు.

# బీజేపీ పార్టీ ఎంపీ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి





ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 23 : మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని ధర్మరావుపేట, కొండాపూర్ గ్రామాలలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ని గెల్పించి మూడోసారి దేశ ప్రధాని నరేంద్ర మోదీ కి మద్దతూ తెలపాలని కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నావారు మండల అధ్యక్షులు గోపతి రాజయ్య, మండల ఇంచార్జ్ గుండా ప్రభాకర్,మాజీ ఎంపీపీ మోటపలుకుల గురువయ్య, మాజీ వైస్ ఎంపీపీ చిట్ల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శిలు బందెల రవిగౌడ్,ఎంబడి సురేందర్, మండల ఉపాధ్యక్షులు కర్ణల కిషన్,పత్తిపాక సంతోష్, పిఎసిఎస్ చెర్మెన్ బెడదా సురేష్,శక్తి కేంద్ర ఇంచార్జ్ సిపతి సతీష్,గాలిపెల్లి సత్యం,కార్యదర్శి దుమ్మని సత్తయ్య,బీజేవైఎం మండల అధ్యక్షులు ఎర్రం నరేష్, భూత్ అధ్యక్షులు గుండా రవీందర్,దాసరి రాజేందర్, అలిశెట్టి ఆరుణకుమార్, మర్రిపెల్లి వెంకటేష్,మాదాసు సుమన్,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సీటు... టఫ్ ఫైట్

ఖమ్మం, ఏప్రిల్ 23 ప్రధానపార్టీలన్నీ కన్నేయడంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న ఈ ఒకే ఒక్క పార్లమెంటు సీటు? పొలిటికల్గా పొగలు రాజేస్తోంది. మిగతా పదహారూ ఒక లెక్క..ఆ ఒక్కసీటూ మరో లెక్క అన్నట్లుగా మారింది. గల్లీ నుంచి ఢిల్లీ దాకా కాక రేపుతోంది ఖమ్మం పార్లమెంట్ స్థానానికి అభ్యర్థి ఎంపిక కాంగ్రెస్ అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది. దీని కారణం ఆ ముగ్గురు మంత్రులేనట.. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక్కటిగా నిలబడి పార్టీని గెలిపించిన ఆ ముగ్గురే.. లోక్‌సభ ఎన్నికల్లో పంతాలకు పోతున్నారట. ఈ ఎపిసోడ్‌లోకి కర్ణాటక డిప్యూటీ సీఎం డికే శివకుమార్ ఎంట్రీ ఇవ్వబోతున్నారట.ఫైర్‌బ్రాండ్ ఉండగా ఆ సీటు వైపు చూసే సాహసం కూడా ఎవరూ చేయరనుకున్నారు. కానీ అధికారపార్టీలో ముఖ్యనేతలంతా టికెట్ ప్లీజ్ అంటూ క్యూ కడుతున్నారు. ముగ్గురు మంత్రుల కుటుంబాలనుంచి టికెట్లకోసం దరఖాస్తులు పెట్టుకున్నారు. లోకల్‌గానే పొజిషన్ టైట్‌గా ఉంటే.. వేరే ప్రాంతాల సీనియర్లకు కూడా ఆ సీటే హాట్‌కేకులా కనిపిస్తోంది.తెలంగాణలో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల తర్వాత, ఉమ్మడి జిల్లాలోని 10 అసెంబ్లీ స్థానాలకు గాను 9 స్థానాలను గెలుచుకున్న ఖమ్మం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా అవతరించింది. భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం కాంగ్రెస్ గూటికి చేరిపోయారు. జిల్లాలో 10 మంది ఎమ్మెల్యేలకు 10 మంది ఉన్నారు. ఈ క్రమంలో ఖమ్మంలో గెలుపెవరిది అంటే అక్కడి ఫలితాలు, ఓటరు రాజకీయ చైతన్యం కాస్తా విశ్లేషకులను ఆలోచింపచేస్తోంది. ఇందిరాగాంధీ గాలి వీచినా.. ఎన్టీఆర్ హవా కొనసాగినా.. బీఆర్ఎస్ దూసుకెళ్లినా.. ఇందుకు భిన్నంగా తీర్పు ఇస్తున్నారు జిల్లా ఖమ్మం ఓటర్లు.రాష్ట్రమంతా ఓ గాలి వీచినా.. ఆ జిల్లా మాత్రం నేను సెపరేటు అంటోంది. హేమాహేమీలు తమ లెజెండరీ హవాలో రాష్ట్రం మొత్తం ఊడ్చేసినా తాను మాత్రం ఎవరికి అర్థం కాను అంటోంది. రెండు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఆ జిల్లా రూటే సెపరేటు. అక్కడి ఓటర్ల నాడి పట్టడం రాజకీయ పార్టీలకు విషమ పరీక్షే. గడిచిన కొన్ని దశాబ్ధాలుగా వచ్చిన ఫలితాలు గమనిస్తే ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. అన్ని పార్లమెంట్ సెగ్మెంట్‌లు వేరు.. ఆ సెగ్మెంట్ వేరు. ఈసారి ఓటరు అక్కడ ఎవరికి పట్టం కట్టబోతున్నారన్నదీ ఆసక్తికరంగా మారింది.సహజంగానే ఖమ్మం లోక్‌సభ సీటును గెలవడం కాంగ్రెస్‌కు కేక్‌వాక్ అయితే సరైన అభ్యర్థిని ఎంపిక చేయడం ఆ పార్టీకి పెద్ద సమస్యగా మారింది. నామినేషన్ల సమర్పణకు ఇంకా మూడు రోజులే మిగిలి ఉన్నా.. భారీ పోటీ కారణంగా సరైన అభ్యర్థిని ఎంపిక చేయలేకపోయింది. ప్రధానంగా ఖమ్మం జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మధ్య పోటీ నెలకొంది.శ్రీనివాస్ రెడ్డి తన సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డికి టికెట్ కావాలని కోరుతుండగా, విక్రమార్క తన భార్య మల్లు నందిని కోసం లాబీయింగ్ చేస్తున్నారు. మరో మంత్రి తమ్మల నాగేశ్వరరావు కూడా ఇదే స్థానం నుంచి తన కుమారుడుని పోటీ చేయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. అయితే ఈ ముగ్గురు ఉమ్మడి ఖమ్మం జిల్లా వారే కావడం విశేషం. ముగ్గురిలో ఎవరినైనా ఎంపిక చేయడంలో హైకమాండ్ ఇరుకున పడింది. సమస్యను నిర్ణయించుకోలేక కాంగ్రెస్ హైకమాండ్ ఈ విషయాన్ని దాని ట్రబుల్ షూటర్, కర్ణాటక పీసీసీ అధ్యక్షుడు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్‌కు అప్పగించిందట. ఈ అంశంపై చర్చించేందుకు ఆయన భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఇద్దరినీ బెంగళూరుకు పిలిపించారు. ఈ మేరకు మంగళవారంలోగా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.అయితే బెంగళూరు నుండి వచ్చిన సమాచారం ప్రకారం, ఇరిద్దరినీ కాదని పార్టీ మూడవ అభ్యర్థిని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. ఖమ్మం స్థానానికి మాజీ ఎంపీ ఆర్ సురేందర్ రెడ్డి కుమారుడు ఆర్ రఘురామి రెడ్డి పేరు తెరపైకి వచ్చింది. దాంతో పాటు మాజీ మంత్రి మండవ వెంకటేశ్వర్‌రావు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితర పేర్లను కూడా పార్టీ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు సమాచారం. చూడాలి మరీ కేక్‌వాక్ లాంటి ఖమ్మం స్థానంలో కాంగ్రెస్ ఎవరిని నిలబెడుతుందో..!

# ఖమ్మం ఎంపి బరిలో స్వతంత్ర్య అభ్యర్దిగా మహమ్మద్ రసూల్

## ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజకీయాలలో అవకాశాలు ఉండాలి అవకాశం ఇస్తే ఖమ్మం జిల్లా రూపు రేఖలు మారుస్తా



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాబలం) ఖమ్మంఎంపి అభ్యర్థిగా బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన రైతు బిడ్డ గ్రామీణ వైద్యుదు షేక్ మహమ్మద్ రసూల్ ఖమ్మం పార్లమెంట్ బరిలో దిగుతున్నారు.గ్రాడ్యుషన్ పూర్తిచేసి ప్రస్తుతం ఖమ్మం జిల్లా రఘునాధ పాలెం మండలంలో గ్రామీణ వైద్యునిగా సేవలంది స్తున్నారు ప్రధాన రాజకీయ పార్టీలు అన్ని అగ్రవర్ణాల వారికి బడా కాంట్రాక్టర్లు వ్యాపారవేత్తలకే ప్రాధాన్యత ఇస్తూ టిక్కెట్లు కేటాయిస్తున్న నేపధ్యంలో ప్రజల సమస్యలు తెలిసినవాడిగా సామాన్యులు సైతం పార్లమెంట్ కి వెళ్ళేందుకు అవకాశాలు ఉండాలని ఖమ్మం పార్లమెంట్ స్థానం నుండి బరిలో దిగుతున్నానని తెలిపారు.తనకు ఖమ్మం ఎంపి గా అవకాశం ఇస్తే పేద మధ్యతరగతి వర్గాలకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పిస్తానని ఖమ్మంలో యూనివర్సిటీ మరియు నాణ్యమైన విధ్యను అంధించే విదంగా నవోదయ కేంద్రీయ విధ్యాలయాలు తరహాలో ఖమ్మం జిల్లాకు ప్రభుత్వ విధ్యా సంస్థ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు.సామాన్యుడు సైతం పార్లమెంట్ లో ప్రజల తరపునా గళం విప్పాలని ఆ అవకాశం కోసం ఖమ్మం ఎంపి బరిలో పోటీ చేస్తున్నానని మీడియాతో తెలిపారు.దేశ వ్యాప్తంగా మైనార్టీలకు రాజకీయాలలో సరైన ప్రాతినిధ్యం కల్పించటం లేదని ఖమ్మం పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ముస్లీం మరియు క్రిస్టియన్ మైనార్టీలు తనకు ఆండగా ఉంటారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజల ఓటర్ల తరపునా నాకు మద్ధతు ఉంటుందని అశాభావం వ్యక్తం చేశారు

# జనసేనాని అప్పులే 64 కోట్లు

కాకినాడ, ఏప్రిల్ 23 జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురం అసెంబ్లీ స్థానానికి నామినేషన్ దాఖలు చేశారు. ఇదివరకే ర్యాలీగా బయలుదేరిన పవన్ కళ్యాణ్ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం టీడీపీ ఇంచార్జి వర్మతో పాటు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సమర్పించిన ఎన్నికల అఫిడవిట్ లో గత అయిదు ఆర్థిక సంవత్సరాల ఆదాయం, అప్పులు, చెల్లించిన పన్నుల వివరాలు జనసేనాని తెలిపారు. గత 5 ఏళ్లలో పవన్ కళ్యాణ్ సంపాదన రూ. 114.76,78,300 (నూట పద్నాలుగు కోట్ల 76 లక్షల 78 వేల 3 వందల రూపాయలు)గా ఉంది. తన సంపాదనకు సంబంధించి ఆదాయ పన్నుగా రూ. 47,07,32,875 (47 కోట్ల 7 లక్షల 32 వేల 8 వందల డెబ్భై ఐదు రూపాయాలు), జీఎస్టీ రూపంలో మరో రూ. 28,84,70,000 (28 కోట్ల 84 లక్షల 70 వేల రూపాయలు) పవన్ కళ్యాణ్ చెల్లించారు.

పవన్ కళ్యాణ్ అప్పులు

ఎన్నికల అఫిడవిట్ లో పవన్ కళ్యాణ్ తన అప్పుల గురించి వెల్లడించారు. పవన్ కళ్యాణ్ కు ఓవరాల్ గా అప్పులు రూ. 64,26,84,453 (64 కోట్ల 26 లక్షల 84 వేల 4 వందల 53 రూపాయలు) ఉన్నాయి. ఇందులో వివిధ బ్యాంకుల నుంచి రూ. 17,56,84,453 (17 కోట్ల 56 లక్షల 84 వేల 4 వందల యాభై మూడు రూపాయలు) అప్పుగా తీసుకున్నారు. వ్యక్తుల నుంచి పవన్ కళ్యాణ్ తీసుకున్న అప్పులు రూ. 46,70,000 (46 లక్షల 70 వేల రూపాయలు) ఉన్నాయి.

విరాళాలు రూ. 20 కోట్లుపైనే

పవన్ కళ్యాణ్ వివిధ సంస్థలకు, జనసేన పార్టీ చేపట్టే సేవా కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల నిమిత్తం విరాళాలు అందించారు. ఇందులో జనసేనకు రూ. 17,15,00,000 ఉన్నాయి. పార్టీ చేపట్టిన కౌలు రైతు భరోసా, క్రియాశీలక కార్యకర్తలకి ప్రమాద బీమా లాంటి కార్యక్రమాలకు ఉపయోగపడేలా వేర్వేరు సందర్భాలలో విరాళాలు ఇచ్చారు.

వివిధ సంస్థలకు రూ. 3,32,11,717 (రూ. 3 కోట్ల 32 లక్షలు) విరాళాలు అందచేశారు. ఆ వివరాలివి..

- కేంద్రీయ సైనిక్ బోర్డు – రూ. 1 కోటి

# వైకాపాలో చేరిన పలువురు నేతలు

విశాఖపట్నం జిల్లా ఎండాడ ఎం వీ వీ సిటీ నైట్ స్టే పాయింట్ నుంచి ముఖ్యమంత్రి వైయస్.జగన్ 21వ రోజు బస్సుయాత్ర ప్రారంభమయింది. ఎండాడ ఎంవీవీ సిటీ నైట్ స్టే పాయింట్ వద్ద ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ సమక్షంలో భారతీయజనతాపార్టీ, టీడీపీ, జనసేన నుంచి పలువరు కీలక నేతలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. భారతీయ జనతాపార్టీ గాజువాక నియోజకవర్గం నుంచి మాజీ మేయర్ పులుసు జనార్ధనరావు, 65వ వార్డు అధ్యక్షుడు వి ఎస్ ప్రకాష్ రావు, ఉపాధ్యక్షుడు కర్రి గోవింద్, కార్యదర్సి గొల్లపల్లి గోవింద్, వరప్రసాదరెడ్డి, సంపత్ కుమార్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. టీడీపీ నుంచి యువజన విభాగం నేత ఏఎన్ఆర్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు . వైయస్సార్సీపీలో చేరిన నేతలకు కండువా వేసి పార్టీలోకి ముఖ్యమంత్రి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక ఎమ్మెల్యే అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ తదితరులుపాల్గోన్నారు.

## హనుమాన్ జన్మదినోత్సవాల సందర్భముగా చల్లని చిక్కటి మజ్జిగతో పాటు హల్దిరామ్ కట్టా మీట ప్యాకెట్లు వితరణ






రాజేంద్ర నగర్ ప్రజా బలం ప్రతినిధి 23 ఏప్రిల్ 2024: హనుమాన్ జన్మదినోత్సవాల సందర్భముగా మంగళవారం 23 ఏప్రిల్ 2024 రోజున వీ ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు తరపున ప్రజలందరికీ శుభాభివందనములు తెలుపుతూ కార్యక్రమంలో భాగంగా మణికొండ సెక్రటేరియట్ కాలనీలోనీ ప్రతిభా స్కూలు వద్ద గల చలివేంద్రం ప్రక్కన రచ్చా శ్రీనాథ్ ఆర్థిక సహకారముతో చల్లని చిక్కటి మజ్జిగతో పాటు రమ్యా శివల కూతురు అక్షర జన్య ఆర్థిక సహాయంతో హల్దిరామ్ కట్టా మీట ప్యాకెట్లు వితరణ గావించినామని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలియ పరుస్తూ ఇట్టి శుభ సందర్భంగా ట్రస్ట్ కొశాధికారి దిలీప్ కక్కడ్, సభ్యులు ఆలస్యం నవీన్ కుమార్, ఉపేందర్నాథ్ రెడ్డి, రచ్చా శ్రీనాథ్, సంఘ సేవకుడు శివరామకృష్ణ, మణికొండ ప్రజానీకం తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం గావించినారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన మణికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డ్స్ అందజేత..




మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులు 2023- 24 విద్యా సంవత్సరానికి గాను ఉత్తమ ఫలితాలు సాధించి విద్యలో ప్రతిభ చాటిన వారికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాంగ్య నాయక్ అధ్యక్షతన ప్రోగ్రెస్ కార్డ్స్ అందించడ మైనదని, ఈ పరిస్థితిలో విద్యార్థుల ఉన్నత చదువులకై ఏ విధమైనటు వంటి మెలుకువలు నేర్పించాలి, ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంగా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో ముచ్చటించడం జరిగినదని, అదేవిధంగా గత రెండు



సంవత్సరాలుగా టీచ్ఫర్ ఇండియా ఎన్.జీ.ఓ సంస్థ వారు పాఠశాలకు ముగ్గురు ఉపాధ్యాయులను కేటాయించి విద్యా బోధన కల్పిస్తున్నారనీ, ఇందుకుగాను రెండు సంవత్సరాలు కాలం ముగియడంతో బోధకులు అయిన వర్షా రాణి, అనురాధ మరియు ప్రేమ్ కుమార్ లను పాఠశాల తరపున ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికడం జరిగినది 2024-25 విద్యా సంవత్సరానికి గాను మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా నర్సరీ, ఎల్.కే.జి మరియు యూ.కె.జీ తరగతులను విద్యాశాఖ మంజూరు చేసిందనీ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల జిల్లా స్కూల్ ఆఫీసర్ మహమ్మద్ నజీర్ తెలుపుతూ ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ బీ.ఆర్.ఏస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామకృష్ణ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తికి ఘన సన్మానం.



ప్రజా బలం ప్రతినిధికరీంనగర్ జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి ఎస్ శ్రీ వాణి కరీంనగర్ నుండి సికింద్రాబాద్ ఎస్సీ ఎస్టీ కోర్టుకు బదిలీ పై వెళుతున్న సందర్భంగా కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పివి రాజ్ కుమార్ బేతి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. మంగళవారం జిల్లా కోర్టు ఆవరణలోని మెడియేషన్ సెంటర్లో వీడుకోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా జడ్జి బి ప్రతిమ హాజరైనారు. పలువురు సీనియర్ న్యాయవాదులు కుసుంబా కృష్ణా రావు, కె సంజీవరెడ్డి, కిరణ్ కుమార్, తునికి పవన్ కుమార్, దేవేందర్ రెడ్డి, రమణ రావు, తణుకు శ్రీరాములు, రావూఫ్ ,లింగంపెల్లి నాగరాజ్, లు మాట్లాడుతూ న్యాయ మూర్తి శ్రీ వాణి కరీంనగర్ జిల్లా లో మొదట మున్సిఫ్ మెజిస్ట్రేట్ గా, తర్వాత ప్రమోషన్ పై జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తిగా, మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తిగా మంచి గుర్తింపు పొందారని, జిల్లాకు వచ్చి రెండు సంవత్సరాల ఎనిమిది నెలల్లో 2100 కేసుల ను డిస్పోజల్ చేశారని , రాబోయే కాలంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా కరీంనగర్ కు రావాలని, హైకోర్టు జడ్జిగా చూడాలని కరీంనగర్ న్యాయవాదుల తరపున కోరుకుంటున్నామని తెలిపారు. న్యాయమూర్తి శ్రీవాణి మాట్లాడుతూ కరీంనగర్ న్యాయవాదులు తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయలేదని, కేసుల విషయంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కృజ్ఞతలు తెలుపుతూ, అదే విధంగా కొత్తగా వచ్చిన మెజిస్ట్రేట్ లకు కేసుల విషయంలో న్యాయవాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం కరీంనగర్ బార్ అసోసియేషన్ కార్యవర్గం బదిలీపై వెళ్తున్న న్యాయమూర్తి శ్రీ వాణి గారికి పూల బోకే ,శాలువా లతో ఘనంగా సన్మానించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, మహిళా న్యాయవాదులు న్యాయమూర్తికి శాలవ తో సన్మానించారు. ఈ వీడ్కోలు కార్యక్రమానికి అదనపు జిల్లా న్యాయమూర్తులు, మెజిస్ట్రేట్లు, సీనియర్ జూనియర్ న్యాయ వాదులు, మహిళ న్యాయ వాదులు, న్యాయవాదుల గుమస్తాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భద్రాద్రి శ్రీరాముడిని దర్శించుకున్న నామ నాగేశ్వరరావు

### ఆలయ మర్యాదలతో నామ అర్చకులు స్వాగతం

### ప్రత్యేక పూజలు

### నామ అర్చకుల ఆశీర్వచనాలు



ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 23 (ప్రజాబలం) ఖమ్మం బుధవారం నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో సీతారాములను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో నామ నాగేశ్వరరావుకు స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి, నామ ను ఆశీర్వదించారు. మంచి మెజార్టీతో విజయం సాధించి, ప్రజలకు సేవల%శీ%దించాలని అర్చకులు దీవిస్తూ, ఆశీర్వచనాలు అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్, మోరంపూడి ప్రసాద్, బిఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు రావులపల్లి రాంప్రసాద్ , మానే రామకృష్ణ . మండల పార్టీ నాయకులు ఆకోజు సునిల్ కుమార్, నామ యూత్ నాయకుడు దుద్దుకూరి రాజా, కోలా రాజు, ఎస్ కే అజీమ్ తదితరులు ఉన్నారు ఈ సందర్భంగా కమ్మ సంఘ%శీ% ఆధ్వర్యంలో నామను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు.



పెద్దమ్మ తల్లి ఆలయంలో

పాల్వంచ పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని కూడా నామ నాగేశ్వరరావు సందర్శించి, అమ్మ వారికి పూజలు చేశారు. ఆలయ మర్యాదలతో అర్చకులు నామ కు స్వాగతం పలికి, వేదమంత్రోచ్చరణతో ఆశీర్వదించి, దీవించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా పాల్వంచ లో రోడ్డు పక్కన ఉన్న హోటల్ లో మున్సిపల్ కార్మికుల తో కలిసి నామ టీ సేవించి, వారితో మాట్లాడారు.



## హనుమాన్ జయంతి పూజ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాల్గోన్నారు.



మలక్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి:మంగళవారంనాడు హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోమలాక్ పేట్ నియోజకవర్గం లో హనుమాన్ జయంతి సందర్భంగా వివిధ ప్రాంతాలలో అంగరంగా వైభవంగా హనుమాన్ దేవాలయాల్లో లో పూజ కార్యక్రమం చెప్పట్టడం జరిగ్గింది ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా హైదరాబాద్ లోక్ సభ ( పార్లమెంట్) అభ్యర్థి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నడం జరిగింది ఈ సందర్భంగా గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలందరికి భగవాన్ హనుమాన్ ఆశీర్వాదం అందరికి అందిచాలని అందరు కలిసి మెలిసి సుఖశాంతులతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో పాల్గోన్న వారు కంటెస్టెంట్ కార్పొరేటర్‌నర్సింగ్ సుదర్శన్ వీరు తదితరులు పాల్గొన్నారు

## ట్రాక్టర్, వ్యాన్ ఢీ. పలువురికి గాయాలు

శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం సుభద్రాపురం జాతీయ రహదారిపై ముందు వెళ్తున్న ట్రాక్టర్ ను విజయనగరం నుంచి శ్రీకాకుళం వైపు వస్తున్నా టాటా మ్యాజిక్ వ్యాను బలంగా ఢీ కొట్టింది. దింతో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, 108 సిబ్బంది స్థానికుల సహాయంతో వ్యానులో ఇరుక్కుపోయిన క్షతగాత్రులను బయటికి తీసి అంబులెన్స్ లో చికిత్స నిమిత్తం శ్రీకాకుళం ఆసుపత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

## నామినేషన్ దాఖలు చేసిన పవన్ కళ్యాణ్

పిఠాపురం జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదెల పవన్ కళ్యాణ్ పిఠాపురం పట్టణంలోని స్థానిక ఆర్వో కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అభిమానుల ఆనందోత్సాహాల నడుమ గొల్లప్రోలు పట్టణం, పిఠాపురం పట్టణంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం నామినేషన్ పత్రాన్ని దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కొణిదెల నాగబాబు, మాజీ ఎమ్మెల్యే వర్మ ఉన్నారు.

## ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి దూకుడు

బద్వేల్ పట్టణం లోని దూదేకుల కాలనీ,రూపరంపేట లో మంగళవారం ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి విజయ జ్యోతి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బద్వేల్ నియోజకవర్గం లో అభివృద్ధి జరగాలంటే ఒక్కసారి అవకాశం ఇవ్వండి అని ఆమె కోరారు. నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తా అలాగే కడప ఎంపీ స్థానానికి వైఎస్ షర్మిలారెడ్డికి ఓటు వేయాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రుణమాఫీ రెండు లక్షల రూపాయలు, మహిళలకు 8333 ప్రతినెల ఇస్తుందన్నారు అంతేకాకుండా గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు పింఛన్ 4000 రూపాయలు వికలాంగులకు 6000 ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనారిటీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అన్వర్ కాంగ్రెస్ పార్టీ బద్వేల్ మున్సిపాలిటీ అధ్యక్షుడు అచ్యుత రాజు, సిపిఐ నాయకులు వీర శేఖర్, బాలు, బి కోడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిపిఎం నాయకులు చిన్ని, కాంగ్రెస్ పార్టీ నాయకులు పగడాల నరసింహ, సుధాకర్ రెడ్డి, రఘురాం రెడ్డి, చిన్న రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సిపిఎం పార్టీ కార్యకర్తలు సిపిఐ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జగన్ యాత్రకు అనూహ్య స్పందన

విశాఖపట్నం రెండోసారి అధికారమే లక్ష్యంగా ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపట్టిన బస్సు యాత్రకు అనూహ్య స్పందన వస్తోంది. విశాఖలో మేమంతా సిద్ధం బస్సు యాత్రకు జనం బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా ఘనస్వాగతం పలికారు. చిన్నయపాలెం మొదలైన యాత్ర.. ఎండింగ్ పాయింట్ ఎండాడ వరకు అదే విధంగా సాగింది. బస్సుపై నుంచి అభివాదం చేస్తూ ముందుకు సాగారు సీఎం జగన్. నిన్న బస్సు యాత్రకు బ్రేక్ ఇచ్చిన సీఎం జగన్.. వైసీపీ ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. మేనిఫెస్టోతో పాటు విశాఖ జిల్లాలో పార్టీ పరిస్థితిపై చర్చించారు. గెలుపు వ్యూహాలపై దిశానిర్దేశం చేశారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com